RNI No.TELTEL/2005/16755

# ప్రజాబలం

PRAJABALAM Telugu Daily తెలుగు దినపత్రిక

Website: prajabalam.in

Cell: 9292104449 / 9848384973

SRAVANTHI Enterprises

OFFSET PRINTERS



We undertake Printing of Daily News Papers

హైదరాబాద్ | 14 ఫిబ్రవరి 2026 శనివారం | పేజీలు:12 | వెల రూ.2.00 | సంపుటి:21 | సంచిక:215

# కాంగ్రెస్ ఖాతాలో

## ౮౪ మున్సిపాలిటీలు, ఐదు కార్పొరేషన్లు


## అభివృద్ధి, సంక్షేమానికి పట్టణ ప్రజలు పెద్దపీట వేశారు

## రెండు కార్పొరేషన్లు హంగు

## బీఆర్ఎస్, బిజెపి కట్టు కథలను ప్రజలు నమ్మలేదు

## అత్యున్నత ప్రమాణాలతో పాలనను అందిస్తాం

## గాంధీభవన్ ప్రెస్ మీట్ లో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు





**నాంపల్లి గాంధీభవన్ ప్రజాబలం ప్రతినిధి:**రాష్ట్రంలో ఎన్నికలు జరిగిన 116 మున్సిపాలిటీలు ఏడు కార్పొరేషన్ ఎన్నికల్లో ఇప్పటివరకు అందిన ఫలితాల మేరకు 83 మున్సిపాలిటీలు, ఐదు కార్పొరేషన్ల ను కాంగ్రెస్ పార్టీ అజేయంగా కైవసం చేసుకుంది.. ఇంకా కొంత సమాచారం రావాల్సి ఉంది మా స్థానాలు మరిన్ని పెరుగుతాయి అన్నారు. స్వతంత్రులు, ఇతర పార్టీల వారు మాతో కలిసి పనిచేయడానికి ఆసక్తిగా ఉన్నారు చివరకు మొత్తంగా 116 మున్సిపాలిటీలకు గాను 90 నుంచి 94 మున్సిపాలిటీలు కాంగ్రెస్ ఖాతాలో జమ అవుతాయని స్పష్టం చేశారు. ఏడు కార్పొరేషన్లకు ఎన్నికలు జరగగా ఐదు కార్పొరేషన్లలో కాంగ్రెస్ తిరుగులేని మెజారిటీ సాధించింది మరో రెండు చోట్ల హంగ్ ఏర్పడింది అన్నారు. అక్కడ బిజెపి, కాంగ్రెస్, ఇండిపెండెంట్ లు ఉన్నారు, పూర్తి వివరాలు వచ్చిన తర్వాత ఆ సంఖ్య పెరిగే అవకాశం ఉంటుంది అన్నారు. గత రెండు దశాబ్దాల కాలంలో కాంగ్రెస్ పార్టీకి ఇంత పెద్ద ఎత్తున మున్సిపల్ స్థానాలు రావడం సంతోషం కలిగించే విషయం అన్నారు. అభివృద్ధి ,సంక్షేమం విశ్వసనీయతకు రాష్ట్ర ప్రజలు పెద్దపీటవేశారని ఈ ఫలితాలు స్పష్టం చేస్తున్నాయని, రాష్ట్ర ప్రజలు అన్ని విషయాలు గమనిస్తున్నారని ఈ ఫలితాలతో తేటతెల్లమైందని డిప్యూటీ సీఎం తెలిపారు.

రాష్ట్రంలోని బిఆర్ఎస్, బిజెపి నేతలు ప్రతిరోజు గాలి కబుర్లు చెబుతూ కట్టు కథలు వినిపిస్తూ రాష్ట్ర ప్రభుత్వం పైన కాంగ్రెస్ పార్టీ పైన చేస్తున్న విమర్శలను గమనించి రాష్ట్ర ప్రజలు స్థానిక సంస్థల ఎన్నికల్లో సరైన తీర్పును ఇచ్చారని అన్నారు. పట్టణ ప్రజలు ఇచ్చిన స్పష్టమైన తీర్పుతో ప్రజా ప్రభుత్వం బాధ్యత మరింత పెరిగింది అత్యున్నత ప్రమాణాలతో పాలన అందిస్తామని స్పష్టం చేశారు.

ప్రజల పట్ల రాష్ట్ర ప్రభుత్వానికి ఉన్న నిబద్ధత ఈ ఫలితాలతో స్పష్టమైందని అన్నారు.

పార్లమెంటు ఎన్నికల్లో, ఆ తర్వాత కంటోన్మెంట్, జూబ్లీహిల్స్ ఎన్నికల్లో ఆ తరువాత పంచాయతీ ఎన్నికల్లో వరుసగా ప్రజా ప్రభుత్వానికి రాష్ట్ర ప్రజలు పట్టం కట్టారని, ప్రతిపక్షాలు ఈ విషయాన్ని గమనంలో పెట్టుకోవాలని డిప్యూటీ సీఎం సూచించారు.

ప్రసారమాధ్యమాల్లో కనిపించాలని, ప్రజల్లో ఉనికిని కాపాడుకోవాలని

ప్రతిపక్షాలు కట్టు కథలు అల్లడం, తప్పుడు ప్రచారం చేయడం మానుకోవాలనీ డిప్యూటీ సీఎం సూచించారు. ప్రజలకు జవాబుదారీగా వ్యవహరించాలని, రాష్ట్రంలో ప్రతిపక్షాలు ఉండాలని ప్రజాస్వామ్య వాదిగా తాను బలంగా కోరుకుంటానని డిప్యూటీ సీఎం తెలిపారు.

సంపూర్ణ విజయం కోసం శ్రమించిన పార్టీ నేతలు, కార్యకర్తలకు ఆయన ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలిపారు.

# రైతు నాయకులతో రాహుల్‌గాంధీ



లోక్‌సభ ప్రతిపక్ష నేత Rahul Gandhi పార్లమెంట్ హౌస్‌లో వివిధ రాష్ట్రాల నుంచి వచ్చిన రైతు సంఘాల ప్రతినిధులు మరియు రైతు నాయకులతో సమావేశమయ్యారు.

ట్రంప్ ముందు నరేంద్ర మోదీ లొంగిపోయి, దేశ రైతుల ప్రయోజనాలను తాకట్టు పెట్టారని, వారి భవిష్యత్తును అంధకారంలోకి నెట్టేశారని విమర్శించారు.

ఈ వాణిజ్య ఒప్పందం వల్ల అమెరికా రైతులు తమ ఉత్పత్తులను భారతదేశంలో అమ్ముకుని లాభపడతారని, దీనివల్ల భారతీయ రైతులకు కష్టాలు మరింత పెరుగుతాయని పేర్కొన్నారు.

మోదీ ప్రభుత్వం ఈ దేశ వ్యతిరేక నిర్ణయాన్ని వెంటనే వెనక్కి తీసుకోకపోతే, దేశవ్యాప్తంగా ఉద్యమం చేపట్టి రైతుల హక్కులను కాపాడుతామని హెచ్చరించారు.

చర్చలో పాల్గొన్న రైతు నాయకులు

1. అఖిల భారత కిసాన్ కాంగ్రెస్: సుఖపాల్ సింగ్ ఖైరా
2. గ్రామీణ కిసాన్ మజ్దూర్ సమితి (GKS), రాజస్థాన్: రణజీత్ సింగ్ సంధూ
3. భారతీయ కిసాన్ మజ్దూర్ యూనియన్, హర్యానా: అడ్వకేట్ అశోక్ బలహారా
4. KMM, కేరళ: పి.టి. జాన్
5. BKU క్రాంతికారి: బల్దేవ్ సింగ్ జీరా
6. ప్రోగ్రెసివ్ ఫార్మర్స్ ఫ్రంట్: ఆర్. నందకుమార్
7. దీఖఖ షహీద్ భగత్ సింగ్: అమర్‌జీత్ సింగ్ మోహరీ
8. ఆల్ ఇండియా కిసాన్ కాంగ్రెస్: అఖిలేశ్ శుక్లా
9. ఆమ్ కిసాన్ యూనియన్: కేదార్ సిరోహీ
10. కిసాన్ కాంగ్రెస్, పంజాబ్: కిరణ్‌జీత్ సింగ్ సంధూ
11. రాజసభ: గుర్‌ప్రీత్ సింగ్ సంఘా
12. కిసాన్ మజ్దూర్ మోర్చా -- ఇండియా: గుర్‌మనీత్ సింగ్ మంగత్
13. జమ్మూ-కాశ్మీర్ జమీందారా ఫోరం: హమీద్ మాలిక్
14. KMM: తేజ్వీర్ సింగ్
15. హర్యానా కిసాన్ సంఘర్ష సమితి: ధర్మవీర్ గోయత్
16. కృషక్ సమాజ్: ఈశ్వర్ సింగ్ నైన్
17. దక్షిణ హర్యానా కిసాన్ యూనియన్: సత్బీర్ ఖటానా

# మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ ఘన విజయం సాధించడంపై ప్రియాంక గాంధీ హర్షం



తెలంగాణలో మున్సిపల్ ఎన్నికల్లో ఘన విజయం సాధించడంపై లోక్‌సభ సభ్యురాలు, ఏఐసీసీ జాతీయ ప్రధాన కార్యదర్శి శ్రీమతి ప్రియాంక గాంధీ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి అభినందనలు తెలియజేశారు. ముఖ్యమంత్రి ఢిల్లీలో ప్రియాంక గాంధీ తో మర్యాదపూర్వకంగా భేటీ అయ్యారు.

ఈ సందర్భంగా రాష్ట్రంలో మున్సిపల్ ఎన్నికల ఫలితాలపై చర్చ జరిగింది. మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ ఘన విజయం సాధించడంపై శ్రీమతి ప్రియాంక గాంధీ హర్షం వ్యక్తం చేశారు. రేవంత్ రెడ్డి ని ఆమె ప్రత్యేకంగా అభినందించారు.

రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలతో సంతృప్తిగా ఉన్నందున ప్రజలు ఈ ఘన విజయం కట్టబెట్టారని ఈ సందర్భంగా ముఖ్యమంత్రి తెలిపారు.

# ఈ విజయం తమ బాధ్యతను మరింత పెంచింది :రేవంత్‌రెడ్డి





రాష్ట్రవ్యాప్తంగా 116 మున్సిపాలిటీలు, ఏడు మున్సిపల్ కార్పొరేషన్ల పరిధిలో జరిగిన ఎన్నికల్లో అత్యధిక స్థానాల్లో కాంగ్రెస్ పార్టీకి అఖండ విజయాన్ని కట్టబెట్టిన రాష్ట్ర ప్రజలకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు.

ఈ విజయం లక్షలాది కాంగ్రెస్ కార్యకర్తల శ్రమ ఫలితమని, పార్టీ పట్ల వారికి ఉన్న అపారమైన అభిమానానికి ఇది నిదర్శనమని పేర్కొన్నారు.

భుజాలు కాయలు కాసేలా పార్టీ జెండాను మోసి, ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకువెళ్లిన ప్రతి కార్యకర్తకు ఈ విజయాన్ని అంకితం చేస్తున్నామని తెలిపారు.

అదేవిధంగా, రాష్ట్రంలో రెండేళ్ల ప్రజాపాలన, పేద--మధ్యతరగతి ప్రజల సంక్షేమం, ప్రపంచ స్థాయి ప్రణాళికలు, కార్యాచరణతో ప్రజా ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలకు ప్రజలు ఈ తీర్పు ద్వారా తమ సంపూర్ణ ఆమోదం తెలిపారని అన్నారు.

ఈ విజయం తమ బాధ్యతను మరింత పెంచిందని పేర్కొన్న ముఖ్యమంత్రి , రాష్ట్ర అభివృద్ధి, ప్రజల సంక్షేమం, పారదర్శక పాలనకు పునరంకితమవుతూ భవిష్యత్తులో ప్రతి మున్సిపాలిటీ, మున్సిపల్ కార్పొరేషన్‌ను మరింత అభివృద్ధి చేసి ప్రజల నమ్మకాన్ని నిలబెట్టుకుంటామని స్పష్టం చేశారు.

# ప్రజాపాలన ప్రభుత్వంలో సంక్షేమం అభివృద్ధికి పట్టం కట్టడం శుభ పరిణామం

## టీపీసీసీ అధ్యక్షులు ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్

తెలంగాణ ఓటరు మహాశయులకు శిరస్సు వంచి వందనాలు.అభినందనలు

ప్రజాపాలన ప్రభుత్వంలో సంక్షేమం అభివృద్ధికి పట్టం కట్టడం శుభ పరిణామం

సీఎం రేవంత్ రెడ్డి,మంత్రుల సమిష్టి కృషి తో దాదాపు 75 శాతం పైగా మున్సిపాలిటీలను కాంగ్రెస్ కైవసం





ప్రతిపక్షాల కుయుక్తులను ప్రజలు తిప్పికొట్టారు

బిఆర్ఎస్, బీజేపీ కలిసిన 25 శాతం దాటలేదు

నిజామాబాద్ కార్పొరేషన్ లో మతం పేరిట రెచ్చగొట్టిన కాంగ్రెస్ కి మంచి ఫలితాలు

భవిష్యత్ లోని ప్రజలు కాంగ్రెస్ పార్టీకి అండగా ఉండాలని ఆకాంక్ష

వచ్చే ఎన్నికల్లోనూ 100 సీట్లు గెలిచి సత్తా చూపిస్తాం

జీహెచ్ఎంసీ ఎన్నికల్లోను 75 శాతం పైగా సీట్లను గెలుచుకుంటాం

స్పష్టమైన మెజార్టీ ఇచ్చిన తెలంగాణ ప్రజలకు మరొక్కసారి అభినందనలు

# ప్రజాబలం

## 14 ఫిబ్రవరి 2026 శనివారం

## ఇండియాలో రైట్ టు రీ కాల్ సాధ్యమేనా

ఆమ్ ఆద్మీ పార్టీ ఎంపీ రాఘవ్ చద్దా పార్లమెంటులో రైట్ టు రీకాల్ ప్రైవేట్ మెంబర్ బిల్లు ప్రవేశపెట్టారు. ఇది భారత రాజకీయ వర్గాల్లో పెద్ద చర్చకు దారితీసింది. ఎన్నికైన ప్రతినిధి తన విధుల్లో విఫలమైతే లేదా ప్రజల నమ్మకాన్ని వమ్ము చేస్తే, పదవీకాలం ముగియక ముందే వారిని వెనక్కి పిలిచే అధికారం ఉండాని ఈ బిల్లు పెట్టారు. ఈ అధికారం ప్రజాస్వామ్యానికి నిజంగా మేలు చేస్తుందా? లేదా అస్థిరతకు దారితీస్తుందా?భారత ప్రజాస్వామ్యంలో ఓటరుకు ఐదేళ్లకోసారి మాత్రమే తన తీర్పును తెలిపే అవకాశం ఉంటుంది. పార్లమెంటులో ఆమ్ ఆద్మీ పార్టీ ఎంపీ రాఘవ్ చద్దా 'రైట్ టు రీకాల్' అంశాన్ని లేవనెత్తారు. పనితీరు బాలేని ప్రజాప్రతినిధులను ఐదేళ్ల పాటు భరించాల్సిన అవసరం లేదని, వారిని మధ్యలోనే తొలగించే అధికారం ఓటర్లకు ఉండాలని ఆయన డిమాండ్ చేశారు. అమెరికా, స్విట్జర్లాండ్ సహా ప్రపంచంలోని 24 దేశాల్లో రైట్ టు రీకాల్ అమలులో ఉందని గుర్తుచేశారు. భారతదేశంలో కూడా ప్రజాస్వామ్యాన్ని మరింత బలోపేతం చేయాలంటే ఈ విధానం అవసరమని ఆయన అభిప్రాయపడ్డారు.ఈ గ్యాప్‌లో ఎన్నికైన ప్రతినిధులు ప్రజలకు అందుబాటులో లేకపోయినా, అవినీతికి పాల్పడినా ఓటరు ఏమీ చేయలేని నిస్సహాయ స్థితిలో ఉంటారు. రాఘవ్ చద్దా వాదన ప్రకారం, రైట్ టు రీకాల్ అమలులోకి వస్తే ప్రజాప్రతినిధుల్లో జవాబుదారీతనం పెరుగుతుంది. ప్రజల పట్ల నిర్లక్ష్యంగా ఉండేవారికి ఇది ఒక హెచ్చరికగా మారుతుంది. ఇది ఓటరును కేవలం ఐదేళ్లకోసారి ఓటు వేసే యంత్రంగా కాకుండా, నిరంతరం పర్యవేక్షించే శక్తిగా మారుస్తుంది.సిద్ధాంతపరంగా ఇది అద్భుతంగా అనిపించినప్పటికీ, క్షేత్రస్థాయిలో దీని అమలు అనేక సవాళ్లతో కూడుకున్నది. భారత్ వంటి బహుళ పార్టీలు, తీవ్రమైన రాజకీయ వైషమ్యాలు ఉన్న దేశంలో ఈ చట్టం రాజకీయ కక్షసాధింపున కు ఆయుధంగా మారే ప్రమాదం ఉంది. ఓడిపోయిన అభ్యర్థులు లేదా ప్రత్యర్థి పార్టీలు నిరంతరం రీకాల్ పిటిషన్లతో పాలనను స్తంభింపజేసే అవకాశం ఉంది. ఇది దేశంలో నిరంతరం ఎన్నికల వాతావరణాన్ని సృష్టించి, అభివృద్ధి పనులను పక్కదారి పట్టించవచ్చు. అలాగే, ఒక ఎన్నిక నిర్వహణకు అయ్యే భారీ ఖర్చును దేశ ఆర్థిక వ్యవస్థ పదే పదే భరించడం కష్టసాధ్యం.అమెరికాలోని కొన్ని రాష్ట్రాలు, స్విట్జర్లాండ్, కెనడా వంటి దేశాల్లో ఈ విధానం పాక్షికంగా అమల్లో ఉంది. జయప్రకాష్ నారాయణ్ వంటి వారు గతంలోనే దీని గురించి గళమెత్తారు. అయితే, పార్లమెంటరీ ప్రజాస్వామ్యంలో ఈ విధానాన్ని తీసుకురావాలంటే ఓటరు చైతన్యం చాలా అవసరం.మరో వైపు 10 మార్చి 2017న ఎంపీ వరుణ్ గాంధీ, ఎన్నికైన ఎంపీల, ఎమ్మెల్యేల పనితీరు సంతృప్తికరంగా లేకపోతే, ప్రజలు ఆ ప్రజాప్రతినిధులను పదవి నుంచి తొలగించేలా చట్టం చేసేందుకు 1951 ప్రజాప్రాతినిధ్య చట్టంలో సవరణను ప్రతిపాదిస్తూ లోక్‌సభలో ఒక ప్రైవేట్ మెంబర్ బిల్లును ప్రవేశపెట్టారు.ఈ ప్రైవేట్ మెంబర్ బిల్లు ప్రకారం, ఎంపీలు, ఎమ్మెల్యేలకు ఓటు వేసిన వారిలో 75% మంది వారి పనితీరు పట్ల సంతృప్తి చెందకపోతే, ఎన్నికైన రెండేళ్లలోపు వారిని రీకాల్ చేయవచ్చు. ఇందుకోసం ఎన్నికల తర్వాత కనీసం రెండు సంవత్సరాల వ్యవధి తర్వాత నియోజకవర్గంలోని ఏ ఓటరు అయినా స్పీకర్ ముందు పిటిషన్ దాఖలు చేయడం ద్వారా రీకాల్ ప్రక్రియను ప్రారంభించవచ్చు. ఈ రీకాల్ పిటిషన్ పై ఆ నియోజకవర్గంలోని మొత్తం ఓటర్లలో కనీసం నాలుగో వంతు మంది సంతకం చేయాలి. స్పీకర్ పిటిషన్ యొక్క ప్రామాణికతను పరిశీలించిన తర్వాత, ఓటర్ల సంతకాలను ధృవీకరించడానికి స్పీకర్ దానిని ఈసీఐకి బదిలీ చేస్తాడు. స్పీకర్ నుండి రీకాల్ పిటిషన్ అందిన తర్వాత, ఎన్నికల కమిషన్, రీకాల్ పిటిషన్‌పై సంతకాల ప్రామాణికతను కోసం ధృవీకరణ ప్రక్రియను ప్రారంభించి, దీనిని ఒక నిర్దిష్ట వ్యవధిలోపు పూర్తి చేయాలి. అనంతరం రీకాల్ ప్రక్రియను నిర్వహిస్తుంది. దీనికోసం ఎంపీ లేదా ఎమ్మెల్యే నియోజకవర్గంలోని పది ప్రాంతాల్లో రీకాల్ పిటిషన్‌పై ఓటింగ్ ప్రక్రియను నిర్వహించాలి. రీకాల్ పిటిషన్‌కు అనుకూలంగా సదరు ప్రజాప్రతినిధి ఎన్నికల్లో పొందిన ఓట్లలో కనీసం 3/4 వంతు ఓట్లు వస్తే రీకాల్ పిటిషన్ విజయవంతమైందని భావిస్తారు అంటే సదరు ప్రజాప్రతినిధిని పదవి నుండి తొలగిస్తారు, ఆ తర్వాత ఈసీఐ ఆ నియోజకవర్గంలో ఉప ఎన్నికను నిర్వహించాలి. కుల, మత సమీకరణాలతో ఓట్లు పడే మన దగ్గర, రీకాల్ ప్రక్రియ కూడా కుల రాజకీయాల చుట్టూ తిరిగే ప్రమాదం లేకపోలేదు.రాఘవ్ చద్దా డిమాండ్ చేస్తున్న ఈ హక్కు ప్రజాస్వామ్య పునాదులను బలోపేతం చేసే అవకాశం ఉన్నప్పటికీ, దీనికి కఠినమైన నిబంధనలు ఉండాలి. ఉదాహరణకు, కనీసం మూడేళ్ల పదవీకాలం ముగిసిన తర్వాతే రీకాల్‌కు అనుమతించడం, మెజారిటీ ఓటర్లు సంతకాలు చేస్తేనే ప్రక్రియ మొదలుపెట్టడం వంటి రక్షణ కవచాలు ఉండాలి. రైట్ టు రీకాల్ అనేది ప్రజాస్వామ్య పరిణామ క్రమంలో ఒక గొప్ప అడుగు కావచ్చు, కానీ అది అరాచక రాజకీయాలకు దారి తీయకుండా చూడటం చట్టసభల బాధ్యత. ప్రస్తుతం ప్రైవేటు మెంబర్ బిల్లు వలన.. ప్రజల్లో చర్చ జరుగుతోంది. ఇది ఒకందుకు మంచిదే.ప్రైవేట్ మెంబర్ బిల్లులు చాలా అరుదుగా చట్టాలుగా మారతాయి. సుమారు గత 45 ఏళ్లలో, ఒక్క ప్రైవేట్ మెంబర్ బిల్లు కూడా పార్లమెంటులో ఆమోదం పొందలేదు. పార్లమెంటు ఆమోదించిన చివరి ప్రైవేట్ మెంబర్ బిల్లు సుప్రీంకోర్టు (క్రిమినల్ అప్పీలేట్ అధికార పరిధి విస్తరణ) బిల్లు, 1968. ఇది 09 ఆగస్టు 1970న చట్టంగా మారింది. 1952 నుండి ఇప్పటివరకు కేవలం 14 ప్రైవేట్ మెంబర్ బిల్లులు మాత్రమే చట్టాలుగా మారాయి. పార్లమెంటులో ఆమోదం పొందిన ప్రైవేట్ మెంబర్ బిల్లులకు సంబంధించిన మరింత సమాచారం కోసం ఇక్కడ ఉ ఇక్కడ చూడండి.చివరగా, 'రైట్ టు రీకాల్' బిల్లును మోదీ ప్రభుత్వం ప్రవేశపెట్టనుందని ఎలాంటి విశ్వసనీయ రిపోర్ట్స్ లేవు. గతంలో 'రైట్ టు రీకాల్' బిల్లును ఇద్దరు ఎంపీలు ప్రైవేట్ మెంబర్ బిల్లులగా ప్రవేశపెట్టగా అవి

# ప్రజాపాలనకు ప్రజామోదం

### అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలకు పట్టం కట్టారు
### సన్న బియ్యం పంపిణీతో సంచలన విజయాలు నమోదు
### తెల్ల రేషన్ కార్డుల మంజూరుతో పేదల కళ్ళలో వెలుగులు

**హైదరాబాద్ ప్రజాబలం ప్రతినిధి**పురపాలక సంఘం ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ సాధించిన విజయాలు రాష్ట్ర ప్రభుత్వ పనితీరును ప్రతిబింబింప చేస్తుందని రాష్ట్ర నీటిపారుదల,పౌర సరఫరాల శాఖామంత్రి కెప్టెన్ ఎన్.ఉత్తమ్ కుమార్ రెడ్డి పేర్కొన్నారు.

కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం చేపట్టిన విప్లవాత్మక సన్నబియ్యం పంపిణీ ఈ ఎన్నికల్లో గేమ్ చెంజర్ గా మారిందని ఆయన చెప్పారు.

పురపాలక సంఘాల ఎన్నికల ఫలితాలు వెలువడిన అనంతరం ఆయన స్పందిస్తూ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చాక జరుగుతున్న అభివృద్ధి, అంలౌతున్న సంక్షేమ పథకాలకు ప్రజామోదం లభించినట్లైందని ఆయన అన్నారు.

అర్హులైన నిరుపేదలకు తెల్ల రేషన్ కార్డుల పంపిణీతో పాటు రాష్ట్ర జనాభాలో 85% ప్రజలకు రాష్ట్ర ప్రభుత్వం ఉచితంగా అందిస్తున్న నాణ్యమైన సన్న బియ్యం పంపిణీ వట్టి ప్రతిష్టాత్మక కార్యక్రమాలతో పాటు మహిళలకు ఉచిత బస్ ప్రయాణం ఇందిరమ్మ ఇళ్ళు,అర్హులైన నిరుపేద మధ్యతరగతి వర్గాలకు ప్రభుత్వం ఉచితంగా సరఫరా చేస్తున్న 200 యూనిట్ల విద్యుత్ సరఫరా వంటి పథకాలు పురపాలక సంఘం ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ విజయానికి దోహదం చేశాయన్నారు.

వీటన్నింటిని మించి సాగునీటి రంగంలో సాధించిన విజయాలు,యావత్ భారతదేశ చరిత్రలోనే రికార్డ్ స్థాయిలో ధాన్యం దిగుబడులు, అదే స్థాయిలో కొనుగోళ్ల ప్రక్రియతో పాటు రైతాంగానికి అనుకూలంగా రాష్ట్ర ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాలు ఎన్నికల ఫలితాలను ప్రభావితం చేశాయన్నారు.

మొత్తంగా రాష్ట్ర ప్రభుత్వం పనితీరుకు పట్టణ ప్రజలు ఆమోదించి పట్టం కట్టారన్నారు.

పురపాలక సంఘం ఎన్నికల్లో ఫలితాలు ముందుగా ఊహించినవేనని,యావత్ తెలంగాణా సమాజం కాంగ్రెస్ పార్టీ వెంట నడుస్తోందనడానికి ఈ ఎన్నికల అద్దం పడుతున్నాయన్నారు.

పల్లెలతో పాటు పట్టణాలు సైతం కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వ పనితీరుపై ప్రజలిచ్చిన తీర్పు గా ఆయన అభివర్ణించారు.

తాను ప్రాతినిధ్యం వహిస్తున్న హుజుర్నగర్ నియోజకవర్గ పరిధిలోని హుజుర్నగర్,నేరేడుచర్లతో పాటు కోదాడ,సూర్యాపేట పురపాలక సంఘాల ఎన్నికల ఫలితాలపై ఆయన స్పందిస్తూ సూర్యాపేట జిల్లా కాంగ్రెస్ పార్టీకీ కంచుకోట అని మరోమారు రుజువైనందన్నారు.

ఈ విజయం పూర్తిగా కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల కష్టంతో సాధించిందని అందుకు తోడ్పాటునందించిన ఆయా పురపాలక సంఘాల ఓటర్లకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

2023 లో జరిగిన శాసనసభ ఎన్నికల్లో సూర్యాపేట జిల్లాలో కాంగ్రెస్ పార్టీ సాధించిన సంచలన విజయాల వరవడి ఆ తరువాత జరిగిన లోకసభ ఎన్నికల్లో ఇటీవల జరిగిన గ్రామపంచాయతీ ఎన్నికల్లో తాజాగా జరిగిన పురపాలక సంఘాల ఎన్నికల్లోనూ కొనసాగిందని ఆయన వ్యాఖ్యానించారు.

లోకసభ ఎన్నికల్లో సూర్యాపేట జిల్లాలోనీ తుంగతుర్తి, సూర్యాపేట,కోదాడ,హుజుర్నగర్ నియోజకవర్గలలో కాంగ్రెస్ పార్టీ సాధించిన ఓట్లు భారతదేశ చరిత్రలోనే ప్రత్యేక రికార్డ్ గా నమోదు అయిందని ఆయన గుర్తు చేశారు.

ప్రస్తుతం జరిగిన పురపాలక సంఘం ఎన్నికల ఫలితాలు మరోసారి సూర్యాపేట జిల్లాలో కాంగ్రెస్ పార్టీకి తిరుగు లేదని నిరూపించారని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి పేర్కొన్నారు.

## మధిర నియోజకవర్గం నాకు రాజకీయ ప్రస్థానం మాత్రమే కాదు... నా ప్రాణం.



మధిర ప్రజలు చూపించిన అపారమైన ప్రేమ, అచంచలమైన విశ్వాసం చరిత్రలో ఎన్నడూ లేని విధంగా మున్సిపల్ ఎన్నికల్లో 22 స్థానాల్లో 21 స్థానాల్లో అఖండ విజయాన్ని అందించింది. ఇది కేవలం విజయం కాదు... మీ ఆశీర్వాదం, మీ ఆప్యాయతకు నిదర్శనం.

ఈ విజయాన్ని మరింత బాధ్యతగా స్వీకరిస్తున్నాను.నన్ను నాలుగు సార్లు ఎమ్మెల్యేగా గెలిపించి, ఈ రాష్ట్రానికి ఉప ముఖ్యమంత్రిగా సేవ చేసే అవకాశం కల్పించిన మీ అందరి రుణం తీర్చుకోవడమే నా ఏకైక లక్ష్యం.మధిర కీర్తి ప్రతిష్టలను పెంపొందిస్తూ, మరో 50 ఏళ్ల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని అద్భుతమైన పట్టణాన్ని నిర్మించే బాధ్యత నాది. ఇచ్చిన మాట ప్రకారం మధిరను దేశంలోనే అత్యుత్తమ నగరంగా తీర్చిదిద్దేందుకు కంకణం కట్టుకున్నాను.మధిర అభివృద్ధే నా ఆలోచన, నా విజన్. సుందరీకరణ, ఆధునిక మౌలిక వసతులు, సమగ్ర ప్రణాళికలతో పట్టణాన్ని ముందుకు తీసుకెళ్తాం.


ప్రజా సంక్షేమమే మా ధ్యేయం.

అభివృద్ధి పథంలో మధిర సరికొత్త చరిత్రను లిఖించబోతోంది.

## నందిపల్లె లో లేగదూడల ప్రదర్శన

బద్వేలు ఆంధ్రప్రదేశ్ పశుగణాభివృద్ధి సంస్థ ఆధ్వ ర్యంలో బద్వేల్ మండలం నందిపల్లి గ్రామంలో "లేగదూడల ప్రదర్శన " కార్యక్రమం కడప జిల్లా కార్యనిర్వాహక అధికారి డా.తిమ్మా రెడ్డి వారి అధ్యక్షతన నిర్వహించడ మైనది.ఈ ప్రదర్శన నందు 65 లేగదూడలును. రైతులు తీసుకువచ్చారు.ఈ కార్యక్రమం నందు డా!! తిమ్మారెడ్డి మాట్లాడుతూ నేటి లేగదూడలే రేపటి పాడి పశువులు అని, ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా తీసుకొచ్చిన "లింగ నిర్ధారిత వీర్యం" (సెక్స్ సార్టెడ్ సెమిన్ – ఎస్ ఎస్ఎస్) ద్వారా పెయ్య దూడలు పొంది అధిక ఆదాయం పొందవచ్చని, ఇది ప్రతి పశువైద్యశాల నందు అందుబాటులో ఉందని సద్వినియోగం చేసుకో వాలని రైతులను కోరారు. దూడలకు సరిపడు పాలు వదలాలని, సమయానికి నట్టల నివారణ మందులు త్రాపించాలని రైతులను కోరారు. బద్వేలు ఏరియా సహాయ సంచా లకులు డా. నాగభూషణం మాట్లాడుతూ పశువులలో, దూడలలో సమీకృత దాణా యొక్క ఆవశ్యకత, పచ్చిమేత వల్ల ఉపయోగాలు, ఉపాధి హామీ ద్వారా గడ్డి పెంపకంపై విశదీకరించారు. చిన్నకేశంపల్లి పశు వైద్యాధికారి డా.లక్ష్మీనరసయ్య మాట్లాడుతూ లేగదూడల పెంపకం గురించి వివరించారు.




# కమిషనర్ ను కలసి అభినదించిన జెడియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కరణం తిరుపతి నాయుదు



శ్రీకాకుళంఫిబ్రవరి13శ్రీకాకుళం నగరపాలక సంస్థ కమిషనర్ గా భాధ్యతలు స్వీకరించిన హనుమంతు కూర్మారావు ను యునైటెడ్ జనతా దళ్ ( జె డి యు) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కరణం తిరుపతి నాయుడు మరియు జిల్లా అధ్యక్షులు ఎం. వి. మల్లేశ్వరరావు కలసి అభినదించారు. ఈ సందర్భంగా వారు శ్రీకాకుళం కార్పొరేషన్ లో పారిశుద్యం, నిర్మాణ పనులు వేగవంతం చేసి పట్టణాన్ని రాష్ట్రము లోనే అత్యుత్తమ కార్పొరేషన్ గా తీర్చి దిద్దాలని కోరినట్లు తెలిపారు .అందుకు కమిషనర్ సానుకూలంగా స్పందించినట్లు తెలిపారు. కమిషనర్ ను కలిసి అభినందనలు తెలిపిన వారిలో జె డి యు సభ్యులు బి. రమేష్, సీనియర్ జర్నలిస్ట్ లు జి. వి. నాగభూషణరావు, సిరిగిరి నవ చైతన్య పాల్గొన్నారు.

# ఇది ప్రజా విజయం: మంత్రి పొన్నం ప్రభాకర్

హుస్నాబాద్ మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ ప్రజా ప్రభుత్వానికి ప్రజలిచ్చిన ఆశీర్వాదంఅఖండ విజయాన్ని కట్టబెట్టిన ప్రజలకు కృతజ్ఞతలు.రాష్ట్రవ్యాప్తంగా నిర్వహించిన మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఘన విజయాన్ని నమోదు చేసుకోవడం పట్ల రవాణా మరియు బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ హర్షం వ్యక్తం చేశారు. ఈ విజయం కేవలం రాజకీయ పార్టీదే కాకుండా, ఇది ప్రజల విజయం, తెలంగాణ ప్రభుత్వ పథకాల విజయం అని పేర్కొన్నారు. పట్టణ ప్రజలు కాంగ్రెస్ పార్టీపై ఉంచిన విశ్వాసం, ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలపై ఉన్న నమ్మకానికి ఈ ఫలితాలు నిదర్శనమని తెలిపారు.పట్టణ ప్రాంతాల్లో ప్రజలు స్పష్టమైన తీర్పు ఇచ్చారని, ప్రజా పాలనకు అఖండ మద్దతు తెలుపుతూ కాంగ్రెస్ పార్టీని ఆదరించారని మంత్రి అన్నారు. ముఖ్యంగా పట్టణ అభివృద్ధి, మౌలిక వసతుల విస్తరణ, పారదర్శక పాలన, అవినీతి రహిత వ్యవస్థ, ప్రజలకు అందుబాటులో ఉండే పరిపాలన వంటి అంశాలు ఈ విజయానికి ప్రధాన కారణాలని వివరించారు.కాంగ్రెస్ పార్టీ తరఫున గెలిచిన కౌన్సిలర్లు, కార్పొరేటర్లందరికీ మంత్రి హృదయపూర్వక అభినందనలు తెలిపారు. ప్రజల నమ్మకాన్ని నిలబెట్టే విధంగా పని చేయాలని, ప్రతి వార్డులో అభివృద్ధి కార్యక్రమాలను వేగవంతం చేయాలని సూచించారు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలకు ప్రజలు పట్టం కట్టారని మంత్రి పేర్కొన్నారు. అలాగే ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, పీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్, మంత్రివర్గం సమిష్టి కృషి ఫలితమే ఈ ఘన విజయం సాధ్యమైందని అన్నారు.పారదర్శక పాలన, వేగవంతమైన అభివృద్ధి, ప్రజలకు దగ్గరగా ఉన్న ప్రభుత్వం అనే నినాదంతో కాంగ్రెస్ ప్రభుత్వం ముందుకు సాగుతోందని మంత్రి తెలిపారు. ప్రజల సమస్యలకు తక్షణ పరిష్కారం చూపే ధోరణి, సంక్షేమ పథకాల సమర్థవంతమైన అమలు వల్లే పట్టణ ప్రజలు మరోసారి కాంగ్రెస్ పార్టీకి మద్దతు ఇచ్చారని అన్నారు.పురప్రజలు అందించిన ఆశీర్వాదాన్ని బాధ్యతగా స్వీకరిస్తూ, వచ్చే మూడు సంవత్సరాల్లో మరింత అభివృద్ధి, మరింత సంక్షేమం అందించే దిశగా కట్టుబడి పనిచేస్తామని మంత్రి పొన్నం ప్రభాకర్ స్పష్టం చేశారు. ప్రజల విశ్వాసాన్ని నిలబెట్టుకోవడం ప్రభుత్వానికి మొదటి ప్రాధాన్యమని, ప్రతి పట్టణం అభివృద్ధి దిశగా దూసుకెళ్లేలా కృషి చేస్తామని తెలిపారు.

# రంజాన్ నెలలో సహేరి సద్వినియోగం చేసుకోండి : పస్పిల్ మున్నా

ఆత్మకూరు ఈనెల 18 వ తేదీ నుంచి ముస్లిం పవిత్ర రంజాన్ మాసం మొదలవుతుందని ఆత్మకూర్ పట్టణ ముస్లిం సోదరుల "సహేరి" (తెల్లవారుజామున తినే భోజనం) సద్వినియోగం చేసుకోవాలని ఆత్మకూర్ సింగిల్ విండో చైర్మన్ షాబుద్దీన్ తెలిపారు. ఈ సందర్భంగా ఆత్మకూర్ స్పోర్ట్స్ క్లబ్ కార్యాలయం లో ఆత్మకూర్ స్పోర్ట్స్ క్లబ్ తరపున నిర్వహించే తెల్లవారుజామున (సహేరి) కార్యక్రమానికి సంబంధించిన కరపత్రం విడుదల చేశారు. షాబుద్దీన్ మాట్లాడుతూ ఆత్మకూర్ స్పోర్ట్స్ క్లబ్ వారు అల్లాహ్ సన్నిధిలో ఇప్పటికీ ఉచితంగా 9 సంవత్సరాలు సహేరి ఏర్పాటు చేశారని పదవ సంవత్సర సహేరి ఏర్పాటు కార్యక్రమానికి తను రావడం చాల ఆనందంగా ఉందని తెలిపారు. ఉపవాస దీక్షల వల్ల అల్లాహ్ సన్నిధిలో స్వర్గం పొందుతారని ప్రతిఒక్కరూ ఈ యొక్క నెలలో దానధర్మాలు చెయ్యాలని బీదవారిని ఆదుకోవాలని పిలుపునిచ్చారు. ఆత్మకూర్ స్పోర్ట్స్ క్లబ్ చైర్మన్ పస్పిల్ మున్నా మాట్లాడుతూ ఉపవాసం ఉండే వాళ్ళు తప్పకుండా తమ ఇంటి దగ్గరికి రావాలని అలాగే ఇంట్లో ఉండే వారి కోసం ఉచితంగా పార్సిల్ సౌకర్యం కల్పిస్తామని తెలిపారు.వివరాలకు 8522022080 నెంబర్ కి సంప్రదించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆత్మకూర్ స్పోర్ట్స్ క్లబ్ చైర్మన్ పస్పిల్ మున్నా,వాలీబాల్ అసోసియేషన్ కోశాధికారి ఆసిఫ్ బేగ్, ఖాజా హుస్సేన్,పాన్ మహమ్మద్,నాయబ్.సయ్యద్ అసదుల్లా,ఖాదర్ వలి పాల్గొన్నారు

# అపోలోలో పల్సెస్ డే వంటల సందడి వివిధ రాష్ట్రాల రుచులతో కళకళలాడిన కుకింగ్ క్లబ్ కార్యక్రమం

చిత్తూరు: అపోలో యూనివర్శిటీలో వరల్డ్ పల్సెస్ డే సందర్భంగా కుకింగ్ క్లబ్ ఆధ్వర్యంలో విద్యార్థులకు వంటల పోటీలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథి, న్యాయ నిర్ణేతగా మిసెస్ వీసీ డా. పార్వతి భట్ హాజరుకాగా, రిజిస్ట్రార్ ప్రొఫెసర్ ఎం. పోతరాజు ప్రత్యేక అతిథిగా పాల్గొన్నారు. ఈ వంటల పోటీల్లో విద్యార్థులు పప్పుదినుసులతో రూపొందించిన ఆరోగ్యకరమైన మరియు సృజనాత్మక వంటకాలను ప్రదర్శించారు.ఈ సందర్భంగా మిసెస్ వీసీ డా. పార్వతి భట్ మాట్లాడుతూ పరిమిత పదార్థాలతో విద్యార్థులు వివిధ ప్రాంతాల వంటకాలను అద్భుతంగా తయారు చేయడం వారి ప్రతిభను చాటిందన్నారు. యువత ఇంటి బాధ్యతలను కూడా అర్థం చేసుకోవాలని, కనీసం సంవత్సరంలో ఒకటి రెండు రోజులు అయినా వంట వంటి పనుల్లో పాల్గొనాలని సూచించారు. యువకులు ఈ పోటీల్లో చురుకుగా పాల్గొనడం అభినందనీయం అన్నారు.అనంతరం రిజిస్ట్రార్ ప్రొ. ఎం. పోతరాజు మాట్లాడుతూ వంటల పోటీలలో విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొనడం అభినందనీయం అన్నారు. చదువుతో పాటు ప్రతి విద్యార్థి ఏదో ఒక రంగంలో నైపుణ్యం సాధించాలనే ఉద్దేశంతోనే అపోలో యూనివర్శిటీలో వివిధ క్లబ్‌లను ఏర్పాటు చేసినట్లు తెలిపారు.వంటలు మహిళలకే పరిమితమనే అభిప్రాయం మారుతోందని, ఈ పోటీల్లో అబ్బాయిలు కూడా సమానంగా పాల్గొనడం సంతోషకరమన్నారు. ఈ కార్యక్రమం ద్వారా ఆంధ్రప్రదేశ్‌తో పాటు కేరళ, కర్ణాటక, తమిళనాడు తదితర రాష్ట్రాల ప్రత్యేక వంటకాలను చూసే అవకాశం లభించిందని చెప్పారు. విద్యార్థుల్లో క్రాస్ కల్చరల్ అవగాహన పెంపొందించడం అపోలో లక్ష్యమని పేర్కొన్నారు.భవిష్యత్తులో కుకింగ్ ఎగ్జిబిషన్ నిర్వహించి, క్యాంపస్‌లో జరిగే కార్యక్రమాల్లో విద్యార్థులకు ఉచితంగా స్టాల్స్ కేటాయించేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.ఈ పోటీల్లో విద్యార్థినులు జి. రామేన్ తబసు, పూజిత, ధరణి వరుసగా మొదటి మూడు స్థానాల్లో విజేతలుగా నిలిచారు. విజేతలకు ముఖ్య అతిథి మిసెస్ వీసీ డా. పార్వతి భట్, రిజిస్ట్రార్ ప్రొ. ఎం. పోతరాజు బహుమతులు ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో కుకింగ్ క్లబ్ ఫ్యాకల్టీ కో-ఆర్డినేటర్ అసిస్టెంట్ ప్రొఫెసర్ రూత్ మోనికా వెంకటేశన్, ప్రెస్ అండ్ పబ్లికేషన్స్ డైరెక్టర్ డాక్టర్ కీర్తన, విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# కోటపాడులో వీధి వీధినా విద్యుత్ కాంతులు.

శిరివెళ్ల మండల పరిధిలోని కోటపాడు గ్రామంలో వీధీవీధినా విద్యుత్ కాంతులు విరజిమ్ముతున్నట్లు గ్రామ పంచాయతీ సర్పంచ్ డి హుసేన్ బి గుర్రప్ప తెలియజేశారు.శుక్రవారం గ్రామంలోని పలు వీదులు విద్యుత్ స్తంభాలు పర్యవేక్షించి ఎల్ ఇ డి బల్బులను అమర్చినట్లు సర్పంచ్ . మరియు గ్రామ నాయకులు వంకధార సుబ్బాసత్యనారాయణ.తెలియజేశారు.గ్రామంలో సుమారు 20 కి పైగా స్తంభాలకు విద్యుత్ బల్బులు మరమ్మత్తులకు గురి కావడంతో వాటి స్థానంలో నూతన ఎల్ ఇ డి బల్బులను అమర్చమన్నారు.కొన్ని విద్యుత్ స్తంభాలకు తీగలు పని చేయకపోవడం వల్ల నూతన విద్యుత్ బంతి కేబుల్ తీగలు అమర్చినట్లు డి హుసేన్ బి గుర్రప్ప పేర్కొన్నారు. మహా శివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకోని కోటపాడు గ్రామంలో పరిసరాల పరిశుభ్రతకు విద్యుత్ కాంతులకు కృషి చేసినట్లు సర్పంచ్ . గ్రామపంచాయతీ సెక్రెటరీ. మనోహర్ తెలియజేశారు.



# ఉదయం సీబీఎస్... రాత్రి లోకేష్.. ఎమ్మెల్యేలతో వరుస భేటీలు

విజయవాడ, ఫిబ్రవరి 13, పవర్‌లోకి వచ్చి ఆల్రెడీ ఇరవై నెలలు అవుతుంది. ఇప్పటిదాకా అభివృద్ధి, సంక్షేమంపైనే ఫుల్ ఫోకస్ నడిచింది. త్వరలోనే స్థానిక ఎన్నికలు, మున్సిపల్ ఎలక్షన్స్ రాబోతున్నాయ్. ఇప్పుడు పార్టీపై కాన్సన్‌ట్రేషన్ షిఫ్ట్ చేశారు సీఎం చంద్రబాబు. ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలే అపాయింట్‌మెంట్ కోరి తమను కలవాలనుకునే బదులు.. చంద్రబాబే పార్లమెంట్ నియోజకవర్గాల వారీగా ఎమ్మెల్సీలు, ఎమ్మెల్సీలతో భేటీ అవుతున్నారు. ప్రజల్లో ప్రభుత్వంపై ఎలాంటి ఒపీనియన్ ఉంది.? స్థానికంగా ఎన్నికలప్పుడు ఇచ్చిన హామీలు అమలు చేశారా.? మీకేం కావాలి.? పార్టీ పరంగా ఏం చేయాలి.? ప్రభుత్వ పరంగా చేసి పెట్టాల్సిన పనులు ఏంటి.? మీ వ్యక్తిగత సమస్యలు ఏమైనా ఉన్నాయా.? అంటూ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలతో ముఖాముఖి నిర్వహిస్తున్నారు. సమస్యలు చెప్పుకునేందుకు..తప్పులు సరిదిద్దుకునేందుకు అవకాశం ఇవ్వలేదనే విమర్శలు రాకుండా ముందు జాగ్రత్తలు తీసుకునే పనిలో పడ్డారట. అసలే అసెంబ్లీ బడ్జెట్ సెషన్ నడుస్తుంది. ఎమ్మెల్యేలంతా 9 గంటల వరకు సభలో ఉండాలని ఇప్పటికే బాబు ఆదేశించారు. ఈ క్రమంలో ఎమ్మెల్సీలు, ఎమ్మెల్యేలంతా బడ్జెట్ సమావేశాలు అయిపోయే వరకు విజయవాడలోనే ఉండే అవకాశం ఉంది. దీంతో ఇదే సమయంలో పార్లమెంట్ నియోజకవర్గాల వారీగా ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలతో వరుసగా భేటీ అవుతూ..ఎక్కడికక్కడ సమస్యలకు చెక్ పెట్టి.. అంతా సెట్ చేసే ప్లాన్ చేస్తున్నారట. అటు మంత్రి, టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేశ్ కూడా సరికొత్త కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. ప్రతిరోజూ ఏడుగురు ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలతో డిన్నర్ మీట్ అవుతున్నారు. అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలు పూర్తయ్యే వరకూ ఈ భేటీలు జరగనున్నాయి. రోజూ ఒక్కో జిల్లాకు చెందిన ఎమ్మెల్యేలు, వారి కుటుంబసభ్యులతో నారా లోకేశ్ డిన్నర్ భేటీలు కంటిన్యూ కాబోతున్నాయి. నారా లోకేష్‌తో జరిగే ఈ డిన్నర్ మీట్‌లో ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలతో పాటుగా వారి కుటుంబసభ్యులు కూడా హాజరవుతున్నారుఈ విందు సమావేశాల్లో నియోజకవర్గాల్లోని సమస్యలపై చర్చించడంతో పాటు..ఎమ్మెల్యేలతో నేరుగా మాట్లాడే అవకాశం లభిస్తుందని నారా లోకేశ్ భావిస్తున్నారు. ఇలా అటు సీఎం చంద్రబాబు ప్రజాప్రతినిధులకు డైరెక్షన్స్ ఇస్తూ..ఫ్యూచర్ పాలిటిక్స్‌పై దిశానిర్దేశం చేస్తున్నారట. లోకేశ్ అయితే ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలను బాండింగ్ పెంచుకునేలా..కమ్యూనికేషన్ గ్యాప్ రాకుండా చేస్తుంటే..ఎక్కడా అసంతృప్తులు లేకుండా జాగ్రత్తలు తీసుకుంటున్నారట. ప్రభుత్వ హయాంలో సీఎం అపాయింట్మెంట్ దొరకడం లేదంటూ అధికార పార్టీ ఎమ్మెల్యేలు కూడా గగ్గోలు పెట్టినట్లు కథనాలొచ్చాయి. పైగా తమ హయాంలో సీఎంవో నడపాల్సినంత గొప్పగా నడపలేకపోయామని వైసీపీ నేతలే చెప్తుంటారు. కడుపు చించుకుంటే కాళ్ల మీద పడుతుందనే ఆవేదనతో కొంతమంది ఎమ్మెల్యేలు కక్కలేక, మింగలేక మిన్నకుండిపోయి ఎన్నికల తర్వాత బరస్ట్ అయిపోయారు. మరికొందరు అయితే ముందు నుంచే ఆఫ్ ది రికార్డ్‌లో తమ ఆగ్రహాన్ని, ఫ్రస్ట్రేషన్‌ను వెళ్లగక్కిన సందర్భాలున్నాయి. అయితే తమ పార్టీలో, ప్రభుత్వంలో పరిస్థితికి తావు లేకుండా అటు సీఎం చంద్రబాబు, ఇటు మంత్రి లోకేశ్ సరికొత్త ఆలోచన చేశారని తెలుస్తోంది. తమ పార్టీ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలతో అయినా పూర్తిగా కొన్ని గంటలు వ్యక్తిగతంగా, మరికొంత సమయం వారి కుటుంబ సభ్యులతోనూ కలిసినట్లు ఉండటంతో పాటు.. వారి నియోజకవర్గాల్లో సమస్యలు, పార్టీ పరిస్థితి, ప్రజల అభిప్రాయాలను లోతుగా తెలుసుకునే అవకాశం ఉంటుందని భావిస్తున్నారట. ఈ అసెంబ్లీ సెషన్ పూర్తయ్యేలోపు డిన్నర్ విత్ లోకేశ్ కార్యక్రమం వైరల్‌గా మారే ఛాన్స్ ఉంది. అలా అని లోకేశ్ ప్రత్యేకత ఈ ఒక్క కార్యక్రమానికే పరిమితం కాదని..మంత్రిగా బాధ్యతలు చేపట్టినప్పటి నుంచి "ఎక్స్" వేదికగా తన దృష్టికి తీసుకొచ్చిన సమస్యలపైనా వెంటనే స్పందిస్తున్నారని గుర్తు చేస్తున్నారు. ఎక్స్‌లో తన దృష్టికి వచ్చిన సమస్యను..తన ఆఫీస్ టీమ్‌కు అసైన్ చేస్తున్నారు.. వారు ఫాలో అప్ చేసి, స్థానిక అధికారులతో సమన్వయం చేసుకుని, సమస్యను సాల్వ్ చేసే ప్రయత్నం చేస్తున్నారు. ఇప్పుడు డిన్నర్ మీట్‌తో నేరుగా సమావేశం అయి..గ్రూప్‌వార్..కమ్యూనికేషన్ గ్యాప్‌కు చెక్ పెట్టి..అక్కడక్కడ ఏమైనా అసంతృప్తులు, అలకలు ఉన్నా అంతా సెట్‌రైట్ చేసేందుకు ప్రత్యేక ప్రణాళికను అమలు చేస్తున్నట్లు తెలుగు తమ్ముళ్లు చర్చించుకుంటున్నారు.

టార్గెట్ 2029

తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేశ్ కూటమి ప్రభుత్వాన్ని తిరిగి అధికారంలోకి తెచ్చేందుకు కొత్త కొత్త మార్గాలను ఎంచుకుంటున్నారు. అధికారంలోకి వచ్చిన వెంటనే నారా లోకేశ్ ప్రజా దర్బార్ ను ఉండవల్లిలోని ముఖ్యమంత్రి కార్యాలయంలో నిర్వహిస్తున్నారు. రాష్ట్రం నలుమూలల నుంచి అనేక మంది ఈ ప్రజాదర్బార్ కు హాజరవుతూ వినతులను అందచేస్తున్నారు. వంద శాతం ఈ సమస్యలను పరిష్కరించకపోయినప్పటికీ దాదాపు ఎనభై శాతం సమస్యలు పరిష్కారమవుతున్నాయి. లోకేశ్ ప్రజాదర్బార్ కు వెళితే తమ సమస్యలను పరిష్కారం అవుతాయని భావించి అన్ని నియోజకవర్గాల నుంచి ఎక్కువ మంది ప్రజలు తండోపతండాలుగా వస్తున్నారు. ఇక తాజాగా నారా లోకేశ్ మరొక కొత్త సంప్రదాయానికి మంత్రి శ్రీకారం చుట్టారు. అసెంబ్లీ సమావేశాలు జరుగుతున్న సమయంలో ఎమ్మెల్యేల కుటుంబ సభ్యులతో సమావేశం కావాలని నిర్ణయించుకున్నారు. ఒక్కోరోజు ఒక్కో పార్లమెంటు నియోజకర్గ పరిధిలోని ఏడుగురు ఎమ్మెల్యేలకు కుటుంబ సమేతంగా నారా లోకేశ్ డిన్నర్ సమావేశాన్ని నిర్వహించనున్నారు. ఎమ్మెల్యేలతో పాటు వారి కుటుంబ సభ్యులను కలుసుకుని వారి సమస్యలను గురించి నారా లోకేశ్ తెలుసుకోనున్నారు. పార్టీ పరంగా, ప్రభుత్వ పరంగా తీసుకోవాల్సిన చర్యలపై కూడా ఆయన చర్చించనున్నారు. ఈరోజు చిత్తూరు పార్లమెంటు నియోజకవర్గానికి చెందిన టీడీపీ ఎమ్మెల్యేలతో సమావేశం కానున్నారు. వారి సమస్యలను వినడంతో పాటు వారితో ఫొటోలు దిగి వారితో కాసేపు గడపనున్నారు. ఇక కార్యకర్తల సమావేశాలను ఎప్పటికప్పుడు నిర్వహిస్తున్నారు. సోషల్ మీడియాలో యాక్టివ్ గా ఉన్న టీడీపీ కార్యకర్తలను ప్రోత్సహిస్తూ వారికి గుర్తింపు ఇవ్వాలని నిర్ణయించారు. దీనివల్ల టీడీపీ సోషల్ మీడియా మరింత యాక్టివ్ అవుతుందనే ఈ నిర్ణయం తీసుకున్నారు. అధికారంలో లేనప్పుడు యాక్టివ్ గా సోషల్ మీడియాలో ఉండే కార్యకర్తలు అధికారంలోకి వచ్చిన తర్వాత పదవులు దక్కలేదని, మరికొన్ని కారణాలతో వారు యాక్టివ్ గా లేకపోవడాన్ని గుర్తించిన నారా లోకేశ్ వారిని మరింత యాక్టివేట్ చేసేందుకు ప్రోత్సాహకాలు అందించాలని నిర్ణయించినట్లు తెలిసింది. మొత్తం మీద బలగాన్ని మూడేళ్ల ముందు నుంచే ఎన్నికలకు నారా లోకేశ్ సిద్ధం చేస్తున్నారు. మరి యాక్టివ్ గా ఉండే కార్యకర్తలకు ఎలాంటి ప్రోత్సాహకాలు అందిస్తారన్నది చూడాలి.

# దువ్వాడకు లైన్ క్లియర్

శ్రీకాకుళం, ఫిబ్రవరి 13, ఏపీ అసెంబ్లీ ఆవరణలో మాజీ సీఎం, వైసీపీ అధ్యక్షుడు జగన్మోహన్‌రెడ్డిని ఎమ్మెల్సీ దువ్వాడ శ్రీనివాస్ కలవడం చర్చనీయాంశం అవుతోంది. గతేడాది ఏప్రిల్‌లో దువ్వాడను వైసీపీ నుంచి సస్పెండ్ చేశారు. ఆ తర్వాత వైసీపీ పార్టీకి, మాజీ సీఎం జగన్‌కు దూరంగా ఉన్నారు దువ్వాడ. అసెంబ్లీ సమావేశాల స్టార్టింగ్ రోజు సభకు అటెండ్ అయి వాకౌట్ చేసి వస్తున్న జగన్‌ను సడెన్‌గా వెళ్లి కలిశారు దువ్వాడ శ్రీనివాస్. జగన్ కాళ్లకు దండం పెట్టారాయాన. ఏం చేద్దామనుకుంటున్నావ్ శ్రీనివాస్ అంటూ జగన్ పకలరించగా..ధర్మాన సోదరులు మీకు రాంగ్ ఫీడ్ బ్యాక్ ఇచ్చారని..ధర్మానతో ఉన్న అంశాలపై మాట్లాడాలని దువ్వాడ జగన్‌కు చెప్పినట్లు తెలుస్తోంది. దువ్వాడ శ్రీనివాస్‌కు జగన్ క్లాస్ పీకారని..కొంచెం పద్దతి మార్చుకో అని చెప్పినట్లు గుసగుసలు వినిపిస్తున్నాయి. అయితే జగనే పిలిచి..ఓ సారి వచ్చి కలవమంటే కలిశానని చెప్పుకుంటున్నారట దువ్వాడ. తాడేపల్లికి వచ్చి తనను కలవాలని దువ్వాడకు జగన్ చెప్పినట్లు ప్రచారం జరుగుతోంది. తన వాణి వినిపిస్తానని..త్వరలోనే జగన్‌ను కలుస్తానంటున్నారు దువ్వాడ. పైగా తిరుమల లడ్డూ వ్యవహారంలో భక్తుడి వైపు మాట్లాడతానని..మెడికల్ కాలేజీలని పీపీపీ విధానంలో చేపట్టాల్సిన అవసరం లేదని కూడా దువ్వాడ తన పాయింట్ వ్యూను వ్యక్తం చేస్తున్నారట. ధర్మాన, కింజరాపు సోదరులు సీట్ రాకుండా చేస్తే..వైసీపీ నుంచి జగన్ అవకాశం ఇవ్వకపోతే సొంతగా పోటీ చేసి తన బలం ఏంటో చూపించాలనే ఆలోచనలో దువ్వాడ ఉన్నట్లుగా ఇన్‌సైడ్ టాక్. వైసీపీ నుంచి సస్పెండ్ చేసినా, అధినేత జగన్ అంటే తనకు ఎంతో అభిమానమని ఎమ్మెల్సీ దువ్వాడ ఎప్పుడూ చెబుతుంటారు. అయితే పార్టీ నుంచి బయటకు పంపిన తర్వాత జగన్‌ను కలిసేందుకు ఆయనకు ఇంతవరకు అవకాశం దక్కలేదని చెబుతున్నారు. శ్రీకాకుళం జిల్లాకు చెందిన దువ్వాడ ఆ జిల్లాకు చెందిన వైసీపీ సీనియర్ నేతలు, మాజీ మంత్రులు ధర్మాన ప్రసాదరావు, ధర్మాన కృష్ణదాస్‌పై చేస్తున్న విమర్శలు వైసీపీని తీవ్ర ఇబ్బందికరంగా మారాయటపార్టీ సీనియర్లపై బహిరంగంగా విమర్శలు చేస్తున్న దువ్వాడ వ్యవహారం వైసీపీలో తీవ్ర చర్చే నడుస్తోందట. వైసీపీ నేతలైన ధర్మాన సోదరులను వ్యతిరేకిస్తున్న ఎమ్మెల్సీ దువ్వాడ మళ్లీ పార్టీలోకి వచ్చేందుకు తీవ్రంగా ప్రయత్నిస్తున్నట్లు ప్రచారం ఉంది. ఈ క్రమంలో పార్టీ అధినేత జగన్ ఆశీస్సుల కోసం ఎప్పటికప్పుడు ఆయనపై భక్తి ఉన్నట్లు చెప్పుకుంటున్నారట. అయితే దువ్వాడ విషయంలో జగన్ సాఫ్ట్ కార్నర్‌తో ఉన్నట్లుగా ఓ చర్చ నడుస్తోంది. దువ్వాడ ఫ్యామిలీ ఇష్యూ ఆయన వ్యక్తిగతమని..శ్రీకాకుళం జిల్లా నేతలతో ఉన్న పేచీని సెట్ చేసుకుంటే ఆయనపై సస్పెన్షన్ ఎత్తివేయొచ్చన్న అంచనాలున్నాయి. అయితే ధర్మానతో ఉన్న విభేదాలను జగన్ దృష్టికి తీసుకెళ్లి..తన నిర్ణయమేంటో ప్రకటించాలన్న ఆలోచనలో దువ్వాడ ఉన్నారట. అయితే 2029 ఎన్నికల్లో టెక్కలి నుంచి తాను పోటీ చేస్తానని, ఒకవేళ వైసీపీ టికెట్ ఇవ్వకున్నా ఇండిపెండెంట్‌గా పోటీ చేసి ఎమ్మెల్యేగా గెలుస్తానని ఆయన చెప్పినట్లు వార్తలు రావడం వైసీపీలో తీవ్ర చర్చనీయాంశంగా మారింది. అయితే ధర్మాన బ్రదర్స్‌ను టార్గెట్ చేస్తూ..తన కళింగ సామాజికవర్గంలో పట్టు పెంచుకునేందుకు దువ్వాడ పెద్ద స్కెచ్చే వేశారన్న గుసగుసలు వినిపిస్తున్నాయి. ఈ క్రమంలో ఆయన సిక్కోలు పాలిటిక్స్‌లో ఒంటరి అయిపోయారని అంటున్నారు. ఓవైపు ఫ్యామిలీలో చిచ్చు..ప్రేయసితో కలిసి వేరు కాపురం ఇవన్నీ ప్రజల్లోకి తప్పుడు సంకేతాలను పంపించాయని..వాటిని ఓవర్ కమ్ చేసేందుకే దువ్వాడ కళింగలకు అన్యాయమంటూ గళమెత్తడం స్టార్ట్ చేశారని అంటున్నారు. ఓవరాల్‌గా దువ్వాడ ఎపిసోడ్ శ్రీకాకుళంలో జిల్లాలో వైసీపీకి ఇబ్బందికరంగా మారిన పరిస్థితి. సేమ్‌టైమ్ టెక్కలి వైసీపీ ఇంచార్జ్ పేరాడ తిలక్ కూడా కళింగ సామాజికవర్గం నేత అయినా..ఆయనతో దువ్వాడకు గిట్టట్లేదట. ధర్మాన బ్రదర్స్ చెప్పుచేతల్లో పేరాడ తిలక్ పనిచేస్తూ..తన వ్యతిరేకతంగా పావులు కదుపుతున్నారని..గతంలో తనకు పార్టీ టికెట్ ఇస్తే ఆయన సహకరించలేదని అసంతృప్తితో ఉన్నారట దువ్వాడ. టెక్కలిలో ధర్మాన బ్రదర్స్ ఇన్వాల్‌మెంట్ లేకుండా..రాబోయే ఎన్నికల్లో తనకు టికెట్ ఇస్తానని హామీ ఇస్తే తిరిగి వైసీపీలో యాక్టీవ్ కావాలన్నది దువ్వాడ ఆలోచనగా చెబుతున్నారు. ఈ నేపథ్యంలో దువ్వాడ విజ్ఞప్తిపై జగన్ నిర్ణయం ఎలా ఉండబోతుందనేది వేచి చూడాలి.

# మారకపోతే... వేటే

విజయవాడ, ఫిబ్రవరి 13, టీడీపీ ఎమ్మెల్యేకు పార్టీ అధ్యక్షుడు పల్లా శ్రీనివాస్ సీరియస్ వార్నింగ్ ఇచ్చారు. ఏపీ అసెంబ్లీ లాబీల్లో ఇద్దరు నేతలు మాట్లాడుకున్నారు.. ఇకపై పద్ధతి మార్చుకోవాలని పల్లా ఎమ్మెల్యేకు చెప్పారు. కొంతకాలంగా ఎన్టీఆర్ జిల్లా తిరువూరు టీడీపీ ఎమ్మెల్యే కొలికపూడి శ్రీనివాసరావు వరుసగా వివాదాల్లో చిక్కుకుంటున్నారు. సొంత పార్టీ నేతలపై ఆరోపణలు చేస్తూ వార్తల్లో నిలుస్తున్నారు. విజయవాడ ఎంపీ కేశినేని చిన్నిపై కూడా సంచలన వ్యాఖ్యలు చేశారు.. ఎన్నికల్లో టికెట్ కోసం డబ్బులు వసూలు చేశారంటూ ఘాటు వ్యాఖ్యలు చేశారు. అలాగే వాట్సాప్ స్టేటస్‌లతో సొంత పార్టీ నేతల్ని టార్గెట్ చేశారు. ఈ క్రమంలో టీడీపీ అధిష్టానం ఎమ్మెల్యే తీరుపై ఆగ్రహంగా ఉంది. తిరువూరు ఎమ్మెల్యే కొలికపూడి శ్రీనివాసరావు వ్యవహారం ఇప్పుడు ఆంధ్రప్రదేశ్ రాజకీయాల్లో, ముఖ్యంగా తెలుగుదేశం పార్టీలో హాట్ టాపిక్‌గా మారింది. అమరావతి ఉద్యమ నేతగా గుర్తింపు పొంది, చంద్రబాబు నాయుడు నమ్మకంతో టికెట్ ఇచ్చి గెలిపించిన కొలికపూడి.. ప్రస్తుతం అదే పార్టీకి, ప్రభుత్వానికి వ్యతిరేకంగా యుద్ధం ప్రకటిస్తున్నారా అన్న అనుమానాలు బలపడుతున్నాయి. కొలికపూడి శ్రీనివాసరావు గత కొంతకాలంగా తన అసంతృప్తిని నేరుగా కాకుండా వాట్సాప్ స్టేటస్‌ల ద్వారా వ్యక్తం చేస్తున్నారు. ఆయన పెట్టిన ఓ స్టేటస్ కూటమి ప్రభుత్వంలో కలకలం రేపింది. 3 వారాల పాటు 35 గ్రామాల్లో 480 కుటుంబాలతో ఆత్మీయ సంభాషణ జరిపాను.. రోడ్లు లేని పల్లెలు, ఉద్యోగాలు రాని పిల్లలు.. పల్లె కన్నీరు పెడుతోంది అనే అర్థం వచ్చేలా ఆయన పోస్ట్ చేయడం, పరోక్షంగా ప్రభుత్వ వైఫల్యాలను ఎత్తిచూపడమేనని రాజకీయ వర్గాలు భావిస్తున్నాయి. సొంత పార్టీ ఎమ్మెల్యే అయి ఉండి, విపక్ష వైసీపీ విమర్శించే తీరులోనే ఆయన పోస్టులు ఉండటం పార్టీ శ్రేణులను విస్మయానికి గురిచేస్తోంది. కేవలం ప్రభుత్వంపైనే కాకుండా, పార్టీలోని కీలక నేతలను కూడా ఆయన టార్గెట్ చేస్తున్నారు. విజయవాడ ఎంపీ కేశినేని శివనాథ్ తన వద్ద టికెట్ కోసం రూ. 5 కోట్లు డిమాండ్ చేశారని, ఇప్పటికే కొంత మొత్తం చెల్లించానని సంచలన ఆరోపణలు చేశారు. అంతేకాకుండా, నియోజకవర్గంలో మండల అధ్యక్షుల ఎంపికలో తన ప్రమేయం లేదని, పేకాట క్లబ్‌లు నడిపేవారికి పదవులు ఇస్తున్నారంటూ బహిరంగంగానే విమర్శలు గుప్పించారు. ఈ పరిణామాలు టీడీపీ హైకమాండ్‌కు పెద్ద తలనొప్పిగా మారాయి. కొలికపూడి వైఖరి చూస్తుంటే ఆయన వైసీపీ వైపు అడుగులు వేస్తున్నారా అనే ప్రచారం జోరుగా సాగుతోంది. ఎంపీ కేశినేని చిన్ని కూడా కొలికపూడిని వైసీపీ కోవర్టు గా అభివర్ణించడం ఈ అనుమానాలకు బలం చేకూర్చింది. గతంలో వైసీపీ నేత పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డితో ఆయన భేటీ అవ్వడం, వైసీపీ సర్పంచ్‌లకు ప్రాధాన్యత ఇస్తున్నారనే ఆరోపణలు రావడంతో.. ఆయన త్వరలోనే కండువా మార్చే అవకాశం ఉందనే చర్చ జరుగుతోంది. ఇప్పటికే టీడీపీ క్రమశిక్షణ కమిటీ ఆయనకు నోటీసులు ఇచ్చి వివరణ కోరింది. చంద్రబాబు నాయుడు కూడా గతంలో ఆయనను హెచ్చరించినట్లు వార్తలు వచ్చాయి. అయితే, కొలికపూడి మాత్రం తన తీరు మార్చుకోకపోగా, మరింత దూకుడుగా వ్యవహరిస్తున్నారు. ఒకవేళ పార్టీ తనపై చర్యలు తీసుకుంటే, అది తనకు రాజకీయంగా మైలేజ్ ఇస్తుందని, సానుభూతి పొందే అవకాశం ఉంటుందని ఆయన భావిస్తున్నట్లు తెలుస్తోంది. ప్రస్తుతం ఆయన తన నియోజకవర్గంలో సొంతంగా కార్యక్రమాలు చేసుకుంటూ, పార్టీ యంత్రాంగాన్ని పక్కన పెట్టేశారు. అలాగే టీడీపీ నుంచి కూడా ఆయనకు పిలుపులు రావడం లేదు. అమరావతి ఉద్యమంతో కొలికపూడి శ్రీనివాసరావు మంచి పేరు తెచ్చుకున్నారు. ఈ క్రమంలో 2024 ఎన్నికల్లో టీడీపీ తిరువూరు టికెట్ ఇచ్చింది.. ఆయన విజయం సాధించారు. ఆ తర్వాత నుంచి ఆయన వరుసగా వివాదాల్లో చిక్కుకుంటున్నారు. సొంత పార్టీ నేతల్ని టార్గెట్ చేయడంతో అధిష్టానం ఆగ్రహం వ్యక్తం చేసింది. గతంలో ఒకసారి అధిష్టానం పిలిచి మాట్లాడింది.. అయినా సరే ఆయన మాత్రం వెనక్కు తగ్గలేదు. ఆయన తీరు మార్చుకోకుండా సొంత పార్టీ నేతలపై వాట్సాప్ స్టేటస్‌లు పెట్టారు. అలాగే గతేడాది కొలికపూడి మాజీ మంత్రి పెద్దిరెడ్డిని ఎయిర్‌పోర్టులో కలవడంపై కూడా దుమారం రేగింది. అయితే ఈ ఎపిసోడ్‌పై అధిష్టానం ఆరా తీసింది. అయితే ఎయిర్‌పోర్ట్‌లో పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి ఎదురయ్యారని.. మర్యాదపూర్వకంగా పలకరించినట్లు ఎమ్మెల్యే చెప్పారు. దీని వెనుక ఎలాంటి రాజకీయ ప్రాధాన్యం లేదని క్లారిటీ ఇచ్చారు. ఇలా ఎమ్మెల్యే శ్రీనివాసరావు వరుస వివాదాలతో అధిష్టానం సీరియస్‌గా తీసుకుంది.. అందుకే పల్లా శ్రీనివాస్ కొలికపూడిని హెచ్చరించినట్లు తెలుస్తోంది. మరి ఇకపైనా ఆయన పద్ధతి మార్చుకుంటారో లేదో చూడాలి.

# విజయనగరానికి పూర్వ వైభవం

విజయనగరం.ఫిబ్రవరి 13, ఉత్తరాంధ్ర ముఖచిత్రం వేగంగా మారుతోంది. విశాఖపట్నం ఐటీ , పారిశ్రామిక కేంద్రంగా విస్తరిస్తుండగా, దానికి ఆనుకుని ఉన్న విజయనగరం జిల్లా ఇప్పుడు రియల్ ఎస్టేట్ రంగంలో రెండో హాట్‌స్పాట్ గా అవతరించింది. ముఖ్యంగా భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయ నిర్మాణ పనులు 90 శాతానికి పైగా పూర్తి కావడమే కాకుండా, 2026 జూన్ నాటికి కమర్షియల్ ఆపరేషన్స్ ప్రారంభం కానుండటంతో ఇక్కడి భూముల ధరలకు రెక్కలొచ్చాయి. వలం పెట్టుబడిదారులే కాకుండా, విశాఖలో ఇళ్లు కొనలేని మధ్యతరగతి ప్రజలు కూడా విజయనగరం వైపు మొగ్గు చూపుతున్నారు. విజయనగరం ? విశాఖపట్నం మధ్య ఉన్న అనుసంధానత ఈ బూమ్‌కు ప్రధాన కారణం. విశాఖలోని మధురవాడ ఐటీ సెజ్ నుంచి విజయనగరం కేవలం 40 కిలోమీటర్ల దూరంలోనే ఉండటం, విశాఖ-రాయ్‌పూర్ జాతీయ రహదారి విస్తరణ పనులు వేగవంతం కావడంతో ప్రయాణ సమయం గణనీయంగా తగ్గింది. గంకలాం, నెల్లిమర్ల, చొట్టవలస వంటి ప్రాంతాల్లో పెద్ద ఎత్తున గేటెడ్ కమ్యూనిటీ లేఅవుట్లు వెలుస్తున్నాయి. విశాఖ నగర శివార్లలో గజం ధర రూ. 30,000 దాటగా, విజయనగరం పరిసరాల్లో ఇప్పటికీ రూ. 10,000 నుండి రూ. 15,000 మధ్య లభిస్తుండటం కొనుగోలుదారులను ఆకర్షిస్తోంది. మౌలిక సదుపాయాల పరంగా కూడా జిల్లా వేగంగా అభివృద్ధి చెందుతోంది. భోగాపురం ఎయిర్‌పోర్ట్‌కు అనుబంధంగా ఏవియేషన్ సిటీ, లాజిస్టిక్స్ హబ్‌లు ఏర్పాటు కానుండటం వల్ల రాబోయే రోజుల్లో వేలాది మందికి ఉద్యోగ అవకాశాలు లభించనున్నాయి. బీచ్ కారిడార్ రోడ్డు నిర్మాణం పూర్తయితే విజయనగరం నుండి విశాఖకు తీరం వెంబడి ప్రయాణం మరింత సులభతరం కానుంది. భవిష్యత్తులో ఈ రెండు నగరాలు జంట నగరాలుగా మారే అవకాశం ఉందన్న అంచనాలు రియల్ ఎస్టేట్ వ్యాపారానికి మరింత ఊతాన్నిస్తున్నాయి.

# బస్టాండ్ తరలింపుతో అవస్థలు

ఒంగోలు, ఫిబ్రవరి 13 ఒంగోలు బస్టాండ్ తరలింపు ప్రతిపాద తెరపైకి వచ్చింది. నగరంలో ట్రాఫిక్ సమ్యలు పెరగడంతో బస్టాండ్‌ను శివారు ప్రాంతానికి తరలించాలని ప్రతిపాదించారు. ఒంగోలు కార్పొరేషన్ సమావేశంలో ఎమ్మెల్యే ఈ అంశాన్ని ప్రస్తావించారు. నగర శివారు ప్రాంతంలో బస్టాండ్‌ను ఏర్పాటు చేస్తే బావుంటుంది అన్నారు. అయితే ఒంగోలు శివారు ప్రాంతంలో ఏర్పాటు చేస్తే ప్రజలు ఇబ్బందిపడతారని కొందరి వాదన. అయితే ప్రజల అభిప్రాయం తీసుకున్న తర్వాతే నిర్ణయం ఉంటుందంటున్నారు. ప్రకాశం జిల్లా ఒంగోలులో ట్రాఫిక్ రద్దీ పెరిగింది.. దీంతో రోడ్లను విస్తరించాలని నిర్ణయించారు. నగరంలోని పలు ప్రాంతాల్లో రోడ్ల విస్తరణ కసరత్తు మొదలైంది. ట్రంక్ రోడ్డు విస్తరణ కోసం అధికారులు భవనాల యజమానులకు నోటీసులు కూడా జారీ చేశారు.. మరికొన్ని రోడ్లను కూడా త్వరలోనే విస్తరించేలా ప్లాన్ చేస్తున్నారు. అయితే ఒంగోలులో బస్టాండ్ సెంటర్‌తో పాటుగా మరికొన్ని చోట్ల ట్రాఫిక్ పెరిగింది. ఆర్టీసీ బస్టాండ్ నగరం నడిబొడ్డున ఉండటం, బస్సుల రాక పెరగడంతో ట్రాఫిక్ సమస్యలు ఎదురవుతున్నాయి. దీంతో ఆర్టీసీ బస్టాండ్‌ను తరలించాలనే ప్రతిపాదన తెరపైకి వచ్చింది. బస్టాండ్‌ను నగర శివారు ప్రాంతానికి తరలించాలని ప్రతిపాదించగా.. కొందరు మాత్రం ప్రస్తుతం అందరికి అందుబాటులో ఉన్న చోట నుంచి ఊరి చివరకు తరలిస్తే ఇబ్బందులు ఎదురవుతాయంటున్నారు. నగర శివారు ప్రాంతం కాకుండా ప్రత్యామ్నాయాలను చూడాలని కోరుతున్నారు. ఒంగోలు నగరం మధ్యలో అప్పటి అవసరాలకు తగ్గట్లుగా 11 ఎకరాల్లో బస్టాండ్‌తో పాటుగా గ్యారేజీ కూడా ఏర్పాటు చేశారు. అయితే ప్రస్తుతం బస్సుల రాకపోకలు పెరిగాయి.. రాజధాని ప్రాంతం నుంచి డైలీ సర్వీసుల సంఖ్య పెరిగింది. వీటికి తోడు ఏపీ, తెలంగాణ నుంచి తిరుపతి, బెంగళూరు, చెన్నై వైపు వెళ్లే బస్సుల కూడా వస్తున్నాయి. గతంతో పోలిస్తే ఒంగోలులో రద్దీ పెరిగింది.. బస్టాండ్‌లో మొత్తం 28 ప్లాట్‌ఫాంలు ఉంటే.. ప్రతి రోజూ 1500 వరకు బస్సులు రాకపోకలు సాగిస్తున్నాయని అంచనాలు ఉన్నాయి. కర్నూలు రోడ్డు, అద్దంకి బస్టాండ్ ప్రాంతాల్లో ట్రాఫిక్ ఇబ్బందులు ఎదరవుతున్నాయి. అందుకే ఇటీవల ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్దన్ ఆర్టీసీ బస్టాండ్‌ను తరలించాలని అధికారులకు లేఖ రాశారు. ఒంగోలు ఆర్టీసీ బస్టాండ్‌ను నగర శివారులో ఉన్న మార్కెట్ యార్డు దగ్గర పది ఎకరాలు స్థలంలోకి తరలించాలని ప్రతిపాదనలు తెరపైకి వచ్చాయి. రెండు రోజుల క్రితం జరిగిన ఒంగోలు కార్పొరేషన్ కౌన్సిల్ సమావేశంలో ఎమ్మెల్యే జనార్ధన్ రావు ప్రస్తావించారు. బస్టాండ్‌ను అక్కడికి తరలించి.. పీపీపీ విధానంలో అక్కడ కమర్షియల్ కాంప్లెక్స్‌లు నిర్మించాలని కూడా ప్రతిపాదించారు. అలా చేస్తే ప్రభుత్వానికి ఆదాయం కూడా వస్తుందంటున్నారు. అయితే ప్రస్తుతం బస్టాండ్ ఒంగోలుకు మధ్యలో ఉంది.. ఒకవేళ నగర శివారు ప్రాంతానికి తరలిస్తే ప్రయాణికులు, ఒంగోలు పనులపై వచ్చేవారు ఇబ్బందిపడతారంటున్నారు. ప్రయాణికులు నగరంలో నుంచి ఊరి చివరికి వెళ్లడానికి ఇబ్బంది ఎదురవుతుందంటున్నారు. అయితే నగరంలో మినీ బస్టాండ్ నిర్మిస్తే సరిపోతుందని.. అప్పుడు నగరంలోని ప్రధాన బస్టాండ్‌పై ఒత్తిడి తగ్గుతుందంటున్నారు. అయితే ఏ నిర్ణయం తీసుకున్నా ప్రజల అభిప్రాయం తీసుకున్న తర్వాతే అంటున్నారు ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్.

# రాంచరణ్ పిల్లల పేర్లు ఇవే

హైదరాబాద్, ఫిబ్రవరి 13, మెగా పవర్ స్టార్ రాంచరణ్, ఉపాసన కొణిదెల దంపతులు ఇటీవల పండంటి కవలలకు జన్మినిచ్చిన సంగతి తెలిసిందే. జనవరి 31న ఉపాసన మగ బిడ్డ, ఆడ బిడ్డలకు జన్మనివ్వడంతో మెగా ఫ్యామిలీలో ఆనందం వెల్లివెరిసింది. ఇక ఈ శుభవార్త విన్న తర్వాత అభిమానులు కూడా సంబరాలు చేసుకున్నారు. జూబ్లీహిల్స్‌లోని అపోలోహాస్పిటల్ వద్దకు వేలాది సంఖ్యలో వచ్చి రామ్ చరణ్- ఉపసాన దంపతులకు అభినందనలు, శుభాకాంక్షలు తెలిపారు. ఇటీవలే ఆస్పత్రి నుంచి డిశ్చార్జి అయిన ఉపాసన తన కవల పిల్లలను ఇంటికి తీసుకొచ్చింది. అలాగే ఇప్పుడు సంప్రదాయంగా నామకరణ మహోత్సవం కూడా నిర్వహించినట్లు తెలుస్తోంది. పండితుల సూచలు, సలహాలతో కేవలం కుటుంబ సభ్యులు, బంధువుల సమక్షంలో ఈ వేడుకను నిర్వహించినట్లు తెలుస్తోంది. ఈ నేపథ్యంలో రామ్ చరణ్- ఉపాసనల కవల పిల్లల పేర్లను ఓ ఇంటర్వ్యూలో పంచుకున్నారు. పిల్లల జాతకం, జన్మనక్షత్రాల ప్రకారం కూతురికి అన్వీరా దేవీ, కుమారుడికి శివరామ్ అని పేర్లు పెట్టినట్లు తెలుస్తుంది. అన్వీరా దేవి అంటే ధైర్యవంతురాలైన అమ్మవారు అని వస్తోంది. అలాగే చిరంజీవి అసలు పేరు లోని శివ, రామ్ చరణ్ పేరులోని రామ్ ను తీసుకుని కుమారుడికి శివ రామ్ అని నామకరణం చేశారు. ప్రస్తుతం మెగాభిమానులు ఈ పోస్టులను తెగ షేర్ చేస్తున్నారు.

# నెల్లూరు జిల్లా దగదర్తి ఎయిర్‌పోర్ట్

నెల్లూరు, ఫిబ్రవరి 13, నెల్లూరు జిల్లా దగదర్తిలో కొత్తగా ఎయిర్‌పోర్ట్ ప్లాన్ చేశారు.ఇప్పటికే భూ సేకరణ చేసిన అధికారులు.. తదుపరి కార్యాచరణకు సిద్ధమవుతున్నారు. ఈ మేరకు ఎయిర్‌పోర్ట్ అథారిటీ రంగంలోకి దిగింది. దగదర్తి విమానాశ్రయ భూముల్లో డ్రోన్ సాయంతో ఓఎల్‌ఎస్ సర్వే చేసింది. ఈ మేరకు ఈ సర్వే రిపోర్ట్ పరిశీలించిన తర్వాత పూర్తి స్థాయిలో క్లారిటీ వస్తుంది అంటున్నారు.ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కొత్త ఎయిర్‌పోర్టులపై ఫోకస్ పెట్టింది.. కేంద్రం సాయంతో ఈ పనుల్ని వేగవంతం చేసింది. తాజాగా నెల్లూరు జిల్లా దగదర్తి ఎయిర్‌పోర్ట్‌కు సంబంధించి కీలక ముందడుగు పడింది. ఎయిర్‌పోర్ట్ అథారిటీ టీమ్ విమానాశ్రయానికి సంబంధించిన భూముల్లో ఓఎల్‌ఎస్ సర్వే చేసింది.. ఈ భూముల్ని డ్రోన్ ద్వారా పరిశీలించారు. ఎయిర్‌పోర్ట్ అథారిటీ టీమ్ దగదర్తి విమానాశ్రయానికి సంబంధించి.. గతేడాది ఫిబ్రవరిలో భూముల్ని పరిశీలించింది. అయితే ఈ భూములకు సంబంధించి కొన్ని ఇబ్బందుల్ని ఆ టీమ్ గుర్తించింది. అప్పుడే ఆబ్స్టికల్ లిమిటేషన్ సర్ఫేసెస్ సర్వే (ఓఎల్‌ఎస్) చేస్తామని తెలిపింది.. ఆ తర్వాత ఓ రిపోర్ట్ ఇస్తామని చెప్పింది. ఎయిర్‌పోర్ట్ అథారిటీ నుంచి వచ్చిన ఆదేశాలతో డ్రోన్ సర్వే చేస్తున్నట్లు తెలుస్తోంది. ఈ టీమ్‌కు స్థానికంగా ఉండే అధికారులు అవసరమైన సాయం చేస్తున్నారు.ఈ ఓఎల్‌ఎస్ సర్వేలో భాగంగా విమానాశ్రయాలు, వాటి పరిసర ప్రాంతాలను పరిశీలిస్తారు. అసలు ఆ ప్రాంతం విమానాల రాకపోకలకు సురక్షితమేనా, కాదా క్లారిటీకి వస్తారు. ఈ సర్వే తర్వాత.. విమానాశ్రయం భూముల్లో గుర్తించిన అంశాలపై ఎలాంటి చర్యలు తీసుకోవాలో అధికారులు ఓ నిర్ణయం తీసుకుంటారు. గతంలో ఎయిర్‌పోర్ట్ అథారిటీ టీమ్ భూముల్ని పరిశీలించడానికి వచ్చిన సమయంలో.. ప్రధానంగా మూడు అంశాలను గుర్తించినట్లు తెలుస్తోంది.దగదర్తి విమానాశ్రయం ప్రతిపాదించిన ప్రాంతంలో పడమర వైపు కొండ ప్రాంతం ఉంది. అంతేకాదు ఉత్తరం వైపున ఉన్న చెరువుతో పాటుగా భూముల్లోని దగదర్తి–ముంగమూరు కాలువలు ఉన్నట్లు గుర్తించారు. ఈ మూడు అంశాలు అడ్డంకిగా మారుతుందని అనుమానం వ్యక్తం చేశారు. ఈ మూడు అంశాలను పరిగణలోకి తీసుకుని.. ప్రస్తుతం సర్వే చేస్తున్న ఎయిర్‌పోర్ట్ అథారిటీ టీమ్ ఈ మూడు అంశాలను గుర్తించనుంది. అనంతరం ఎయిర్ పోర్ట్ అథారిటీ అధికారులకు ఓ రిపోర్ట్ అందజేయనున్నారు.ఈ మూడు సమస్యల పరిష్కారానికి ఎలాంటి చర్యలు తీసుకోవాలో ఓ నిర్ణయానికి వస్తారు. దగదర్తి ఎయిర్‌పోర్ట్ ను ఎన్నో ఏళ్ల క్రితమే ప్రతిపాదించారు.. కానీ ఆ దిశగా అడుగులుపడలేదు. కూటమి ప్రభుత్వం రాష్ట్రవ్యాప్తంగా కొత్త ఎయిర్‌పోర్ట్‌ల కోసం కేంద్రానికి ప్రతిపాదనలు పంపింది.. దగదర్తి ఎయిర్‌పోర్ట్ కోసం కూడా ప్రయత్నాలు చేసింది. ఈ మేరకు ఆ కసరత్తు కొనసాగుతోంది.

# గగన్ యాన్ మరింత ఆలస్యం

బెంగళూరు, ఫిబ్రవరి 12, స్రో ప్రతిష్టాత్మక ప్రయోగం మరింత ఆలస్యం కాబోతోందా..? ప్రస్తుత పరిస్థితులు చూస్తుంటే.. అవుననిపిస్తుంది. వీలైనంత త్వరగా ప్రయోగాన్ని చేపట్టి సక్సెస్ కొట్టాలనుకున్న భారత అంతరిక్ష పరిశోధన సంస్థకు ఏదో ఒక అవరోధం ఎదురవుతూనే ఉంది. అవి కూడా ఊహించని అవరోధాలు.. కలలో కూడా.. శత్రు దేశాలు కూడా ఊహించని వైఫల్యాలు ఇటు ఇస్రోని కూడా షాక్ గురి చేసిన ఉదాహరణలు ఇటీవల వరుసగా జరిగాయి. అవే రాకెట్ ప్రయోగం ఫలితాలు.. అదే ఇప్పుడు ఇస్రో ప్రెస్టీజియస్ ప్రాజెక్టు అయిన గగన్‌యాన్ మరింత ఆలస్యం అవుతోంది..!!భారత అంతరిక్ష పరిశోధన సంస్థ ఇస్రో ప్రధాన లక్ష్యంగా పెట్టుకున్న ప్రయోగాల్లో గగన్ యాన్ ప్రాజెక్ట్ ఒకటి. ముందుగా 2027 లో గగన్ యాన్ ద్వారా అంతరిక్షంలోకి వ్యోమగాములను పంపేందుకు ఇస్రో ఏర్పాట్లు మొదలు పెట్టింది. భారత్ చేపట్టనున్న తొలి మానవ సహిత ప్రయోగం కావడంతో ప్రతిష్టాత్మకంగా తీసుకున్న ఇస్రో ఎక్కడా రిస్క్ లేకుండా జాగ్రత్తలు తీసుకుంటోంది. వ్యోమగాములను అంతరిక్షంలోకి పంపే ముందు అనేక దశల్లో ప్రయోగాత్మక ప్రయోగాలను చేపడుతోంది.. ఈ టెస్ట్ లాంచ్ ల ద్వారా వ్యోమగాములు క్షేమంగా తిరిగి రావడానికి ఎలాంటి సమస్యలు రాకుండా.. అలాగే అంతరిక్షంలో వాతావరణ పరిస్థితులు ప్రతికూలంగా లేకుండా ఉండాలంటే ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలో తెలిసేలా ఈ ప్రయోగాలు దోహదం చేస్తాయి. అసలు ప్రయోగం కంటే ముందు ఇలాంటి టెస్ట్ లాంచ్ లు 50 కి పైగా చేపట్టాల్సి ఉంటాయని ఇస్రో ముందే తెలిపింది.అయితే ఇప్పటికే పలు కీలక టెస్ట్ లాంచ్ లను ఇస్రో ఇప్పటికే పూర్తి చేసింది. కానీ ఇంకా కీలక దశలకు స్పందించిన ప్రయోగాలు ఫిబ్రవరి నుంచి పదికి పైగా ప్రయోగాత్మక ప్రయోగాలు చేపట్టాల్సి ఉందని ఇస్రో వర్గాలు అంటున్నాయి. కానీ అందుకు అనేక అవరోధాలు ఎదురవుతున్నాయి.

ప్లానింగ్ ప్రకారం ఇస్రో చేపట్టాల్సిన ప్రయోగాలు వైఫల్యం కావడమే.. ఇస్రో జర్నీలో కీలకమైన అత్యంత నమ్మకమైన రాకెట్ గా పేరొందిన రాకెట్స్ వరుస అపజయాలు.. అవును యోగం చేపడుతుంది అంటే మనకంటే ఎక్కువగా పొరుగు దేశాలే వాటి విజయాన్ని నమ్ముతుంటాయి. అంతగా ఇస్రోకి కలిసొచ్చిన రాకెట్ విఫలం కావడం ఆర్థికంగా జరిగిన నష్టం కంటే సమయం వృథా అవడమే ఇపుడు ఇబ్బందిగా మారింది.ఇటీవల ఇస్రో చేపట్టి విఫలమైన ద్వారా అంతరిక్షంలోకి పంపిన ఇతర దేశాలకు చెందిన 15 ఉపగ్రహాలు వృథా అయ్యాయి. అంటే కమర్షియల్ గా భారత్ పై పెట్టుకున్న నమ్మకాలపై ప్రభావం పడింది. ఖూఒఎ–అ62 ప్రయోగ వైఫల్యం కావడంతో ఫిబ్రవరి నెలలో జరగాల్సిన గగన్ యాన్ మరో టెస్ట్ లాంచ్ ఆలస్యం అవుతోంది. ఇక కమర్షియల్ గా భారత్ కుదుర్చుకున్న ఒప్పందాల్లో భాగంగా సమయానికి చేపట్టాల్సిన ప్రయోగాలకు ప్రాధాన్యతనివాల్సి ఉంది. దీంతో గగన్ యాన్ ప్రాజెక్టు అనుకున్న సమయానికి జరుగుతుందా లేదా అన్నది ఇప్పుడు పెద్ద అనుమానంగా మారింది.గగన్‌యాన్ ప్రయోగం భారతదేశపు మొట్టమొదటి మానవ అంతరిక్ష ప్రయాణ కార్యక్రమం. ఇందులో ముగ్గురు వ్యోమగాములను కూడా భూమి దిగువ కక్ష్యకు (శ్రీనీలి ఎర్త్ ఆర్బిట్) తీసుకువెళుతుంది. వ్యోమగాముల సిబ్బందితో కూడిన ఈ మిషన్ అంతరిక్షంలో దాదాపు మూడు రోజులు ఉంటుంది. గగన్‌యాన్ అని పిలువబడే సిబ్బంది లేని ఫ్లైట్ ఇది మొదట అన్ని వ్యవస్థలను పరీక్షిస్తుంది.

ఇందులో ప్రయోగాత్మకంగా ప్రయాణీకుడిగా వ్యోమమిత్ర అనే హ్యూమనాయిడ్ రోబోట్ కూడా ఇందులో అమర్చి పెట్టనున్నారు. సమయానికి గగన్‌యాన్ పూర్తి కావాలంటే ముందుగా చేపట్టాల్సిన టెస్ట్ లాంచ్ లు పూర్తి కావాల్సి ఉంది. ఇవన్నీ దాటుకుని ఇస్రో అనుకున్న సమయానికి ప్రతిష్టాత్మకంగా తీసుకున్న గగన్‌యాన్ పూర్తి చేస్తుందా అన్నది చూడాల్సి ఉంది..!

# రూపురేఖలు మారుతున్న స్మార్ట్ సిటీ

కరీంనగర్, ఫిబ్రవరి 13, తెలంగాణలో హైదరాబాద్ తర్వాత అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న నగరాల్లో కరీంనగర్ ఒకటి. స్మార్ట్ సిటీప్రాజెక్టుల కింద చేపట్టిన అభివృద్ధి పనులు నగర రూపురేఖలను మార్చేశాయి. మెరుగైన రహదారులు, ఆధునిక డ్రైనేజీ వ్యవస్థ, ఇండోర్ స్టేడియం వంటి మౌలిక సదుపాయాలు పెరగడంతో, నగర శివారు ప్రాంతాలైన రేకుర్తి, తీగలగుట్టపల్లి , అల్గనూర్ వైపు రియల్ ఎస్టేట్ వ్యాపారం భారీగా పుంజుకుంది. ఇక్కడ ప్రస్తుతం చదరపు అడుగు ధర సగటున రూ. 7,000 నుండి రూ. 8,000 వరకు పలుకుతోంది.ఈ వృద్ధికి ప్రధాన కారణం ప్రతిష్టాత్మకమైన మానేరు రివర్ ఫ్రంట్ ప్రాజెక్ట్. మానేరు నది తీరాన్ని పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దే పనులు తుది దశకు చేరుకున్నాయి. దీనికి అనుబంధంగా నిర్మించిన కేబుల్ బ్రిడ్జి ,ఐటీ టవర్ బ్రాండ్ ఇమేజ్‌ను పెంచాయి. ఈ ప్రాంతం చుట్టూ ఉన్న భూములకు డిమాండ్ పెరగడమే కాకుండా, కమర్షియల్ వెంచర్లకు, లగ్జరీ అపార్ట్‌మెంట్‌లకు ఇది కేరాఫ్ అడ్రస్‌గా మారుతోంది.కరీంనగర్ ఇప్పుడు కేవలం నివాస ప్రాంతంగానే కాకుండా, విద్య , వైద్య హబ్‌గా కూడా ఎదుగుతోంది. కొత్తగా అందుబాటులోకి వచ్చిన మెడికల్ కాలేజీలు, మల్టీ–స్పెషాలిటీ ఆసుపత్రులు మరియు శాతవాహన అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీ ఆధ్వర్యంలో జరుగుతున్న ప్లాన్డ్ డెవలప్‌మెంట్ వల్ల పెట్టుబడిదారులు ఇక్కడ స్థిరాస్తులు కొనడానికి ఆసక్తి చూపుతున్నారు. ముఖ్యంగా కొత్తగా ప్రతిపాదించిన మాస్టర్ ప్లాన్ 2031 అమలులోకి వస్తే, నగరం చుట్టూ రింగ్ రోడ్డు కనెక్టివిటీ పెరిగి రియల్ ఎస్టేట్ విలువలు మరో 20 నుండి 30 శాతం పెరిగే అవకాశం ఉందని మార్కెట్ విశ్లేషకులు అంచనా వేస్తున్నారు.

## ఎలుగబంటి బీభత్సం

అదిలాబాద్, ఫిబ్రవరి 13, ఆదిలాబాద్ జిల్లా బోథ్ మండల సరిహద్దుల్లో ఎలుగుబంటి సృష్టించిన బీభత్సం స్థానిక ప్రజలను భయాందోళనలకు గురిచేస్తోంది. మహారాష్ట్రలోని కిన్వట్ తాలూకా దయాల్ ధన్నూర్ గ్రామ శివారులో పొలం పనుల్లో ఉన్న ఎనిమిది మందిపై ఒక ఎలుగుబంటి ఒక్కసారిగా విరుచుకుపడింది. ఈ భీకర దాడిలో ఒకరు అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోగా, మరొకరి పరిస్థితి అత్యంత విషమంగా ఉంది. మిగిలిన ఆరుగురు తీవ్ర గాయాలతో ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. ఈ ఘటన తెలంగాణ సరిహద్దుకు కేవలం ఒక కిలోమీటర్ దూరంలోనే జరగడంతో అటవీ శాఖ యంత్రాంగం తక్షణమే రంగంలోకి దిగిందిఎనిమిది మందిపై దాడి చేసి తీవ్ర ఆగ్రహంతో ఉన్న ఆ ఎలుగుబంటి, ఇప్పుడు తెలంగాణ భూభాగంలోకి ప్రవేశించినట్లు అటవీ అధికారులకు సమాచారం అందింది. దీంతో ఆదిలాబాద్ జిల్లా అటవీ శాఖాధికారి ప్రశాంత్ బాజీరావ్ పాటిల్ సరిహద్దు గ్రామాల్లో హై అలెర్ట్ ప్రకటించారు. ముఖ్యంగా బోథ్ మండలంలోని నిగిని, మర్లపెల్లి అటవీ ప్రాంతాల్లో ఎలుగుబంటి సంచరించే అవకాశం ఉన్నందున, ఆ పరిసర గ్రామాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని హెచ్చరికలు జారీ చేశారు.అటవీ ప్రాంతానికి ఆనుకుని ఉన్న నిగిని గ్రామం నుండి మహారాష్ట్రలోని శివిని పట్టణానికి వెళ్లే రహదారిపై ప్రయాణాలను అధికారులు తాత్కాలికంగా నిలిపివేశారు. ముఖ్యంగా ద్విచక్ర వాహనాలపై ఈ మార్గంలో ఎవరూ వెళ్లవద్దని సూచించారు. అలాగే, పశువుల కాపరులు తమ పశువులను మేపడానికి అడవిలోకి తీసుకెళ్లవద్దని, రైతులు వ్యవసాయ పనుల నిమిత్తం ఒంటరిగా అటవీ శివారు ప్రాంతాలకు వెళ్లవద్దని ఖరాకండిగా చెప్పారు. మనుషులపై దాడి చేసి రక్తరుచి మరిగిన ఎలుగుబంటి ఎదురుపడితే ప్రాణాపాయం పొంచి ఉంటుందని అధికారులు హెచ్చరిస్తున్నారు.ప్రస్తుతం అటవీ శాఖ సిబ్బంది సరిహద్దు ప్రాంతాల్లో నిరంతరం పహారా కాస్తున్నారు. ఎలుగుబంటి కదలికలను కనిపెట్టేందుకు ప్రత్యేక బృందాలను రంగంలోకి దించారు. సమీప గ్రామాల ప్రజలు రాత్రి సమయాల్లో ఇళ్ల నుండి బయటకు రావద్దని, ఏవైనా అసాధారణ శబ్దాలు లేదా కదలికలు గమనిస్తే వెంటనే అధికారులకు సమాచారం అందించాలని కోరారు. మృగం పట్టుబడే వరకు ప్రజలు గుంపులుగా ఉండాలని, స్వీయ రక్షణ చర్యలు పాటించాలని డి.ఎఫ్.ఓ ప్రశాంత్ బాజీరావ్ పాటిల్ విజ్ఞప్తి చేశారు.

## ఘోర రోడ్డు ప్రమాదంలో డ్రైవర్ అక్కడికక్కడే మృతి

వరంగల్ పరకాలలో ఘోర రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. మాందారిపేట గోవిందపూర్ గుట్టల వద్ద మలుపు వద్ద టిప్పర్ బోల్తాపడటంతో డ్రైవర్ దేవేందర్ అక్కడికక్కడే మృతిచెందాడు. టిప్పర్ కి ఎవరు అడ్డురాలేదని, డ్రైవర్ తప్పిదం వల్లే ఈ ఘటన జరిగినట్లు స్థానికులు తెలిపారు. ప్రమాదానికి గల పూర్తి వివరాలు ఇంకా తెలియాల్సి ఉంది.

# ఏఐ వినియోగంపై కేంద్రం ఆంక్షలు

బెంగళూరు, ఫిబ్రవరి 12, కృత్రిమ మేధ ఆధారంగా రూపొందించిన కంటెంట్‌కు సంబంధించి కేంద్రం కీలక ప్రకటన చేసింది. ఏఐ జనరేటెడ్ కంటెంట్‌ను ప్రచురించేటప్పుడు సోషల్ మీడియా వేదికలు తప్పనిసరిగా లేబుల్ (వాటర్ మార్క్) వేయాలని ఆదేశించింది. ఏఐ కంటెంట్‌ను అందరూ సులువుగా గుర్తించేలా ఆ లేబుల్ ఉండాలని స్పష్టం చేసింది. ఒకసారి మార్క్ చేసి కంటెంట్, మెటా డేటాను తొలగించడం లేదా దానిని కనిపించకుండా చేయడానికి అవకాశం ఉండరాదదని తెలిపింది. చట్టవిరుద్ధమైన, అభ్యంతకరమైన, మోసపూరిత కంటెంట్‌ను నిరోధించేందుకు ఆటోమేటెడ్ టూల్స్‌ను అందుబాటులోకి తీసుకురావాలని సోషల్ మీడియా వేదికలకు సూచించింది. ఏఐ కంటెంట్‌ను దుర్వినియోగం చేస్తే జరిమానాలు, శిక్షల గురించి యూజర్లకు అవగాహన కల్పించాలని పేర్కొంది. ఇందుకోసం ప్రతి 3 నెలలకు ఒకసారి హెచ్చరికల సందేశాలు పంపించాలని తేల్చిచెప్పింది.తమ వేదికల్లో ఏఐ క్రియేషన్ లేదా డీప్‌ఫేక్ కంటెంట్‌ను తొలగించేందుకు కూడా సోషల్ మీడియ ప్లాట్‌మ్‌లకు గడువు విధించింది. ప్రభుత్వం లేదా న్యాయస్థానాలు ఆదేశాలు జారీ చేసినప్పుడు వాటిని మూడు గంటల్లోపే తొలగించేలా చర్యలు తీసుకోవాలని సూచించింది. ప్రస్తుతం సామాజిక మాధ్యమాల్లో ఏఐ క్రియేటెడ్ కంటెంట్ వాడకం విపరీతంగా పెరిగిపోతోంది. ఏది అసలు? ఏది ఏఐ? అనేది గుర్తుపట్టలేనంతంగా ఉంటోంది. అందుకే ఏఐ కంటెంట్‌ను గుర్తించేలా వాటర్ మార్క్ పెట్టాలని సోషల్ మీడియా సంస్థలకు కేంద్రం ఆదేశించింది.ఎలక్ట్రానిక్స్ అండ్ ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ మంత్రిత్వ శాఖ గత నెలలో ఐటీ (ఇంటర్మీడియరీ మార్గదర్శకాలు,డిజిటల్ మీడియా ఎథిక్స్ కోడ్) చట్టం నియమాలు 2021 కు ప్రతిపాదించిన ముసాయిదా సవరణలు, ఆన్‌లైన్‌లో ఎఐ ఆధారిత డీప్‌ఫేక్‌లు వ్యాప్తిపై పెరుగుతున్న ఆందోళనల మధ్య తాజా ఆదేశాలు వెలువడ్డాయి. క్రియేషన్ లేదా సవరించిన కంటెంట్‌ను పోస్ట్ చేసేటప్పుడు యూజర్లు దానిని వెల్లడించడం తప్పనిసరని ముసాయిదా నియమాలు చెబుతున్నాయి.

అటువంటి ప్రకటనలను ధ్రువీకరించడానికి సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్‌లను సాంకేతికతను వినియోగించాలని సూచిస్తున్నాయి. సోషల్ మీడియా ప్లాట్‌ఫారమ్‌లు ఇప్పటికే వినియోగదారులకు నిర్దిష్ట కంటెంట్‌ను ఏఐను ఉపయోగించి రూపొందించిన లేదా సవరించిన దానిని లేబుల్ చేయడానికి అనుమతించే మార్గదర్శకాలను విడుదల చేసింది.

# సృష్టి సరోగసి కేసులో డాక్టర్ నమ్రత అరెస్టు



హైదరా బాద్ సృష్టి సరోగసి కేసులో డాక్టర్ నమ్రతతో పాటు ఆమె కొడుకును ఈడీ అధికారులు అరెస్ట్ చేసారు. గిరిజనుల వద్ద నుంచి బిడ్డలను కోనుగోలు చేసి సరోగసి ద్వారా పుట్టినట్లు నమ్మించి కోట్ల రూపాయలు మోసం చేసినట్లు ఆరోపణ. సృష్టి ఫెర్టిలిటీ సెంటర్పై దాడుల్లో 30 కోట్ల అక్రమ ఆస్తులున్నట్లు గుర్తించారు. ఎనిమిది బ్యాంక్ ఖాతాలు సీజ్ చేసారు. మనీ లాండరింగ్ యాంగిల్లో ఈడీ దర్యాప్తు చేస్తోంది. సరోగసీ ముసుగులో చైల్డ్ ట్రాఫికింగ్ కూడా చేశారా అనే కోణంలో దర్యాప్తు చేస్తున్నారు.

# గ్రేటర్ అప్పులు ఎవరు తీరుస్తారు...

హైదరాబాద్, ఫిబ్రవరి 13, గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ ముఖచిత్రం మారిపోయింది. సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్..మల్కాజ్‌గిరి మున్సిపల్ కార్పొరేషన్.. గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ గా విభజించింది ప్రభుత్వం. అయితే మున్సిపాలిటీలు, కార్పొరేషన్ల విలీనం..తర్వాత వార్డుల విభజన..కొత్త కార్పొరేషన్ల ఏర్పాటుపై తీవ్ర అభ్యంతరాలు వ్యక్తం అవుతూనే ఉన్నాయి. ఓ వైపు సికింద్రాబాద్ పేరే లేకుండా చేశారని లష్కర్ ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.జంట నగరాల్లో ఎంతో పేరు ప్రతిష్టలు ఉన్న సికింద్రాబాద్ ప్రాంతాన్ని మల్కాజ్‌గిరిలో సగం..హైదరాబాద్ కార్పొరేషన్‌లో సగం కలిపేసి..సికింద్రాబాద్‌కు ప్రత్యేక గుర్తింపు లేకుండా చేశారని ప్రధాన ప్రతిపక్షం బీఆర్ఎస్ ఆందోళన వ్యక్తం చేస్తోంది. తాము అధికారంలోకి వచ్చాక సికింద్రాబాద్‌ను జిల్లా చేస్తామంటూ ప్రకటించింది. ఇక జనగణన నోటిఫికేషన్ రిలీజ్ అయ్యాక..గ్రేటర్‌లో వార్డుల విభజన, కార్పొరేషన్ల ఏర్పాటు చేశారని ఇది పూర్తిగా చట్ట విరుద్దమని బీజేపీ అభ్యంతరం వ్యక్తం చేస్తోంది.పైగా కొత్త కార్పొరేషన్ల ఏర్పాటులో..కోర్ హైదరాబాద్ రీజియన్‌లో ఎంఐఎం బలం పెరిగేలా కుట్రకు తెరలేపారని కమలనాథులు మండిపడుతున్నారు. రాజకీయ అభ్యంతరాలు ఇలా ఉండగా..ప్రభుత్వం మాత్రం అడ్మినిస్ట్రేషన్ పరంగా తన పని తాను చేసుకుపోతోంది. మూడు కార్పొరేషన్లకు కలిపి ఒకే స్పెషల్ ఆఫీసర్‌ను వేసింది సర్కార్. పైగా కొత్తగా సర్కార్ తీసుకొచ్చిన కొన్ని మార్పులు కార్పొరేషన్ల అధికారాలనే కాదు..ఆర్థిన వనరులను కూడా తగ్గించి పూర్తిగా ప్రభుత్వంపైనే డిపెండ్ అయ్యే పరిస్థితిని తీసుకొస్తుందన్న డౌట్స్ వ్యక్తం అవుతున్నాయి. పరిధిలో ఉన్న శేరిలింగంపల్లి, కూకట్‌పల్లి, ఎల్బీనగర్, ఉప్పల్ జోన్ల నుంచి గతంలో బల్దియాకు భారీ ఆస్తి పన్ను, టౌన్ ప్లానింగ్ నిర్మాణ ఫీజులతో ఆదాయం వచ్చేది. ఇప్పుడా మూడు జోన్లను వేర్వేరు కార్పొరేషన్లలో కలిపేశారు. ఇక ప్రస్తుతం ఉన్న పరిధిలో సికింద్రాబాద్, ఖైరతాబాద్, గోల్కొండ, చార్మినార్ జోన్ల పరిధిలో నిర్మాణానికి అవకాశం ఉండే భూములు చాలా తక్కువగా ఉన్నాయి. దీంతో విభజిత ప్రాంతం నుంచి వచ్చే ఆదాయం చాలా తక్కువగా ఉంటుందనేది అంచనాలు వ్యక్తం అవుతున్నాయి. ఇన్ కమ్ తగ్గి..మెయింటెనెన్స్ ఖర్చులు మాత్రం భారంగా మారే అవకాశం ఉందంటున్నారు పలువురు అధికారులుఇక మూడు కార్పొరేషన్లు ఏర్పాటు చేసి..నిర్మాణ అనుమతుల విషయంలో భారీ మార్పులు తీసుకొచ్చింది ప్రభుత్వం. 10 ఫ్లోర్ల వరకు మాత్రమే అనుమతులు అధికారం కార్పొరేషన్ అధికారులకు ఇచ్చింది. 10 ఫ్లోర్ల కంటే ఎక్కువ ఉండే అన్ని నిర్మాణాలకు ద్వారా పర్మిషన్లు ఇవ్వాలని డిసైడ్ చేసింది ప్రభుత్వం. గ్రేటర్ చుట్టూ జరగబోయే పెద్ద పెద్ద నిర్మాణాలకు సంబంధించిన ఫీజులు..నిర్మాణ అనుమతుల ఫీజులు మొత్తంఖజానాకు చేరే అవకాశం ఉందంటున్నారు.ఇప్పటికే రిజిస్ట్రేషన్ల సందర్భం కార్పొరేషన్లకు రావాల్సిన నొటేషన్ ఫీజు మొత్తం రాష్ట్ర ప్రభుత్వ ఖజానాలో జమ అవుతుంది. ఇలా మూడు కార్పొరేషన్లకు వచ్చే నిర్మాణ అనుమతుల ఫీజు భారీగా తగ్గిపోయే పరిస్థితులు కనబడుతున్నాయి. దాంతో ఆర్థిక వనరులు తగ్గనున్నాయి. నిర్మాణ అనుమతుల విషయంలో సూపర్ పవర్‌గా మారే అవకాశం కనిపిస్తుంది. ఇక హైడ్రాకు ఇప్పటికే ఫైర్ సేఫ్టీ, మాన్ సూన్ ఎమర్జెన్సీ టీముల నిర్వహణ బాధ్యతలు అప్పగించింది సర్కార్.ఇలా కార్పొరేషన్ అధికారులు చేయాల్సిన పనులన్నీ హైడ్రాకు, వెళ్లిపోయాయన్న చర్చ ఉంది. ఇక మూడు కార్పొరేషన్లకు కలిపి జయష్ రంజన్‌ను స్పెషల్ ఆఫీసర్‌గా నియమించడంతో..కార్పొరేషన్లు ఏం పని చేయాలన్నా రాష్ట్ర ప్రభుత్వ నిర్ణయమే ఫైనల్ కానుంది. ఇలా ఒకవైపు స్పెషల్ ఆఫీసర్..ఇంకోవైపు.మరోవైపు హైడ్రా..మధ్యలో కార్పొరేషన్లు అన్నట్లు మారిపోనుంది పరిస్థితి2016 నుంచి 7వేల కోట్లకు పైగా అప్పులు చేసింది . ప్రస్తుతం 4860 కోట్ల రూపాయల అప్పులు ఉన్నాయి. వీటిని మూడు కార్పొరేషన్లకు ఎలా పంచుతారన్నది క్లారిటీ రాలేదు. ఒకవైపు ఆదాయం తగ్గిపోవడం, మరొక వైపు కార్పొరేషన్ పవర్స్‌పై రాష్ట్ర ప్రభుత్వం, హెచ్ఎండీఏ, హైడ్రా పట్టు సాధిస్తుండడంతో..మూడు కార్పొరేషన్లు ఎలా ముందుకు వెళ్తాయనేది హాట్ టాపిక్ అయ్యింది. కేవలం నిర్వహణ పనులు మాత్రమే ఈ కార్పొరేషన్లు చేపట్టే అవకాశం ఉంది.ఇక కార్పొరేషన్ల ముందున్న అతి పెద్ద సమస్య ఉద్యోగుల కొరత. కోర్ నే సిబ్బంది, అధికారుల కొరత తీవ్రంగా ఉండేది. ఉన్నవారిలోనే మూడు కార్పొరేషన్లకు చాలామందిని బదిలీ చేశారు. దాంతో లో ఉన్న సిబ్బంది తగ్గిపోగా..మల్కాజ్‌గిరి, సైబరాబాద్ కార్పొరేషన్లలో కూడా సరైన సిబ్బంది లేరు. ఇలా ముందు చూపులేకుండా..వ్యవస్థలను సెట్‌రైట్ చేయకుండా..ఆగ మేఘాలపై మూడు కార్పొరేషన్లు చేయడంతో వివాదాలు, సమస్యలు తలెత్తాయన్న టాక్ వినిపిస్తోంది.మున్సిపాలిటీలు, కార్పొరేషన్ల విలీనం అయినప్పటి నుంచి శివారు ప్రాంతాలతో పాటు లో కూడా పాలన పడకేసిన పరిస్థితి. వార్డులు, జోన్లు, సర్కిల్స్ అవిభజన అధికారుల కేటాయింపునకే టైమ్ సరిపోయింది. ఇప్పటికీ బర్త్ అండ్ డెత్ సర్టిఫికెట్ల జారీలో క్లారిటీ రాక దరఖాస్తులు పెండింగ్ ఉండిపోతున్నాయి. నిర్మాణ అనుమతుల విషయంలోనూ..నొటేషన్ల విషయంలోనూ సాగదీత కంటిన్యూ అవుతోంది. దీంతో గ్రేటర్‌లో విలీనం, విభజన, కొత్త కార్పొరేషన్ల ఏర్పాటుతో లాభం కంటే నష్టమే ఎక్కువ ఉందన్న అభిప్రాయాలు వ్యక్తం అవుతున్నాయి. ఫైనల్‌గా సర్కార్ ఎలాంటి నిర్ణయం తీసుకుంటుందో వేచి చూడాలి.

# మున్సిపల్ ఓట్ల లెక్కింపు ప్రారంభం

హైదరాబాద్ రాష్ట్రవ్యాప్తంగా మునిసిపల్ ఎన్నికల ఓట్ల లెక్కింపు శుక్రవారం ఉదయం ప్రారంభం అయింది. రాష్ట్రంలో 7 కార్పొరేషన్లు,116 మున్సిపాలిటీ లలో ఎన్నికలు జరిగాయి. రాష్ట్ర వ్యాప్తంగా మొత్తం 123 కేంద్రాల్లో ఓట్లు లెక్కిస్తున్నారు..మధ్యాహ్నం వరకు మున్సిపాలిటీల ఫలితాలు సాయంత్రం లోగ కార్పొరేషన్ల ఫలితాలు వెల్లడి కానున్నాయి. ముందుగా పోస్టల్ బ్యాలెట్ ఓట్లను లెక్కించాక సాధారణ బ్యాలెట్ పేపర్ల కౌంటింగ్ ప్రారంభం కానుంది.

# కమ్యూనిస్టులకు కాంగ్రెస్ కు ఎక్కడ చెడింది,...

ఖమ్మం ఫిబ్రవరి 13, తెలంగాణ పాలిటిక్స్‌లో ఊహించని ట్విస్టులు తెరమీదకు వస్తున్నాయి. గత అసెంబ్లీ ఎన్నికల్లో సీపీఐతో పొత్తు, తెలంగాణ జన సమితి మద్దతులతో..కాంగ్రెస్ లబ్ది పొందగలిగింది. అధికారంలోకి రావడంతో ఆ రెండు పార్టీల బంధాన్ని అలాగే కంటిన్యూ చేయాలని భావించింది కాంగ్రెస్ పార్టీ. ముందస్తుగా ఆ పార్టీలతో చేసుకున్న ఒప్పందం ప్రకారం హామీలను అమలు చేయాలనుకుంది.సీపీఐకి ఎమ్మెల్యే కోట ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఒక సీటును కేటాయించింది. తెలంగాణ జన సమితి అధ్యక్షుడు కోదండరామ్ కూడా గవర్నర్ కోటాలో ఎమ్మెల్సీ గా నామినేట్ చేసింది. ఇక నామినేటెడ్ పదవుల విషయంలో కూడా..పదవులు ఇచ్చి బంధాలను కంటిన్యూ చేసుకోవాలని అధికార కాంగ్రెస్ నిర్ణయించింది. ఈ బంధం నిన్న మొన్నటి వరకు అంతా బాగానే ఉన్నా..మున్సిపల్ ఎన్నికల సందర్భంగా తూట్లు పడ్డాయి. మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్, సీపీఐ ఎవరికి వారే పోటీ చేశారు.సీపీఐ ఎమ్మెల్యే ప్రాతినిధ్యం వహిస్తున్న ఏకైక నియోజకవర్గం కొత్తగూడెం. కూనంనేని సాంబశివరావు ఎమ్మెల్యే మాత్రమే కాదు.. సిపిఐ పార్టీ రాష్ట్ర కార్యదర్శి కూడా. అలాంటి వ్యక్తి ప్రాతినిధ్యం వహిస్తున్న కొత్తగూడెంలోనే మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్కు సీపీఐకి పొత్తు కుదరలేదు. దీంతో రాష్ట్రంలోని మిగతా చోట్ల కూడా కాంగ్రెస్తో పొత్తుకు బీటలు వారిందనే టాక్వినిపిస్తోంది.మున్సిపల్ ఎన్నికల సైరన్ మోగిన మొదట్లో.. రెండు పార్టీలు కలిసే పని చేయాలని భావించాయి. పీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ కూడా సీపీఐతో కలిసే పనిచేస్తాయంటూ పలుసార్లు స్టేట్మెంట్లు ఇచ్చారు. కానీ కొత్తగూడెం పొత్తు విషయంలో రెండు పార్టీలు పంతం పట్టాయి.కొత్తగూడెంలో తమ ఎమ్మెల్యే ఉండటంతో మున్సిపల్ టికెట్లలో తమకు అధిక ప్రాధాన్యత ఇవ్వాలని సీపీఐ పట్టుబట్టింది. కానీ ఇక్కడ కాంగ్రెస్ ససేమిరా అంటూ మొండికేసింది. మెజారిటీ సీట్లు తమకే కావాలని కాంగ్రెస్ పట్టుపట్టింది. దీంతో ఆఖరి వరకు వేచి చూసిన సీపీఐ..ఒంటరి పోరుకు మొగ్గు చూపింది. దీంతో కొత్తగూడెం ఎఫెక్ట్..రాష్ట్రంలోని మిగతా నియోజకవర్గాలపై కూడా పడింది. చాలా మున్సిపాలిటీల్లో సీపీఐ, కాంగ్రెస్ ఎవరికి వారే పోటీ చేశారు. కొన్ని చోట్ల సీపీఐ నేతలు బీఆర్ఎస్ తోనూ జట్టు కట్టారు.కొత్తగూడెంలో కాంగ్రెస్, సీపీఐ మధ్య గ్యాప్ రావడానికి ఓ కీలక మంత్రే కారణమని..రెండు పార్టీల్లో చర్చ జరుగుతోంది. కొత్తగూడెం విషయంలో మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మొదటి నుంచి కూడా స్పెషల్ ఇంట్రెస్ట్ చూపిస్తున్నారు. మొన్నటి ఎన్నికల్లో కొత్తగూడెం నుంచే పోటీ చేయాలని ఆయన భావించారు. కానీ పొత్తు కుదరడంతో..కొత్తగూడెం సీటును సీపీఐకి ఇచ్చి..తాను పాలేరుకు షిఫ్ట్ కావాల్సి వచ్చింది. కానీ వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో కచ్చితంగా కొత్తగూడెం నుంచే పోటీ చేయాలనే ఆలోచనలో పొంగులేటి ఉన్నారట.కొత్తగూడెం మున్సిపల్ ఎన్నికల్లో సీపీఐని కాదని..ఒంటరి పోరాటానికి మొగ్గు చూపేలా స్కెచ్ వేశారట. ఇప్పుడు సీపీఐ రాష్ట్ర నాయకత్వం మంత్రి పొంగులేటి తీరుపై గుర్రుగా ఉందట. పొంగులేటి తీరు వల్లే రెండు పార్టీల మధ్య పొత్తుకు బీటలు వారాయని రగిలిపోతున్నారట. కాంగ్రెస్, సీపీఐ మధ్య భవిష్యత్‌తో అయినా పొత్తు ఉంటుందా.? ఇప్పుడు వచ్చిన గ్యాప్ కంటిన్యూ అవుతుందా అనేది ఎన్నికల ఫలితాలను బట్టే తేలే అవకాశం ఉంది.

# మేడారం కలెక్షన్లు 14 కోట్లే...

వరంగల్, ఫిబ్రవరి 13, మేడారం హుండీల లెక్కింపు ప్రక్రియ పూర్తి అయింది. వారం రోజుల పాటు మొత్తం 500 మంది సిబ్బంది 828 హుండీలను లెక్కించారు. అయితే ప్రభుత్వం అంచనా వేసిన ఆదాయం మాత్రం రాకపోవడం గమనార్హం. ఈసారి మేడారంలో దాదాపు 300 అదనపు హుండీలు ఏర్పాటు చేసి.. రూ.40 కోట్ల ఆదాయం వస్తుందని అధికారులు భావించగా.. అందులో సగం కూడా రాలేదని వెల్లడించారు. ఇక వచ్చిన ఆదాయంలో 33 శాతం మేడారం పూజారులకు అందించాల్సి ఉంటుంది.ఆసియాలోనే అతిపెద్ద గిరిజన జాతరగా భావించే.. మేడారం సమ్మక్క సారలమ్మ జాతర అంగరంగ వైభవంగా పూర్తి అయిన సంగతి తెలిసిందే. దాదాపు రెండున్నర కోట్ల మంది భక్తులు రాష్ట్రం నలుమూలల నుంచే కాకుండా.. ఇతర రాష్ట్రాల నుంచి కూడా మేడారం చేరుకుని సమ్మక్క సారలమ్మలకు మొక్కులు చెల్లించుకున్నారు. బియ్యం పోసి, బంగారం (బెల్లం) సమర్పించి.. కోరికలు కోరుకున్నారు. ఈ నేపథ్యంలోనే మహా జాతర పూర్తి కావడంతో.. మేడారంలో ఏర్పాటు చేసిన హుండీలను అధికారులు లెక్కించారు. హనుమకొండలోని టీటీడీ కళ్యాణ మండపానికి అన్ని హుండీలను తరలించిన అధికారులు లెక్కింపు పూర్తి చేశారు. ఇక మేడారం హుండీల్లో వచ్చిన ఆదాయంలో 33 శాతం అక్కడ పూజలు అందించిన పూజారులకు ఇవ్వాల్సి ఉంటుంది. మిగిలిన ఆదాయం రాష్ట్ర ప్రభుత్వానికి చేరనుంది.ఈనెల 5వ తేదీన ప్రారంభమైన మేడారం హుండీల లెక్కింపు ప్రక్రియ వారం రోజుల పాటు కొనసాగి బుధవారం ముగిసింది. రాష్ట్ర దేవాదాయ శాఖ అధికారుల పర్యవేక్షణలో దేవాదాయ శాఖ సిబ్బంది, వాలంటీర్లు కలిసి మొత్తం 500 మంది ఈ హుండీల్లోని సొమ్మును లెక్కించారు. మొత్తం 828 హుండీలను లెక్కించిన అధికారులు.. రూ.13,25,83,269 ఆదాయం వచ్చినట్లు వెల్లడించారు. హుండీల లెక్కింపును పటిష్ఠ బందోబస్తు, సీసీటీవీ కెమెరాల పర్యవేక్షణలో లెక్కించారు. మేడారం హుండీల్లో పలు దేశాలకు చెందిన కరెన్సీ, రద్దు చేసిన నోట్లు, బంగారం, వెండి, గిల్టు నగలు కూడా ఉన్నాయని అధికారులు స్పష్టం చేశారు.2 ఏళ్ల క్రితం 2024 మహా జాతరలో ఏర్పాటు చేసిన హుండీల్లో రూ.13,25,22,511 ఆదాయం వచ్చింది. ఈ ఏడాది కూడా దాదాపు అంతే మొత్తం రావడం విశేషం. 2024 జాతరలో మొత్తంగా 540 హుండీలను ఏర్పాటు చేయగా.. ఈసారి భారీగా పెంచారు. ఈసారి అదనంగా 288 హుండీలు జోడించిన అధికారులు ఏకంగా 828 హుండీలను మేడారంలో ఏర్పాటు చేసినట్లు తెలిపారు. అయినప్పటికీ గతంలో వచ్చినంతే ఆదాయం ఇప్పుడు రావడం గమనార్హం. ఈ నేపథ్యంలోనే మేడారం జాతరకు ఈసారి హుండీ ఆదాయం తగ్గినట్లు అధికారులు ప్రకటించారు. మరోవైపు.. ఈ హుండీ లెక్కింపులో భాగంగా వచ్చిన బియ్యాన్ని తూకం వేసి.. టెండర్ల ద్వారా విక్రయించనున్నారు.సమ్మక్క, సారలమ్మ గద్దెల వద్ద 588 హుండీలు ఏర్పాటు చేయగా.. పగిడిద్దరాజు, గోవిందరాజుల గద్దెలకు సమీపంలో మరో 152 హుండీలను అధికారులు ఉంచారు. వడి బియ్యం కోసం.. తిరుగు వారం కోసం మరికొన్ని సహా మొత్తంగా 828 హుండీలను ఈసారి మేడారం జాతరలో ఏర్పాటు చేశారు. గత కొన్నేళ్లలో మేడారం హుండీ ఆదాయాన్ని పరిశీలిస్తే క్రమంగా పెరుగుతూ వస్తోంది. 2018 మహా జాతరలో మేడారం హుండీ ఆదాయం రూ.8.14 కోట్లు రాగా.. 2020లో అది రూ.9.87 కోట్లకు పెరిగింది.ఆ తర్వాత 2022లో రూ.12.45 కోట్లు మేడారం హుండీ ఆదాయం రాగా.. 2024 జాతరలో రూ.13 కోట్ల మేర ఆదాయం లభించింది. రేవంత్ రెడ్డి నేతృత్వంలోని కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఈసారి మేడారం జాతరను ప్రతిష్టాత్మకంగా చేపట్టి.. అక్కడ భారీగా సౌకర్యాలను ఏర్పాటు చేసింది. దీంతో భారీగా భక్తులు కూడా పోటెత్తారు. దీంతో హుండీ ఆదాయం కూడా గత జాతర కంటే 3 రెట్లు పెరుగుతుందని అధికార వర్గాలు అంచనా వేశాయి. హుండీలు కూడా అధికంగా ఏర్పాటు చేయడంతో సుమారు రూ.40 కోట్ల వరకు మేడారం హుండీల ద్వారా ఆదాయం వస్తుందని అంచనా వేశారు. కానీ లెక్కింపు పూర్తి అయ్యేసరికి 2024 జాతర కంటే స్వల్పంగానే ఎక్కువ రావడం గమనార్హం. అయితే అధికారుల అంచనాల్లో సగం కూడా రాకపోవడం ఇప్పుడు తీవ్ర చర్చనీయాంశంగా మారింది.

# గతి శక్తి మల్టీ-మోడల్ కార్గో టెర్మినల్

వరంగల్, ఫిబ్రవరి 13,తెలంగాణ రాష్ట్రంలో సరుకు రవాణా రంగం సరికొత్త పుంతలు తొక్కనుంది. దక్షిణ మధ్య రైల్వే ప్రతిష్టాత్మకంగా చేపట్టిన చర్యలతో రాష్ట్రంలోని మొట్టమొదటి 'గతి శక్తి మల్టీ-మోడల్ కార్గో టెర్మినల్' వరంగల్ జిల్లాలో ఏర్పాటు కానుంది. చారిత్రక నగరమైన వరంగల్ సమీపంలోని తిమ్మాపూర్ రైల్వే స్టేషన్ పరిధిలో ఈ మెగా ఫ్రైట్ టెర్మినల్ సేవలు ప్రారంభం కానున్నాయి. ఇప్పటివరకు సరుకు రవాణా కోసం, కంటైనర్ల ఎగుమతి కోసం ఎక్కువగా హైదరాబాద్‌లోని సనత్‌నగర్ వంటి ప్రాంతాలపైనే ఆధారపడాల్సి వచ్చేది. కానీ ఈ కొత్త టెర్మినల్ రాకతో ఉత్తర తెలంగాణ జిల్లాల ముఖచిత్రం మారబోతోంది.వరంగల్, హన్మకొండ చుట్టుపక్కల జిల్లాల్లో గ్రానైట్ పరిశ్రమ, వ్యవసాయ ఉత్పత్తులు (ముఖ్యంగా వరి, పత్తి, మిర్చి), టెక్స్‌టైల్స్ వ్యాపారం విస్తృతంగా ఉంది. ఈ ఉత్పత్తులను ఇతర రాష్ట్రాలకు లేదా ఓడరేవులకు తరలించడానికి రోడ్డు మార్గంపై ఆధారపడటం వల్ల రవాణా భారం అధికమయ్యేది. ఇప్పుడు రైల్వే శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేస్తున్న ఈ అత్యాధునిక టెర్మినల్ద్వారా తక్కువ ఖర్చుతో, సురక్షితంగా సరుకులను రవాణా చేసే వెసులుబాటు కలుగుతుంది. ఈ టెర్మినల్‌లో భారీ కంటైనర్లను హ్యాండిల్ చేయడానికి, నిల్వ చేయడానికి, ట్రక్కుల నుండి రైల్వే వ్యాగన్లకు సరుకు మార్చడానికి అధునాతన యంత్రాలను ఏర్పాటు చేశారు.ఇది కేవలం రవాణా కేంద్రంగానే కాకుండా, స్థానిక ఆర్థిక వ్యవస్థకు కూడా ఊతమిస్తుందని నిపుణులు విశ్లేషిస్తున్నారు. ఈ టెర్మినల్ చుట్టూ లాజిస్టిక్స్ పార్కులు, గోదాములు వెలిసే అవకాశం ఉండటంతో స్థానిక యువతకు ఉపాధి అవకాశాలు లభిస్తాయి. దేశవ్యాప్తంగా మౌలిక సదుపాయాలను మెరుగుపరిచేందుకు కేంద్రం ప్రవేశపెట్టిన 'గతి శక్తి' విధానంలో భాగంగా దీనిని అభివృద్ధి చేశారు. ఈ టెర్మినల్ పూర్తి స్థాయిలో అందుబాటులోకి వస్తే, వరంగల్ నగరం తెలంగాణలో హైదరాబాద్ తర్వాత అతిపెద్ద వాణిజ్య, రవాణా కేంద్రంగా తన స్థానాన్ని మరింత సుస్థిరం చేసుకుంటుందని అధికారులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.

# జీవన్ రెడ్డి అంశం

## రెండుగా చీలిన కాంగ్రెస్



నిజామాబాద్, ఫిబ్రవరి 13, మున్సిపల్ ఎన్నికల్లో పార్టీ నిర్ణయాలను ధిక్కరించిన వారిపై సస్పెన్షన్ వేటు వేసేందుకు రంగం సిద్ధమయినట్లు తెలిసింది. కొందరిని పార్టీ నుంచి బహిష్కరించాలని కూడా నిర్ణయించారు. కాంగ్రెస్ అభ్యర్థులకు పోటీగా రెబల్స్ గా నిలిచిన వారిపై పార్టీ బహిష్కరణ వేటు వేయాలని డిసైడ్ అయింది. ఇప్పటికే అన్ని జిల్లాల నుంచి అందిన సమాచారం మేరకు కొందరిపై చర్యలకు సిద్ధమయింది. అయితే మాజీ మంత్రి, సీనియర్ కాంగ్రెస్ నేత జీవన్ రెడ్డి విషయంలో మాత్రం కాంగ్రెస్ పార్టీ రెండు వర్గాలుగా చీలిపోయినట్లు తెలుస్తోంది. జీవన్ రెడ్డిని సస్పెండ్ చేయాలని రేవంత్ రెడ్డి అనుకూల వర్గం, అలా కుదరదంటూ మరొక వర్గం తమ వాదనలను వినిపిస్తున్నారని తెలిసింది.జోగులాంబ గద్వాల జిల్లా మాజీ జడ్పీచైర్మన్ సరితా తిరుపతయ్య యాదవ్ తో పాటు వివిధ మున్సిపాలిటీలు, కార్పోరేషన్లలో రెబెల్స్ గా నిలిచిన వారిపై బహిష్కరణ చర్యలు తీసుకోవాలని నిర్ణయించింది. అయితే జగిత్యాలలో మాజీ మంత్రి జీవన్ రెడ్డి సస్పెన్షన్ విషయంలో కాంగ్రెస్ పార్టీలో విభేదాలు తలెత్తినట్లు తెలిసింది. జీవన్ రెడ్డిని ఇప్పటికే తీవ్రంగా అవమానించామని, పార్టీనే నమ్ముకుని ఉన్న జీవన్ రెడ్డిని పార్టీ మారి వచ్చిన ఒక ఎమ్మెల్యే కోసం బహిష్కరించాలనుకోవడం సరికాదని కొందరు వాదిస్తున్నారు. తీవ్రంగా వ్యతిరేకిస్తున్న కొందరరు కాంగ్రెస్ నేతలు, మంత్రులు అలా చేస్తే తప్పుడు సంకేతాలు వెళతాయని అంటున్నారు. జీవన్ రెడ్డిని పిలిచి మాట్లాడాల్సిందని అంటున్నారు.పార్టీ నిర్ణయాలను వ్యతిరేకిస్తున్నారు కాబట్టి వేటు తప్పదు రేవంత్ వర్గం వాదిస్తుంది. జీవన్ రెడ్డి విషయంలో రెండుగా చీలిన కాంగ్రెస్ నేతలు ఈ పంచాయతీని హైకమాండ్ వద్దకు తీసుకెళ్లినట్లు చెబుతున్నారు. జగిత్యాలలో దాదాపు 20, గద్వాలలో ఏడు స్థానాల్లో పోటీలో రెబెల్స్ నిలిచారు. ఆర్మూరు మున్సిపల్ బరిలో రెబల్స్ గా నలుగురు సీనియర్ కాంగ్రెస్ నాయకులు పోటీలో ఉన్నారు. కరీంనగర్ నగర్ జిల్లా రాయికల్ మున్సిపాలిటీలోనూ, కరీంనగర్ మున్సిపల్ కార్పొరేషన్, మహబూబ్‌నగర్ మున్సిపల్ కార్పొరేషన్, నిజామాబాద్ మున్సిపల్ కార్పొరేషన్, సంగారెడ్డి మరియు సదాశివపేట మున్సిపాలిటీలలో రెబెల్స్, అసంతృప్తుల తో పాటు సూర్యాపేట జిల్లా హుజూర్‌నగర్ మున్సిపాలిటీలో పార్టీ అభ్యర్థులకు వ్యతిరేకంగా పనిచేసినందుకు కొందరిపై యాక్షన్ కు సిద్ధమయినట్లు సమాచారం.

# శ్రీకృష్ణదేవరాయల జయంతిని రాష్ట్ర పండుగ నిర్వహించండి.

## రాష్ట్ర అసెంబ్లీలో ప్రభుత్వాన్ని కోరిన పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి

పుట్టపర్తి :13 విజయనగర సామ్రాజ్యాన్ని అత్యున్నత స్థితికి తీసుకెళ్లిన గొప్ప పరిపాలకుల్లో శ్రీకృష్ణదేవరాయలు అగ్రగణ్యుడు . ఈయన కాలమంతా సాహిత్య ,కళ సాంస్కృతిక స్వర్ణ యుగంగా సాగిందనీ మనం చెప్పుకోవచ్చు. తెలుగు సాహిత్యానికి గొప్ప పోషణ అందించినందుకు ఆయనను ఆంధ్రభోజుడుగా పేరుపొందారు. అలాంటి సమర్ధవంతమైన పరిపాలన ,ప్రజా సంక్షేమం ,వ్యవసాయ అభివృద్ధి, నీటిపారుదల సౌకర్యాలు కల్పించిన మహోన్నతమైన రాజు శ్రీకృష్ణదేవరాయలు అని ఆయన జయంతిని రాష్ట్ర పండుగగా గుర్తించి ఘనంగా నిర్వహించాలని విజయవాడ అమరావతిలో నిర్వహించిన శాసన సభ సమావేశాల సందర్భంగా రాష్ట్ర అసెంబ్లీ ప్రశ్నోత్తరాల సమయంలో శుక్రవారం పుట్టపర్తి నియోజకవర్గం ఎమ్మెల్యే శ్రీమతి పల్లె సింధూర రెడ్డి ప్రభుత్వాన్ని ప్రత్యేకంగా కోరారు. విజయనగర సామ్రాజ్యాన్ని పాలించి దక్షిణ భారతదేశ చరిత్రలో గొప్ప పరిపాలికుడిగా ప్రజల హృదయాల్లో చిరస్థాయిగా నిలిచిపోయిన శ్రీకృష్ణదేవరాయలు మృతి చెంది 600 సంవత్సరాలు కావస్తున్నప్పటికీ ఇప్పటికీ అందరి హృదయాలలో చెరగని ముద్ర వేసుకున్నాడని ఎమ్మెల్యే పల్లె సింధూర కొనియాడారు. అలాంటి గొప్ప పరిపాలకుడు శ్రీకృష్ణదేవరాయలు జయంతిని రాష్ట్ర పండుగగా గుర్తించి ఘనంగా నిర్వహించేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి ప్రత్యేకంగా ముఖ్యమంత్రిని కోరారు.

# మలక్ పేట లో ట్రాఫిక్ సేఫ్టీ అవగాహనా కార్యక్రమం

హైదరాబాద్ నేషనల్ రోడ్డు సేఫ్టీ ట్రాఫిక్ పోలీసుల అవగాహనా కార్యక్రమంలో భాగంగా నేషనల్ రోడ్డు సేఫ్టీ సందర్భంగా మలక్ పేట్ ట్రాఫిక్ పోలీసులు వాహనదారులకు అవగాహనా కార్యక్రమం నిర్వహించారు.

ఈ కార్యక్రమంలో రోడ్డు భద్రత, ట్రాఫిక్ నియమాల ప్రాముఖ్యత, అలాగే మనిషి విలువైన జీవితం గురించి ప్రత్యేకంగా చర్చించారు. ప్రతి వాహనదారుడు ట్రాఫిక్ సిగ్నల్స్ను కచ్చితంగా పాటించాలి. హెల్మెట్ లేకుండా ద్విచక్ర వాహనాలు నడపకూడదు. సీట్బెల్ట్ ధరించడం తప్పనిసరి. మద్యం సేవించి వాహనం నడపడం చట్టరీత్యా నేరం. ఓవర్ స్పీడ్, సెల్ ఫోన్ వినియోగం ప్రమాదాలకు దారి తీస్తాయని అన్నారు. ట్రాఫిక్ నియమాలు మన భద్రత కోసమే రూపొందించబడ్డాయి. ఒక చిన్న నిర్లక్ష్యం పెద్ద ప్రమాదానికి కారణమవుతుంది. కుటుంబ సభ్యులు మన కోసం ఎదురుచూస్తుంటారు ? కాబట్టి సురక్షితంగా ఇంటికి చేరుకోవడం మన బాధ్యత. డబ్బు, వస్తువులు తిరిగి సంపాదించవచ్చు. కానీ ఒకసారి కోల్పోయిన ప్రాణం తిరిగి రాదు. ప్రతి వాహనదారుడు తన ప్రాణాన్ని, ఇతరుల ప్రాణాలను గౌరవించాలి. ట్రాఫిక్ పోలీసులు ప్రజలకు పాంప్లెట్లు పంపిణీ చేసి, రూల్స్ పాటించాలని విజ్ఞప్తి చేశారు. రోడ్డు భద్రతపై అవగాహన పెంపొందించడం ద్వారా ప్రమాదాలను తగ్గించవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమం లో మలక్ పేట్, సైదాబాద్ ఏసీపీ, ఇన్స్ పెక్టర్స్, ట్రాఫిక్ పోలీసులు, సిబ్బంది పాల్గొన్నారు.

# ఆస్వాదించండి... ఆపైనే పంచుకోండి

పర్యాటకులు తాము చూసే ప్రదేశాలను సామాజిక మాధ్యమాల్లో పంచుకోవ దానికి ముందు ఆ ప్రదేశాల రమణీ యత, ప్రకృతి సౌందర్యం, ఆహ్లాదకర వాతావరణాన్ని ఆస్వాదించాలని కేరళ రాష్ట్ర పర్యాటకశాఖ ప్రత్యేకాధి కారి సూరజ్ కోరారు. రానున్న వేసవి పర్యాటక సీజన్ను దృష్టిలో ఉంచుకుని 'ట్రావెల్ నౌ- పోస్ట్ లేటర్' నినాదంతో ప్రచారాన్ని ప్రారంభించామని తెలిపారు. సోమాజిగూడలోని ది పార్క్ హోటల్ లో కేరళ పర్యాటక రంగానికి సంబంధించి ప్రత్యేక కార్యక్ర మాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డిజిటల్ యుగంలో ఫొటోలు, వీడియోల మోజులో పడి అసలైన ప్రకృతి అందాలను ఆస్వాదించలేకపోతున్న పర్యాటకుల కోసం ఈ కొత్త ఆలోచన చేసినట్లు తెలిపారు. ఈ నెల 13 నుంచి తిరువనంతపురంలో ప్రారంభమయ్యే నిశాగంది నృత్యోత్సవంలో ప్రముఖ కళాకారులు ప్రదర్శ నలతో అలరిస్తారని చెప్పారు. రాష్ట్ర వ్యాప్తంగా 33 వారసత్వ మార్గాలను పర్యాటకుల కోసం సిద్ధం చేసినట్లు వివరించారు.

# కాచిగూడలో వాలెంటైన్ డే కార్డుల దహనం

## - భజరంగ్ సేన ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం

హైదరాబాద్ హైదరాబాద్ నగరంలోని కాచిగూడ చౌరస్తాలో తెలంగాణ భజరంగ్ సేన రాష్ట్ర అధ్యక్షుడు ఎన్.ఆర్. లక్ష్మణ్ ఆధ్వర్యంలో వాలెంటైన్ డే కార్డులను తగలబెట్టి నిరసన వ్యక్తం చేశారు. పాశ్చాత్య సంస్కృతిని ప్రోత్సహించే వాలెంటైన్ డే వేడుకలను వ్యతిరేకిస్తూ ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా లక్ష్మణ్ మాట్లాడుతూ, "వాలెంటైన్ డే మన భారతీయ సంస్కృతి, సంప్రదాయాలకు పూర్తిగా విరుద్ధం. ఇటువంటి పాశ్చాత్య ప్రభావాలు యువతను తప్పుదారి పట్టిస్తున్నాయి. ఇప్పటికే యువతలో డ్రగ్స్ వినియోగం పెరుగుతున్నది. గత కొన్ని రోజులుగా పట్టుబడుతున్న మత్తు పదార్థాల కేసులు ఇందుకు నిదర్శనం. ఇలాంటి వేడుకలు యువతలో అనవసర ఆలోచనలు, చెడు అలవాట్లకు దారితీస్తున్నాయి" అని విమర్శించారు.యువత పాశ్చాత్య సంస్కృతిని అనుసరించకుండా, మన సంప్రదాయ పండుగలను ఘనంగా జరుపుకోవాలని ఆయన పిలుపునిచ్చారు. మహాశివరాత్రి, ఛత్రపతి శివాజీ మహారాజ్ జయంతి వంటి జాతీయ, ఆధ్యాత్మిక వేడుకలను ఉత్సాహంగా నిర్వహించి భారతీయ సంస్కృతి, సంప్రదాయాలను కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి యువకుడిపై ఉందన్నారు.ఈ కార్యక్రమంలో భజరంగ్ సేన నాయకులు, కార్యకర్తలు పాల్గొని నినాదాలు చేస్తూ వాలెంటైన్ డే వ్యతిరేకంగా ఆగ్రహం వ్యక్తం చేశారు.

# కపుల్ ఫ్రెండ్లీ అంటున్న ఈషా

హైదరాబాద్ ఫిబ్రవరి 13 తెలుగు తెరపై ఈ మధ్య కాలంలో తెలుగు హీరోయిన్స్ జోరు పెరుగుతున్నట్టుగానే కనిపిస్తోంది. కొత్తగా ఇండస్ట్రీకి వస్తున్న దర్శకులు, కొత్త కథానాయికలను పరిచయం చేయడానికి ఎక్కువ ఉత్సాహాన్ని చూపిస్తున్నారు. ఓ మాదిరి బడ్జెట్ సినిమాల ద్వారా పరిచయమవుతున్న ఈ కథానాయికలు, ఆ తరువాత తమ టాలెంట్ తో నిలదొక్కుకుంటున్నారు. ఈ నేపథ్యంలో అటు ఆంధ్ర నుంచి మాత్రమే కాదు, ఇటు తెలంగాణ వైపు నుంచి కూడా పరిచయమవుతున్న హీరోయిన్ల సంఖ్య కూడా పెరుగుతోంది. వరంగల్ నుంచి తెలుగు తెరకి పరిచయమైన ఆనంది, తమిళంలో స్టార్ డమ్ ను సంపాదించుకుంది. ఇప్పటికీ తెలుగులో సినిమాలు చేస్తోంది. ఈషా రెబ్బా కూడా తనదైన స్టైల్లో సినిమాలు .. సిరీస్ లు చేస్తూ వెళుతోంది. ఇక వైష్ణవి చైతన్య 'బేబీ' సినిమాతో సృష్టించిన సంచలనం అంతా ఇంతా కాదు. ఈ నేపథ్యంలో ఇప్పుడు 'మానస వారణాసి' పేరు ఎక్కువగా వినిపిస్తోంది. అందాల పోటీల్లో అనేక బహుమతులు గెలుచుకున్న ఈ బ్యూటీ, ఇప్పుడు 'కపుల్ ఫ్రెండ్లీ' సినిమాతో అలరించనుంది. మానస వారణాసి ఇంతకు ముందు ఒక సినిమా చేసినప్పటికీ, కొన్ని కారణాల వలన అది ఆడియన్స్ కి రీచ్ కాలేదు. 'కపుల్ ఫ్రెండ్లీ' మాత్రం రిలీజ్ కి ముందే మంచి బజ్ తెచ్చుకుంది. 'వాలెంటైన్స్ డే' సందర్భంగా ఈ నెల 14వ తేదీన ఈ సినిమాను రిలీజ్ చేస్తూ ఉండటంతో, యూత్ అంతా ఈ సినిమాపైనే ఫోకస్ పెట్టింది. ఫ్యామిలీ ఎమోషన్స్ తో పాటు, పొయెటిక్ గా అనిపించేలా రొమాన్స్ ఉంటుందని చెప్పడం యూత్ ను ఎక్కువగా ఆకర్షిస్తోంది. అశ్విన్ చంద్రశేఖర్ దర్శకత్వంలో, సంతోష్ శోభన్ జోడీగా మానస వారణాసి తొలి హిట్ కొడుతుందేమో చూడాలి మరి.

# ఆస్వాదించండి... ఆపైనే పంచుకోండి




పర్యాటకులు తాము చూసే ప్రదేశాలను సామాజిక మాధ్యమాల్లో పంచుకోవ దానికి ముందు ఆ ప్రదేశాల రమణీ యత, ప్రకృతి సౌందర్యం, ఆహ్లాదకర వాతావరణాన్ని ఆస్వాదించాలని కేరళ రాష్ట్ర పర్యాటకశాఖ ప్రత్యేకాధి కారి సూరజ్ కోరారు. రానున్న వేసవి పర్యాటక సీజన్ను దృష్టిలో ఉంచుకుని 'ట్రావెల్ నౌ- పోస్ట్ లేటర్' నినాదంతో ప్రచారాన్ని ప్రారంభించామని తెలిపారు. సోమాజిగూడలోని ది పార్క్ హోటల్ లో కేరళ పర్యాటక రంగానికి సంబంధించి ప్రత్యేక కార్యక్ర మాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డిజిటల్ యుగంలో ఫొటోలు, వీడియోల మోజులో పడి అసలైన ప్రకృతి అందాలను ఆస్వాదించలేకపోతున్న పర్యాటకుల కోసం ఈ కొత్త ఆలోచన చేసినట్లు తెలిపారు. ఈ నెల 13 నుంచి తిరువనంతపురంలో ప్రారంభమయ్యే నిశాగంది నృత్యోత్సవంలో ప్రముఖ కళాకారులు ప్రదర్శ నలతో అలరిస్తారని చెప్పారు. రాష్ట్ర వ్యాప్తంగా 33 వారసత్వ మార్గాలను పర్యాటకుల కోసం సిద్ధం చేసినట్లు వివరించారు.

## శ్రీకృష్ణదేవరాయల జయంతిని రాష్ట్ర పండుగ నిర్వహించండి.

## రాష్ట్ర అసెంబ్లీలో ప్రభుత్వాన్ని కోరిన పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి

పుట్టపర్తి :13 విజయనగర సామ్రాజ్యాన్ని అత్యున్నత స్థితికి తీసుకెళ్లిన గొప్ప పరిపాలకుల్లో శ్రీకృష్ణదేవరాయలు అగ్రగణ్యుడు . ఈయన కాలమంతా సాహిత్య ,కళ సాంస్కృతిక స్వర్ణ యుగంగా సాగిందనీ మనం చెప్పుకోవచ్చు. తెలుగు సాహిత్యానికి గొప్ప పోషణ అందించినందుకు ఆయనను ఆంధ్రభోజుడుగా పేరుపొందారు. అలాంటి సమర్థవంతమైన పరిపాలన ,ప్రజా సంక్షేమం ,వ్యవసాయ అభివృద్ధి, నీటిపారుదల సౌకర్యాలు కల్పించిన మహోన్నతమైన రాజు శ్రీకృష్ణదేవరాయలు అని ఆయన జయంతిని రాష్ట్ర పండుగగా గుర్తించి ఘనంగా నిర్వహించాలని విజయవాడ అమరావతిలో నిర్వహించిన శాసన సభ సమావేశాల సందర్భంగా రాష్ట్ర అసెంబ్లీ ప్రశ్నోత్తరాల సమయంలో శుక్రవారం పుట్టపర్తి నియోజకవర్గం ఎమ్మెల్యే శ్రీమతి పల్లె సింధూర రెడ్డి ప్రభుత్వాన్ని ప్రత్యేకంగా కోరారు. విజయనగర సామ్రాజ్యాన్ని పాలించి దక్షిణ భారతదేశ చరిత్రలో గొప్ప పరిపాలికుడిగా ప్రజల హృదయాల్లో చిరస్థాయిగా నిలిచిపోయిన శ్రీకృష్ణదేవరాయలు మృతి చెంది 600 సంవత్సరాలు కావస్తున్నప్పటికీ ఇప్పటికీ అందరి హృదయాలలో చెరగని ముద్ర వేసుకున్నాడని ఎమ్మెల్యే పల్లె సింధూర కొనియాడారు. అలాంటి గొప్ప పరిపాలకుడు శ్రీకృష్ణదేవరాయలు జయంతిని రాష్ట్ర పండుగగా గుర్తించి ఘనంగా నిర్వహించేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి ప్రత్యేకంగా ముఖ్యమంత్రిని కోరారు.

## వడ్డేపల్లిలో కవిత పార్టీ గెలుపు

## కాంగ్రెస్, బీఆర్ఎస్ అభ్యర్థులకు షాక్..

హైదరాబాద్, ఫిబ్రవరి 13 మాజీ ఎమ్మెల్సీ, తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత తెలంగాణ రాజకీయాల్లో బోణి కొట్టారు. మున్సిపల్ ఎన్నికల్లో ఆమె మద్దతుదారులు సత్తా చాటారు. భారీ విజయం సాధించటమే కాకుండా ఏకంగా ఓ మున్సిపాలిటీని కైవసం చేసుకున్నారు. జోగులాంబ గద్వాల జిల్లాలోని వడ్డేపల్లి మున్సిపాలిటీని కవిత మద్దతుదారులు దక్కించుకున్నారు. ఇక్కడ మొత్తం 10 వార్డులు ఉండగా.. ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ పార్టీ నుంచి పోటీ చేసిన కవిత మద్దతుదారులు ఏకంగా 8 వార్డులను కైవసం చేసుకున్నారు. మిగిలిని రెండు స్థానాల్లో అధికార కాంగ్రెస్ 1, బీఆర్ఎస్ 1 వార్డు గెలుచుకున్నారు.తెలంగాణ మున్సిపల్ ఎన్నికల ఫలితాల్లో ఓచోట ఆసక్తికరమైన ఫలితం వచ్చింది. రాష్ట్ర వ్యాప్తంగా అన్ని మున్సిపాలిటీలు, కార్పొరేషన్లలో కాంగ్రెస్, బీఆర్ఎస్ అభ్యర్థులు విజయం సాధిస్తుండగా.. జోగులాంబ గద్వాల జిల్లాలోని వడ్డేపల్లి మున్సిపాలిటీ రాష్ట్రవ్యాప్తంగా అందరి దృష్టిని ఆకర్షించింది. వడ్డేపల్లి మున్సిపాలిటీని ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ పార్టీ సొంతం చేసుకుంది.ఇతర చోట్ల కాంగ్రెస్, బీఆర్ఎస్, బీజేపీ మధ్య హోరాహోరీ పోరు సాగుతుంటే, వడ్డేపల్లిలో మాత్రం ఫలితం విభిన్నంగా వచ్చింది. ఇక్కడి ఓటర్లు అందరి అంచనాలను తలకిందులు చేస్తూ వడ్డేపల్లి మున్సిపాలిటీలో ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ పార్టీకి విజయాన్ని అందించారు. మొత్తం 10 వార్డులు ఉన్న ఈ మున్సిపాలిటీలో ఫార్వర్డ్ బ్లాక్ అభ్యర్థులు ఏకంగా 8 స్థానాల్లో విజయం సాధించి తమ సత్తా చాటారు. కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలు కేవలం ఒక్కో స్థానంతో సరిపెట్టుకోవాల్సి వచ్చింది.రాష్ట్రవ్యాప్తంగా ప్రధాన పార్టీల హవా కొనసాగుతున్న తరుణంలో, ఒక చిన్న పార్టీ ఈ స్థాయిలో మెజారిటీ సాధించడం రాజకీయ వర్గాల్లో చర్చనీయాంశంగా మారింది. మాజీ ఎమ్మెల్సీ, తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కవిత ఈ ఎన్నికల్లో ఫార్వర్డ్ బ్లాక్ అభ్యర్థులకు మద్దతు తెలిపారు. దాంతో ఇక్కడ ఫలితాల్లో సీన్ రివర్స్ అయింది. అభివృద్ధి, స్థానిక సమస్యల పరిష్కారమే ఎజెండాగా బరిలోకి దిగిన ఫార్వర్డ్ బ్లాక్ అభ్యర్థులకు ప్రజలు బ్రహ్మరథం పట్టారు. ప్రధాన పార్టీలను కాదని, స్థానికంగా అందుబాటులో ఉండే నేతలకే ఓటర్లు పట్టం కట్టారు. ఈ విజయంతో వడ్డేపల్లిలో ఫార్వర్డ్ బ్లాక్ శ్రేణులు భారీ ఎత్తున సంబరాలు నిర్వహిస్తున్నాయి.

ఈ ఫలితం రాష్ట్రంలోని ఇతర మున్సిపాలిటీలకు ఒక విభిన్నమైన సందేశాన్ని పంపినట్లయ్యింది.ప్రస్తుతానికి కాంగ్రెస్ పార్టీ హవా కొనసాగుతోంది. నేరేడుచర్ల, హాలియా, నందికొండ, హుజూర్‌నగర్, చండూరు, భూత్పూర్, ధర్మపురి, భీంగల్, బిచ్కుంద, బాన్సువాడ, ఎల్లారెడ్డి, మంథని, చొప్పదండి, సుల్తానాబాద్, మరిపెడ, డోర్నకల్, అశ్వారావుపేట, కొడంగల్, నారాయణ ఖేడ్, స్టేషన్ ఘన్‌పూర్ లలో కాంగ్రెస్ విజయం సాధించింది. ప్రతిపక్ష బీఆర్ఎస్ పార్టీ గడ్డపోతారం, ఇంద్రేశం, అయిజ, తొర్రూర్‌లలో గెలుపొందింది. గద్వాల జోగులాంబ జిల్లాలోని వడ్డేపల్లి మున్సిపాలిటీలో ఫార్వర్డ్ బ్లాక్ నెగ్గింది. భైంసా మున్సిపాలిటీలో ఎంఐఎం విజయం సాధించింది.

## శ్రీవారికి భక్తుడిగా మారిన నారాయణ

తిరుపతి,, ఫిబ్రవరి 13 దశాబ్దాల కాలంగా మార్క్సిస్ట్ సిద్ధాంతాలను, నాస్తికవాదాన్ని నమ్ముతూ, మతం ఒక మత్తుమందు అన్న కార్ల్ మార్క్స్ మాటలను తు.చ తప్పకుండా పాటించిన సీపీఐ అగ్రనేత డాక్టర్ కె. నారాయణలో అనూహ్య మార్పు కనిపిస్తోంది. కలియుగ దైవం తిరుమల శ్రీవేంకటేశ్వర స్వామిని ఆయన దర్శించుకోవడం ఇప్పుడు తెలుగు రాష్ట్రాల్లో హాట్ టాపిక్‌గా మారింది.

ఎప్పుడూ హేతువాద దృక్పథంతో దేవుడి ఉనికిని ప్రశ్నించే ఒక కరుడుగట్టిన కమ్యూనిస్టు నేత, స్వయంగా ఆలయంలోకి వెళ్లి స్వామివారిని దర్శించుకోవడం వెనుక ఉన్న అంతర్యమేమిటనే చర్చ మొదలైందిగతంలో అనేకసార్లు నారాయణ తన కుటుంబ సభ్యులతో కలిసి తిరుమలకు వచ్చినప్పటికీ, వారు దర్శనం చేసుకునే సమయంలో ఆయన ఆలయం వెలుపలే వేచి ఉండేవారు. కానీ, ఈసారి అందుకు భిన్నంగా ఆయన భక్తితో స్వామివారిని దర్శించుకోవడమే కాకుండా, తిరుమల లడ్డూ వివాదంపై కూడా సానుకూలంగా స్పందించారు. లడ్డూ కల్తీ జరిగిందన్నది నిజమని, అయితే దీనిపై కేవలం రాజకీయ ప్రచారం చేయడం కంటే కఠిన చర్యలు తీసుకోవాలని ఆయన అభిప్రాయపడ్డారు. వయసు మళ్లిన తరుణంలో ఆయన ఆలోచనా దృక్పథంలో మార్పు వచ్చిందా లేక ఆధ్యాత్మికత పట్ల సానుకూలత పెరిగిందా అన్న సందేహాలు వ్యక్తమవుతున్నాయి.నారాయణ ఆధ్యాత్మిక బాట పట్టడంపై బిజెపి జాతీయ కౌన్సిల్ సభ్యులు యస్. విష్ణువర్ధన్ రెడ్డి సోషల్ మీడియా వేదికగా ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. దశాబ్దాల పాటు దేవుడు లేడు అని నమ్మిన సిద్ధాంతం నుంచి, వయసు మళ్లిన తర్వాత అంతా ఆ దేవుడే చూసుకుంటాడు అనే ఆధ్యాత్మిక బాటలోకి రావడం ఒక గొప్ప జ్ఞానోదయం అని ఆయన పేర్కొన్నారు. మార్క్సిస్ట్ గ్రంథాలు చదివినా దొరకని ప్రశాంతత, వేంకటేశ్వరుడి పాదాల చెంత దొరుకుతుందని నారాయణ గ్రహించడం శుభపరిణామమని ఆయన కొనియాడారు. విష్ణువర్ధన్ రెడ్డి తన విశ్లేషణలో నాస్తికత్వం అనేది కేవలం యవ్వనపు ఆవేశం మాత్రమేనని, వయసు పెరిగే కొద్దీ ఆ పరమాత్ముని ఉనికిని కాదనలేమని ఈ దర్శనం నిరూపిస్తోంది. ఇది కేవలం రాజకీయ మలుపు కాదు, ఆత్మ కనుగొన్న సత్యం అని అభివర్ణించారు. గతంలో గద్దర్, శ్రీశ్రీ, రాహుల్ సాంకృత్యాయన్ వంటి విప్లవ దిగ్గజాలు కూడా చివరి దశలో ఆధ్యాత్మిక లేదా సత్యం వైపు పయనించారని ఆయన గుర్తు చేశారు.

## మామిడికాయల మార్కెట్ చరిత్ర లో అధిక రేటు

విసన్నపేట టు ముంబై విజయవాడ ఎన్టీఆర్ జిల్లా విస్సన్నపేట లో కిట్టు మ్యాంగో అండ్ చిల్లీస్ గ్రోయర్స్ ఆధ్వర్యంలో రెండున్నర టన్నుల మామిడికాయలు విస్సన్నపేట నుండి ముంబై మార్కెట్ కు పంపడం జరిగింది అని మామిడికాయల వ్యాపారి రాయల కృష్ణయ్య(కిట్టు) తెలిపారు. ఈ సందర్భంగా కిట్టు మాట్లాడుతూ మామిడికాయల మార్కెట్ చరిత్ర లో ఈ ఈ సంవత్సరం టన్ను లక్షా పది వేల రూపాయలు రేటు ఉండటం గొప్ప విషయం అని తెలిపారు. ఇదేవిధంగా రేటు ఉంటె రైతులకు ఎంతో మేలు జరుగుతుంది అని అన్నారు

# నగరంలో అనధికారిక వసూళ్లకు పాల్పడితే కఠిన చర్యలు.

**బి.పి.ఎస్., ఎల్.ఆర్.ఎస్. దరఖాస్తుల పరిష్కారానికై కంట్రోల్ నెంబర్ ఏర్పాటు.**

**అనధికారిక ఇంటి పన్నులు మార్పు చేసిన వారిపై చర్యలు తీసుకుంటున్నాం.**

**సమస్యల పరిష్కారానికై కంట్రోల్ నెంబర్ : 0877-2256766.9000822909**



తిరుపతి నగరంలో తోపుడు బండ్లు, పండ్లు, పూలు, కూరగాయలు విక్రయించే వారి వద్ద ఎవరైనా అనధికారిక వసూళ్లకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని, కమిషనర్ ఎన్.మౌర్య హెచ్చరించారు.. నగరంలోని ఇందిరా ప్రియదర్శిని కూరగాయల మార్కెట్ టెండర్ దారుడు సకాలంలో నగదు చెల్లించనందున టెండర్ రద్దు చేశారని తెలిపారు. కావున మార్కెట్ కు సంబందించిన వసూళు , నగరపాలక సంస్థ సిబ్బంది చేస్తున్నారని తెలిపారు. ప్రయివేట్ వ్యక్తులు ఎవ్వరూ కూడా నగరంలో పన్నులు పండ్లు, కూరగాయలు, పూలు, తోపుడు బండ్ల వారి వద్ద నగదు వసూలు చేయరాదనీ తెలిపారు. నగరపాలక సంస్థ సిబ్బంది కాకుండా ప్రయివేట్ వ్యక్తులు వసూళ్లకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. బి.పి.ఎస్, ఎల్.ఆర్.ఎస్. దరఖాస్తుల పరిష్కారానికి కంట్రోల్ నెంబర్.బి.పి.ఎస్, ఎల్.ఆర్.ఎస్. దరఖాస్తుల పరిష్కారానికి ప్రత్యేక కంట్రోల్ నెంబర్లు 0877-2256766, 9000822909 ఏర్పాటు చేశామని తెలిపారు. ఎవరి దరఖాస్తులు ఎక్కడ ఉన్నాయి, ఎన్ని రోజుల్లో క్లియర్ అవుతాయి వంటి సమాచారం ఎప్పటికప్పుడు తెలిపేలా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. అలాగే అవసరమైన పత్రాల సమాచారం కూడా అందించి త్వరితగతిన పూర్తి చేయడం జరుగుతుందని తెలిపారు. ప్రజలే స్వయంగా ఆన్లైన్ ద్వారా బి.పి.ఎస్. ధరఖాస్తులు చేసుకునేలా అవకాశం కల్పించిందని తెలిపారు. డ్రాయింగ్ తయారు చేసి ఃఖా దరఖాస్తు దాఖలు చేయుటకు మీ దగ్గరలోని సచివాలయ ప్లానింగ్ సెక్రటరీని సంప్రదించాలని, డ్రాయింగ్ తయారికి ఎటువంటి ఫీజు చెల్లించాల్సిన అవసరము లేదని తెలిపారు. అనధికారిక ఇంటి పన్నులు మార్పు చేసిన వారిపై చర్యలు తీసుకుంటున్నాం.నగరపాలక సంస్థ పరిధిలో కొంతమంది ఇంటి యజమానులు ఎటువంటి పత్రాలు సమర్పించకుండా పన్నులు మార్చుకున్న, మార్చిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. నగరపాలక సంస్థ వెబ్ సైట్ లో మార్పుదల చేసినట్లు గుర్తించామని తెలిపారు. దీనిపై విచారణ చేయాలని సైబర్ క్రైమ్ అధికారులకు, పిర్యాదు చేశామని తెలిపారు. ఇంటి పన్నులు మార్పుదల చేసిన చేసుకున్న ఇంటి యజమానులపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని ఎస్పీ కి పిర్యాదు చేశామని తెలిపారు. వెబ్ సైట్ లో పేర్లు మార్చిన సిబ్బంది పై కూడా కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు.

బిపిఎస్, ఎల్.ఆర్.ఎస్. ధరఖాస్తుల నమోదు, మార్కెట్ లో అనదికారిక వసూళ్లు, ఇంటి పన్నుల మార్పు తదితరాలకు సిబ్బంది ఎవరైనా నగదు అడిగినా, నగరపాలక సంస్థ లోశాఖపరమైన సమస్యలు ఉంటే హెల్ప్ లైన్ నెంబర్ 0877- 2256766, 9000822909 ను సంప్రదించాలని కమిషనర్ తెలిపారు.

## కేజీబీవీని సందర్శించిన ఉన్నతాధికారులు

విజయవాడ,, ఫిబ్రవరి 13 ఏపీలో మరో గవర్నమెంట్ హాస్టల్‌లో విద్యార్థులను ఎలుకలు కరిచిన ఘటన కలకలం రేపుతోంది. ఎన్టీఆర్ జిల్లా ఎ.కొండూరు మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ బాలికా విద్యాలయం (కేజీబీవీ)లో ఈ ఘటన చోటుచేసుకుంది. బుధవారం (ఫిబ్రవరి 11న) రాత్రి డార్మెటరీలో విద్యార్థినులు నిద్రిస్తుండగా ఉండగా, కిటికీల ద్వారా లోపలికి వచ్చిన ఎలుకలు వారిపై దాడి చేశాయి. ఏడో తరగతి చదువుతున్న కావూరి కళావతి, మాల్లాది శ్యామల, చిమటా లక్ష్మీప్రసన్న, వి స్నేహ, ఎం. రజిని సహా మొత్తం 12 మంది బాలికలను ఎలుకలు కరిచాయి.ఈ విషయాన్ని బయటకు రానివ్వకుండా అధికారులు తొలుత గోప్యంగా ఉంచడానికి చూశారు. అయితే, గురువారం ఉదయం ఎలుకలు కరిచిన బాధిత బాలికలను చికిత్స నిమిత్తం స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి తరలించడంతో విషయం బయటపడింది. సమాచారం తెలుసుకున్న ఎమ్మార్వో ఎన్. అరవింద్, ఎంపీడీవో బి. శ్రీనివాసరావు, జీసీడీవో విశ్వభారతి వెంటనే కస్తూర్బా గాంధీ స్కూల్ , హాస్టల్ సందర్శించి పరిస్థితిని సమీక్షించారు. విద్యార్థినుల నుంచి స్టేట్మెంట్ తీసుకోవడంతో పాటు వారికి మెరుగైన వైద్యం అందేలా చర్యలు తీసుకున్నారుహాస్టల్లో నిద్రిస్తున్న విద్యార్థులను ఎలుకలు కరవడం కేజీబీవీలో వసతుల లేకపోవడాన్ని, సిబ్బంది నిర్లక్ష్యాన్ని చూపుతోందని తల్లిదండ్రులు ఆరోపిస్తున్నారు. హాస్టల్ డార్మెటరీ కిటికీలు సరిగా లేకపోవడం వల్లే ఎలుకలు లోపలికి వచ్చాయని విద్యార్థినులు చెబుతున్నారు. అత్యవసర సమయాల్లో విద్యార్థులకు చికిత్స అందించాల్సిన ఏఎన్ఎం పోస్టు గత ఏడాది నుంచి ఇక్కడ ఖాళీగా ఉంది. అంటే అకస్మాత్తుగా విద్యార్థులు ఏమైనా అస్వస్థతకు గురైనా వారికి త్వరగా చికిత్స అందించే అవకాశం కూడా లేదని విద్యార్థినుల తల్లిదండ్రులు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. గత ఏడాది సైతం డార్మెటరీలోకి ఇదే విధంగా ఎలుకలు వచ్చిన విషయాన్ని వారు గుర్తు చేశారు.ఈ ఘటనపై ఏపీ వైద్యారోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ స్పందించారు. బాలికలకు చికిత్స అందిస్తున్న డాక్టర్లతో మాట్లాడి చికిత్స వివరాలు తెలుసుకున్నారు. విద్యార్థినులకు మెరుగైన వైద్యం అందించాలని అధికారులను ఆయన ఆదేశించారు. ప్రభుత్వ హాస్టల్‌లో ఇలాంటి ఘటనలు రిపీట్ కాకుండా చర్యలు చేపట్టాలన్నారు.

## చండూరు, హాలియా మున్సిపాలిటీలు కైవసం చేసుకున్న కాంగ్రెస్

నల్గోండ,, ఫిబ్రవరి 13 మున్సిపల్ ఎన్నికల ఫలితాల్లో నల్లగొండ జిల్లాలో అధికార కాంగ్రెస్ పార్టీ తన పట్టును నిరూపించుకుంది. శుక్రవారం వెలువడుతున్న ఫలితాల్లో నల్గొండ జిల్లాల్లో హస్తం పార్టీ దూసుకెళ్తోంది. జిల్లాలోని మూడు కీలకమైన మున్సిపాలిటీలు నందికొండ, హాలియా, చండూరులను కాంగ్రెస్ పార్టీ సొంతం చేసుకుంది. జిల్లావ్యాప్తంగా ఓట్ల లెక్కింపు కొనసాగుతుండగా, స్పష్టమైన మెజారిటీ సాధించిన ఈ మూడు పురపాలికల్లో కాంగ్రెస్ శ్రేణులు సంబరాలు జరుపుకుంటున్నాయి. నేటి ఓట్ల లెక్కింపులో సంగారెడ్డి జిల్లా గడ్డపోతారం ఫలితం మొదట వెలువడింది. ఈ మున్సిపాలిటీలో బీఆర్ఎస్ విజయం సాధించింది.నల్గొండ జిల్లాలోని నందికొండ మున్సిపాలిటీలో విజయంతో కాంగ్రెస్ పార్టీ బోణీ కొట్టింది. అనంతరం హాలియా, చండూరు మున్సిపాలిటీల్లోనూ హస్తం పార్టీ మెజార్టీ వార్డుల్లో నెగ్గి విజయం సాధించింది. నందికొండ మున్సిపాలిటీలో 12 వార్డులకుగానూ 11 వార్డుల్లో కాంగ్రెస్, ఒక వార్డులో బీఆర్ఎస్ విజయం సాధించింది. ఇక్కడ కాంగ్రెస్ ఏకపక్ష విజయాన్ని అందుకోవడంతో హస్తం శ్రేణులు సంబరాలు చేసుకుంటున్నాయి. హాలియా, చండూరు మున్సిపాలిటీ ఎన్నికల్లోనూ కాంగ్రెస్ గెలుపొందింది. హాలియాలో 10 వార్డుల్లో కాంగ్రెస్, 2 వార్డుల్లో బీఆర్ఎస్ అభ్యర్థులు నెగ్గారు. చండూరు మున్సిపాలిటీలో కాంగ్రెస్ 7 వార్డులు నెగ్గగా, 3 వార్డుల్లో బీఆర్ఎస్ గెలుపొందిందితెలంగాణ వ్యాప్తంగా జరిగి 116 మున్సిపాలిటీలు, 7 నగర పాలక సంస్థల ఎన్నికల ఓట్ల లెక్కింపు కొనసాగుతోంది. పలు జిల్లాల్లో అధికార పార్టీ కాంగ్రెస్, బీఆర్ఎస్ మధ్య హోరాహోరీ పోరు నడుస్తోంది. ఉమ్మడి నల్గొండ, ఖమ్మం జిల్లాల్లో కాంగ్రెస్ పార్టీ దూసుకెళ్తోంది. ఈ జిల్లాల్లో పలు మున్సిపాలిటీల్లో ప్రతిపక్షపార్టీ బీఆర్ఎస్ కనీసం పోటీ కూడా ఇవ్వలేకపోతోంది

## తిరుపతిలో ఘోర రోడ్డు ప్రమాదం

తిరుపతి,, ఫిబ్రవరి 13 ఏపీలోని చిత్తూరులో ఘోర రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. ఇరువారం చెక్ పోస్ట్ వద్ద కంటైనర్ అదుపు తప్పి.. కారుపై పడింది. ఈ ఘటనలో సాఫ్ట్‌వేర్ ఇంజనీర్ మృతి చెందాడు. యాదమరి నుంచి చిత్తూరు కు బైక్ పై వస్తున్న యువకుడు నేషనల్ హైవేని క్రాస్ చేసే ప్రయత్నం చేశాడు. ఈ క్రమంలోనే.. చెన్నై నుంచి బెంగళూరు వెళ్తున్న కంటైనర్ డ్రైవర్ రోడ్డుకు అడ్డుగా వచ్చిన బైక్ ను తప్పించబోయే ప్రయత్నం చేశాడు. దీంతో కంటైనర్ కాస్త అదుపు తప్పి కారుపై బోల్తా పడింది. ఈ ప్రమాదంలో సాఫ్ట్‌వేర్ ఇంజనీర్ దుర్మరణం చెందాడు..సాఫ్ట్‌వేర్ ఇంజనీర్ అనుదీపక్ బెంగళూరు నుంచి గుడిపాల మండలం 190 రామాపురం సొంత గ్రామానికి కారులో వస్తుండగా.. కంటైనర్ దానిపై పడిపోయింది. దీంతో కారును డ్రైవ్ చేస్తున్న అనుదీపక్ ప్రమాదానికి గురై అక్కడికక్కడే మరణించాడు.బెంగళూరులోని విప్రో కంపెనీలో సాఫ్ట్‌వేర్ ఉద్యోగిగా పనిచేస్తున్న అనుదీపక్ గ్రామానికి వస్తుండగా ఈ ఘటన చోటుచేసుకుంది. కారుపై కంటైనర్ పడడంతో కారు నుజ్జునుజ్జయింది. కాగా ప్రమాదానికి గురైన సమయంలో కారులో అనుదీపక్ ఒక్కడే ఉన్నట్లు పోలీసులు తెలిపారు.ఘటన స్థలానికి చేరుకున్న చిత్తూరు ట్రాఫిక్ సీఐ నిత్య బాబు, చిత్తూరు టూ టౌన్ సీఐ నెట్టికంటయ్య కారులో చిక్కుకుపోయిన అను దీపక్ డెడ్ బాడీని బయటకు తీశారు. క్రేన్, జెసిబి సాయంతో కంటైనర్ ను తొలగించి బయటకు తీశారు.ఈ ఘటనతో చెన్నై బెంగళూరు జాతీయ రహదారిపై ట్రాఫిక్ జామ్ ఏర్పడంది.. ప్రమాదం జరిగిన ప్రాంతంలో ఉన్న సీసీ కెమెరా ఫుటేజ్ ను పరిశీలించిన పోలీసులు.. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# ప్రైవేటు పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలు

విజయవాడ ఫిబ్రవరి 13 ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక సదుపాయాలను మెరుగుపరుస్తామని విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేశ్ పేర్కొన్నారు. పాఠశాలలకు సంబంధించి శాసనమండలిలో సభ్యులు అడిగిన ప్రశ్నలకు మంత్రి సమాధానం చెప్పారు. 2020 నుంచి 2026 వరకు ఆర్థిక సంవత్సరాల వారీగా మనబడి నాడు-నేడు, మనబడి-మన భవిష్యత్ పథకాల కింద ఖర్చు చేసిన నిధుల వివరాలు, ఆయా పథకాల కింద పూర్తిగా అభివృద్ధి చేసిన, ఇంకా అభివృద్ధి చేయాల్సిన పాఠశాలల వివరాలపై సభ్యులు పర్వతరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి, టి.కల్పలత, ఎంవీ రామచంద్రారెడ్డి ప్రశ్నించారు. మంత్రి లోకేశ్ స్పందిస్తూ, కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతుల కోసం రూ.7,500 కోట్లు ఖర్చుపెట్టాల్సిన అవసరం ఉందని అధికారులు తమ దృష్టికి తీసుకువచ్చారని అన్నారు. అయితే ప్రతి పాఠశాలకు స్టార్ రేటింగ్ ఇవ్వాలని తాను సూచించానని అన్నారు. 18 అంశాలపై ఈ రేటింగ్ ఇచ్చి పలు అంశాలను గమనించామని అన్నారు. సుమారు 40 శాతం పాఠశాలలు 2 స్టార్ కంటే తక్కువగా ఉన్నాయని, వీటిని అభివృద్ధి చేయాలనే లక్ష్యంతో ఉన్నామని అన్నారు. క్రిటికల్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ చాలా ముఖ్యమని అన్నారు. "నేను చిత్తూరు పర్యటకు వెళ్లినప్పుడు కొన్ని పాఠశాలల్లో లీక్ ప్రూఫ్ భవనాలు లేవు. పేయింటింగ్, కూర్చోవడానికి బెంచీలు, ఇతర మౌలిక సదుపాయాలు లేవు. ముందు లీక్ ప్రూవ్ బిల్డింగ్స్, బెంచీలు, పెయింటింగ్, ఫర్నిచర్, వాటర్, టాయిలెట్స్ అందించాలని మేం లక్ష్యంగా పెట్టుకున్నాం. పాఠశాలల్లో పెండింగ్ వర్క్స్ ఎక్కడ ఉన్నాయో మొత్తం సమీక్ష చేస్తున్నాం. జీవో 117కు ప్రత్యామ్నాయంగా మోడల్ ప్రైమరీ స్కూల్స్ కింద తరగతికో ఉపాధ్యాయుడు విధానాన్ని తీసుకువచ్చాం. గతంలో కేవలం 3 శాతం పాఠశాలల్లో తరగతికో ఉపాధ్యాయుడు ఉంటే ఇప్పుడు 33 శాతానికి తీసుకువచ్చాం. దీనివల్ల కొన్ని పాఠశాలల్లో ఎక్కువ తరగతి గదుల అవసరం ఉంది. వీటన్నింటిని పరిశీలించి మేం ముందుకు వెళ్తాం. గతంలో నాడు-నేడు కింద అభివృద్ధి చేసిన 233 పాఠశాలలు మూసివేయడం జరిగింది. నిధులు అనవసరంగా వృధా చేయకూడదు. ఎక్కడ అవసరమో అక్కడ అభివృద్ధి చేయాలనే లక్ష్యం పెట్టుకున్నాం. గ్యారంటీడ్ ఎఫ్ఎల్ఎన్ పైనా దృష్టి సారించాం. 2019 నంచి 2024 వరకు లెర్నింగ్ అవుట్ కమ్స్‌లో వెనుకబడ్డాం" అని లోకేశ్ అన్నారు.వైసీపీ హయాంలో నాడు-నేడుపై చిత్తశుద్ధి ఉంటే పెండింగ్ బిల్లులు ఎందుకు చెల్లించలేదని లోకేశ్ ప్రశ్నించారు. బిల్లులు చెల్లించి ఉంటే ఇబ్బంది ఉండేది కాదని అభిప్రాయపడ్డారు. కూటమి ప్రభుత్వంలో రూ.500 కోట్లు పెండింగ్ బిల్లులు చెల్లించడం జరిగిందని అన్నారు. ఈ వివరాలన్నీ గత అసెంబ్లీ సెషన్స్‌లో విద్యారంగంపై లఘు చర్చలో వెల్లడించామని అన్నారు. వైసీపీ వాకౌట్ చేయకుండా హౌస్‌లో ఉంటే అన్ని ప్రశ్నలకు సమాధానాలు చెప్పేవాడినని అన్నారు. వారు వాకౌట్ చేసినందువల్ల విషయాలు తెలియడం లేదని అన్నారు.వైసీపీ హయాంలో అద్భుతంగా పనిచేస్తే లెర్నింగ్ అవుట్ కమ్స్ ఎందుకు పడిపోయాయని నిలదీశారు. ఎఫ్ఎల్ఎన్ చూస్తే 84.3 శాతం మూడో తరగతి, 62.5 శాతం ఐదో తరగతి, 47 శాతం 8వ తరగతి విద్యార్థులు రెండో తరగతి పాఠ్య పుస్తకాలను చదవలేకపోయారు. అందుకే ఏఐ టూల్ ద్వారా గ్యారంటీడ్ ఎఫ్ఎల్ఎన్ చేపట్టామని అన్నారు. ప్రభుత్వ పాఠశాలలు ప్రైవేటు పాఠశాలలతో పోటీ పడే విధంగా తీర్చిదిద్దుతామని చెప్పారు.

నారా లోకేశ్ ను కలిసిన బండ్ల గణేష్

ప్రముఖ సినీ నటుడు, నిర్మాత బండ్ల గణేశ్ గురువారం రాష్ట్ర మంత్రి, టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేశ్‌తో మర్యాదపూర్వకంగా సమావేశమయ్యారు.

ఉండవల్లిలోని లోకేశ్ నివాసంలో ఈ భేటీ జరిగింది. ఈ సందర్భంగా, ఇటీవల తాను పూర్తి చేసిన 'సంకల్ప పాదయాత్ర' గురించి మంత్రికి బండ్ల గణేశ్ వివరంగా తెలిపారు.షాద్‌నగర్ నుంచి తిరుమల వరకు 535 కిలోమీటర్ల పాటు 23 రోజుల పాటు సాగిన తన పాదయాత్ర అనుభవాలను, దాని వెనుక ఉన్న ఉద్దేశాన్ని లోకేశ్‌తో పంచుకున్నారు. అనంతరం, శ్రీవారి దర్శనం తర్వాత స్వీకరించిన తీర్థ ప్రసాదాన్ని లోకేశ్‌కు అందజేశారు. ఇరువురు నేతలు పలు అంశాలపై హృద్యంగా మాట్లాడుకున్నట్టు తెలిసింది.

అంతకుముందు బండ్ల గణేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబును కూడా కలిశారు. ఏపీ అసెంబ్లీలోని సీఎం ఛాంబర్‌లో ఈ సమావేశం జరిగింది. చంద్రబాబు జైలు నుంచి విడుదల కావాలని తాను మొక్కుకున్న మొక్కును తీర్చుకోవడానికే ఈ పాదయాత్ర చేపట్టానని బండ్ల గణేశ్ తెలిపారు. ఈ సందర్భంగా సీఎం ఆయన్ను ఆత్మీయంగా పలకరించి, పాదయాత్ర విశేషాలను అడిగి తెలుసుకున్నారు. బండ్ల గణేశ్ అందించిన తిరుమల ప్రసాదాన్ని స్వీకరించారు

# అంగన్వాడీలపై వేధింపులు మానుకోవాలి

## శ్రీకాళహస్తి సిడిపిఓపై చర్యలు తీసుకోవాలి

## జిల్లా కలెక్టర్ కు సీఐటీయూ నేతల విజ్ఞప్తి



తిరుపతి జిల్లాలో అంగన్వాడీల పై రోజు రోజుకు వేధింపులు పెరుగుతున్నాయని, వారికి రక్షణ కల్పించాలని తిరుపతి జిల్లా కలెక్టర్ కు సిఐటియు నేతలు వినతిపత్రం సమర్పించారు. శుక్రవారం నాటి ఉదయం జిల్లా కలెక్టరేట్ లో సిఐటియు నేతలు కలెక్టర్ కు జిల్లాలో నెలకొని ఉన్న పరిస్థితులను వివరించారు. అధికార పార్టీ నేతల అండదండలతో కొందరు రెచ్చిపోయి వ్యవహరిస్తున్నారని, అంగన్వాడీ కార్యకర్తలకు రక్షణ కల్పించాలని కోరారు. అధికార పార్టీ నేతల అడుగులకు మడుగులు వత్తుతూ అంగన్వాడీల జీవితాలతో చెలగాటమాడుతున్న శ్రీకాళహస్తి ప్రాజెక్టు సిడిపిఓ శాంతి దుర్గపై కఠిన చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ వెంకటేశ్వర్ కు సిఐటియు రాష్ట్ర ఉపాధ్యక్షులు కందారపు మురళి, జిల్లా అధ్యక్షులు ఎస్ జయచంద్ర, సిఐటియు నేతలు వి. నాగరాజు, రాధాకృష్ణ లు వినతిపత్రం సమర్పించారు. తాజాగా శ్రీకాళహస్తి ప్రాజెక్టు ఎంపేడు సెక్టార్ అంగన్వాడి కార్యకర్త పి. సౌజన్య పై ఎంపేడు గ్రామంలోని అధికార పార్టీకి చెందిన ఈశ్వర్ రెడ్డి అనే వ్యక్తి వేధింపులకు పాల్పడుతూ ఇబ్బంది పెడుతున్నాడని... దీనికి అధికార పార్టీ నేతలు తానా తందానా అంటూ వ్యవహరించటం దారుణమని కలెక్టర్ దృష్టికి తీసుకువచ్చారు.ఇద్దరు పసిపిల్లలతో ఒంటరి మహిళగా జీవిస్తున్న సౌజన్య పట్ల అధికార పార్టీ నేతలు మూకుమ్మడి దౌర్జన్యాలకు పాల్పడడం సమంజసం కాదని, వారి దౌర్జన్యాలకు వత్తాసుగా సిడిపిఓ ... ఓ మహిళ అయి సహకరించటం మరింత అన్యాయమని ఆరోపించారు. సౌజన్యకు నోటీసులు ఇవ్వకుండానే ఇప్పటికే రెండు నోటీసులు ఇచ్చినట్టుగా రికార్డులు సృష్టించారని, అనవసర వివాదాలను ఆమె చుట్టూ సృష్టించడమే కాకుండా స్వయంగా ఐసిడిఎస్ అధికారులు ప్రాజెక్ట్ స్థాయిలో కక్ష్య కట్టి వ్యవహరిస్తున్నారని, వీటిపై సమగ్ర విచారణ జరిపించాలని అధికార పార్టీ నేతలకు అధికారి అయ్యుండి సహకరిస్తున్న సిడిపిఓపై కఠిన చర్యలు తీసుకోవాలని వినతి పత్రంలో పేర్కొన్నారు. జరిగిన ఘటనలపై సమగ్ర విచారణ జరిపిస్తామని బాధితులకు న్యాయం చేయటానికి కృషి చేస్తామని జిల్లా కలెక్టర్ హామీ ఇచ్చారు.

# క్యాన్సర్ చికిత్సలో ఇమ్యునోథెరపీ వినియోగంపై లోక్‌సభలో ఎంపీ మద్దిల గురుమూర్తి ప్రశ్న

దేశంలో రోజురోజుకీ క్యాన్సర్ మహమ్మారి పెరుగుతున్న నేపథ్యంలో క్యాన్సర్ చికిత్సలో ఇమ్యునోథెరపీ వినియోగంపై తిరుపతి లోక్‌సభ సభ్యులు మద్దిల గురుమూర్తి శుక్రవారం పార్లమెంట్‌లో కీలకమైన ప్రశ్నను లేవనెత్తారు. ప్రభుత్వ ఆమోదిత వైద్య మార్గదర్శకాల ప్రకారం ఇమ్యునోథెరపీకి అనుమతి ఉందా, ప్రభుత్వ ఆసుపత్రుల్లో ఈ చికిత్స అందుబాటులో ఉందా, అలాగే దీనికి సంబంధించిన ప్రోటోకాల్స్, రోగుల అర్హత ప్రమాణాలు, పర్యవేక్షణ వ్యవస్థల వివరాలు ఏమిటి అనే అంశాలపై ఆయన కేంద్ర ఆరోగ్య, కుటుంబ సంక్షేమ మంత్రిత్వ శాఖను ప్రశ్నించారు.ఈ ప్రశ్నకు సమాధానంగా కేంద్ర ఆరోగ్య మరియు కుటుంబ సంక్షేమ శాఖ సహాయ మంత్రి ప్రతాపరావు జాదవ్ లోక్‌సభలో లిఖితపూర్వక సమాధానం ఇచ్చారు. భారత ప్రభుత్వం ఆధ్వర్యంలో పనిచేస్తున్న ఇండియన్ కౌన్సిల్ అఫ్ మెడికల్ రీసెర్చ్ ఊపిరితిత్తుల క్యాన్సర్ చికిత్స, పాలియేటివ్ కేర్‌కు సంబంధించి శాస్త్రీయ పరిశోధనలు, క్లినికల్ ట్రయల్స్, నిపుణుల అధ్యయనాలు మరియు అంతర్జాతీయ ప్రమాణాలను ఆధారంగా చేసుకుని జాతీయ స్థాయి మార్గదర్శకాలు రూపొందించినట్లు తెలిపారు.ఈ మార్గదర్శకాలు క్యాన్సర్ నిర్ధారణ, చికిత్స, ఉపశమన సంరక్షణకు ప్రామాణికమైన, శాస్త్రీయ విధానాన్ని నిర్దేశిస్తాయని తెలిపారు. దేశవ్యాప్తంగా చికిత్సలో ఏకరీతిని తీసుకురావడం, నాణ్యతను మెరుగుపరచడం లక్ష్యమని వెల్లడించారు. మొత్తం 15 సిఫారసులతో రూపొందించిన ఈ మార్గదర్శకాలలో అనుకూల రోగులలో కీమోథెరపీ మాత్రమే ఇవ్వడం కంటే ఇమ్యునోథెరపీని మాత్రమే లేదా ఇతర ఔషధాలతో కలిపి ఇవ్వడం మెరుగైన ఫలితాలను ఇస్తుందని సూచించినట్లు మంత్రి తెలిపారు.అవసరమైన మౌలిక వసతులు, శిక్షణ పొందిన వైద్య నిపుణులు, ఆమోదిత ఔషధాలు అందుబాటులో ఉన్న కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ తృతీయ శ్రేణి ఆసుపత్రుల్లో ఇమ్యునోథెరపీ సేవలు అందిస్తున్నట్లు కేంద్రం పేర్కొంది. రోగుల అర్హత ప్రమాణాలు, చికిత్స విధానాలు, దుష్ప్రభావాల పర్యవేక్షణ విధానం ఫలితాల సమీక్షకు సంబంధించిన విధివిధానాలు జాతీయ స్థాయి ఊపిరితిత్తుల క్యాన్సర్ సాక్ష్యాధార మార్గదర్శకాలలో స్పష్టంగా పొందుపరచినట్లు వెల్లడించారు.లోక్‌సభలో ఈ అంశాన్ని ప్రస్తావించిన ఎంపీ గురుమూర్తి, క్యాన్సర్ వంటి ప్రాణాంతక వ్యాధుల చికిత్సలో ఆధునిక వైద్య పద్ధతులు సామాన్యులకు అందుబాటులోకి రావాలని, ముఖ్యంగా ప్రభుత్వ ఆసుపత్రుల్లో ఈ చికిత్స మరింత విస్తరించాల్సిన అవసరం ఉందని అభిప్రాయపడ్డారు.

# భారీగా పెరిగిన గులాబీ హవా

హైదరాబాద్ ఫిబ్రవరి 13 తెలంగాణలోని 7 నగరపాలక సం స్థలు , 116 పురపాలికల్లో ఓట్ల లెక్కింపు కొనసాగుతోంది. 123 కేంద్రాల్లో లెక్కింపు చేపట్టగా..మొదట పోస్టల్ బ్యాలెట్లను లెక్కించారు. అనంతరం సాధారణ ఓట్ల లెక్కింపు ప్రక్రియ కొనసాగుతోంది. వెబ్‌కాస్టింగ్, 144 సెక్షన్ మధ్య పకడ్బందీగా ఏర్పాట్లు చేశారు. మధ్యాహ్నం కల్లా పురపాలికలు, సాయంత్రానికి కార్పొరేషన్ల ఫలితాలు వెలువడనున్నాయి.మేడ్చల్ జిల్లా అలియాబాద్ మున్సిపాలిటీలో హంగ్ ఏర్పడింది. ఇక్కడ మె?త్తం 20 వార్డులు ఉండగా.. ఏ పార్టీకి మెజార్టీ రాలేదు. కాంగ్రెస్ 8 , బీఆర్ఎస్ 7, బీజేపీ 3, ఇతరులు 2 చోట్ల విజయం సాధించారు. దీంతో అక్కడ క్యాంపు రాజకీయాలు మెదలయ్యాయి. ఇండిపెండెంట్ అభ్యర్థి కోసం కాంగ్రెస్, బీజేపీ తోపులాట చేసుకోగా.. వివాదం చోటు చేసుకుంది. దీంతో పోలీసులు లాఠీఛార్జ్ చేశారు.ఉమ్మడి వరంగల్, ఉమ్మడి నల్గొండ, ఉమ్మడి ఖమ్మం జిల్లాలో కాంగ్రెస్ హవా కొనసాగుతోంది. స్పష్టమైన ఆధిక్యంతో మెజార్టీ మున్సిపాలిటీలను హస్తం పార్టీ తన ఖాతాలో వేసుకుంది. దీంతో కాంగ్రెస్ శ్రేణులు సంబరాల్లో మునిగిపోయాయి. గాంధీ భవన్ వద్ద ఆ పార్టీ నేతలు బాణాసంచా కాలుస్తూ, మిఠాయిలు పంచుకున్నారు.

బీఆర్ఎస్ దక్కించుకున్న మున్సిపాలిటీలు ఇవే..

మున్సిపల్ ఫలితాల్లో ఇప్పటి వరకు కాంగ్రెస్ 27 స్థానాలు దక్కించుకుంది. ఇప్పటి వరకు 33 మున్సిపాలిటీలకు లెక్కింపు పూర్తి కాగా.. కాంగ్రెస్ 27, బీఆర్ఎస్ 6 చోట్ల విజయం సాధించాయి. తొర్రూరు, ఇంద్రేశం, ఐజ, గుమ్మడిదల, గడ్డిపోతారం, క్యాతన్‌పల్లిలో మున్సిపాలిటీలను బీఆర్ఎస్ దక్కించుకుంది. కోహిర్, కేసముద్రం, అలంపూర్‌లో ఏ పార్టీకి మెజార్టీ రాకపోవటంతో హంగ్ ఏర్పడింది.

ఖమ్మంలో కాంగ్రెస్ జోరు

ఉమ్మడి ఖమ్మం జిల్లాలో కాంగ్రెస్ జోరు కొనసాగుతోంది. డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క సొంత మున్సిపాలిటీ మధిరతో పాటు అశ్వరావుపేట మున్సిపాలిటిని ఆ పార్టీ హస్తగతం చేసుకుంది. వైరా, ఇల్లందులోనూ కాంగ్రెస్ పార్టీ కైవసం చేసుకుంది. ఇక నాగర్ కర్నూల్, కొల్లాపూర్ మున్సిపాలిటీలను కాంగ్రెస్ కైవసం చేసుకుంది. కేటీఆర్ సొంత మున్సిపాలిటీ సిరిసిల్లలో బీఆర్ఎస్ అధిక్యంలో ఉంది.

నిజామాబాద్ జిల్లాలోనూ కాంగ్రెస్ సత్తా

ఉమ్మడి నిజామాబాద్ జిల్లాలోనూ కాంగ్రెస్ ముందంజలో నిలిచింది. బాన్సువాడ, కామారెడ్డి రెండు మున్సిపాలిటీలను ఆ పార్టీ కైవసం చేసుకుంది. మిగిలిన మెజార్టీ వార్డుల్లోనూ ఆ పార్టీ అభ్యర్థులే లీడ్‌లో కొనసాగుతున్నారు.

నల్గొండ జిల్లాలో కాంగ్రెస్ హవా

ఉమ్మడి నల్గొండ జిల్లాలో కాంగ్రెస్ పార్టీ సత్తా చాటింది. ఇప్పటి వరకు వెల్లడైన ఫలితాల ప్రకారం.. 4 మున్సిపాలిటీలను ఆ పార్టీ కైవసం చేసుకుంది. నందికొండతో పాటు హాలియా, చండూరు, చిట్యాల మున్సిపాలిటీల్లో మెజార్టీ వార్డులు దక్కించుకొని ఛైర్మన్ పీఠాలను దక్కించుకున్నాయి.

నందికొండ మున్సిపాలిటీ కాంగ్రెస్ హస్తగతం

ఉమ్మడి నల్గొండ జిల్లాలోని నందికొడం మున్సిపాలిటీని కాంగ్రెస్ పార్టీ దక్కించకుంది. ఇక్కడ మె?త్తం 12 వార్డులు ఉండగా.. 11 వార్డుల్లో హస్తం పార్టీ అభ్యర్థులు విజయం సాధించారు. మరో వార్డులో బీఆర్ఎస్ అభ్యర్థి విజయం సాధించారు. దీంతో ఈ మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ వశమైంది.

తొలి ఫలితం.. బీఆర్ఎస్ కైవసం

తెలంగాణ మున్సిపల్ ఎన్నికల్లో తొలి ఫలితం వచ్చేసింది. సంగారెడ్డి జిల్లా గడ్డిపోతారం మున్సిపాలిటీని బీఆర్ఎస్ కైవసం చేసుకుంది. ఈ మున్సిపాలిటీలో మె?త్తం 18 వార్డులు ఉండగా.. 14 వార్డులను బీఆర్ఎస్ కైవసం చేసుకుంది. మరో రెండు కాంగ్రెస్ సాధించగా.. రెండింటికి కౌంటింగ్ జరుగుతోంది. మ్యాజిక్ ఫిగర్ దాటడటంతో బీఆర్ఎస్ మున్సిపల్ పీఠం దక్కించుకుంది. దీంతో గులాబీ శ్రేణులు సంబరాల్లో మునిగిపోయారు.

కాంగ్రెస్ స్పష్టమైన ఆధిక్యం

ఇక ఇప్పటి వరకు వెల్లడైన ఫలితాల్లో కాంగ్రెస్ పార్టీ ముందంజలో నిలిచింది. మె?త్తం వెల్లడైన ఫలితాల్లో కాంగ్రెస్ 52 వార్డుల్లో విజయం సాధించింది. 20 స్థానాల్లో బీఆర్ఎస్, 11 స్థానాల్లో బీజేపీ, ఇతరులు 4 స్థానాల్లో విజయం సాధించారు. ప్రస్తుతం కౌంటింగ్ ఇంకా కొనసాగుతోంది.

టీడీపీ అభ్యర్థి విజయం

ఖమ్మం జిల్లా మధిరలో టీడీపీ అభ్యర్థి విజయం సాధించారు. 10వ వార్డులో ఆ పార్టీ అభ్యర్థి బోడేపూడి రేవతి గెలుపొందారు. ఇక పోస్టల్ బ్యాలెట్‌లో కాంగ్రెస్ స్పష్టమైన ఆధిక్యం సాధించింది. మెజార్టీ ఓట్లు ఆ పార్టీ అభ్యర్థులు కైవసం చేసుకున్నారు.

బోణీ కొట్టిన బీఆర్ఎస్

ఇబ్రహీంపట్నం మున్సిపాలిటీలో బీఆర్ఎస్ బోణి కొట్టింది. 11, 12, 13 మూడు వార్డుల్లోనూ ఆ పార్టీ అభ్యర్థులు విజయం సాధించారు. 12 వార్డులో బీఆర్ఎస్ అభ్యర్థి 100 ఓట్ల మెజార్టీతో విజయం సాధించారు. యాదగిరిగుట్ట మున్సిపాలిటీ 1వ వార్డులో బీజేపీ అభ్యర్థి విజయం సాధించారు. సంగారెడ్డి జిల్లా ఇంద్రేశం మున్సిపాలిటీ 15వ వార్డులో కాంగ్రెస్ అభ్యర్థి విజయం సాధించారు.

పోస్టల్ బ్యాలెట్‌లో కాంగ్రెస్ లీడ్

పోస్టల్ బ్యాలెట్‌లో కాంగ్రెస్ లీడ్‌లో కొనసాగుతోంది. నాగర్ కర్నూల్, మధిర, సంగారెడ్డి మున్సిపాలిటీల్లో కాంగ్రెస్ పార్టీ స్పష్టమైన ఆధిక్యం సాధించింది. నిర్మల్, ఖానాపూర్, ఆదిలాబాద్ పోస్టల్ బ్యాలెట్‌లో బీజేపీ లీడ్‌లో కొనసాగుతోంది. ఎదులాపురం మున్సిపాలిటీలో కాంగ్రెస్ ఆధిక్యం సాధించింది. ఇబ్రహీంపట్నంలోనూ కాంగ్రెస్ పార్టీ లీడ్‌లో కొనసాగుతోంది.

సంగారెడ్డి మన్సిపాలిటీ కౌంటర్ సెంటర్‌లో కరెంట్ లేక ఇబ్బందులు

మంచిర్యాల లక్షెట్టిపేట 10 వార్డు బీజేపీ అభ్యర్థి మృతి

ఉదయం అనారోగ్యంతో మృతి చెందిన బత్తిని ఎల్లమ్మ

పలు చోట్ల ఇంకా ప్రారంభం కాని పోస్టల్ బ్యాలెట్ ఓట్ల లెక్కింపు

మె?త్తంగా 14 మంది అభ్యర్థులు ఏకగ్రీవం

కాంగ్రెస్ 12, బీఆర్ఎస్ 12 చోట్ల విజయం

ఈనెల 16న మున్సిపల్ ఛైర్మన్లు, మేయర్ల ఎన్నిక

తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా ఉత్కంఠ రేకెత్తించిన మున్సిపల్ ఎన్నికల ప్రక్రియ తుది దశకు చేరుకుంది. ఏడు నగరపాలక సంస్థల్లోని 412 డివిజన్లు, 116 పురపాలికల్లోని 2,569 వార్డుల ఓట్ల లెక్కింపు ప్రక్రియ ప్రారంభమైంది. మొత్తం 123 కేంద్రాల్లో ఉదయం 8 గంటల నుంచి అధికారులు లెక్కింపు ప్రక్రియను మొదలుపెట్టారు. మధ్యాహ్నం కల్లా మున్సిపాలిటీల ఫలితాలపై స్పష్టత రానుండగా... సాయంత్రం లోపు కార్పొరేషన్ల పూర్తి ఫలితాలు వెలువడే ఛాన్స్ ఉంది. ఈ ప్రక్రియను పారదర్శకంగా నిర్వహించేందుకు రాష్ట్ర ఎన్నికల సంఘం పకడ్బందీ చర్యలు చేపట్టింది.

# శివరాత్రి కోసం ఈషా భారీ ఏర్పాట్లు

## యోగేశ్వర లింగ మహా అభిషేకం

తిరువనంతపురం, ఫిబ్రవరి 13 15వ రోజూ రాత్రి ఈ వేడకలు ఘనంగా జరగనున్నాయి రాత్రంతా జరిగే వేడుకలు భక్తి, సంగీతం, ధ్యానం కలిసి భక్తులకు అద్భుతమైన అనుభవాన్ని అందిస్తాయి. ప్రపంచవ్యాప్తంగా 140 మిలియన్లకు పైగా ప్రేక్షకులు 100కి పైగా టీవీ ఛానెళ్లు, డిజిటల్ స్ట్రీమ్‌ల ద్వారా 23 భారతీయ, విదేశీ భాషల్లో ఈ వేడుకలకు సంబంధించిన లైవ్ స్ట్రిమింగ్ జరగనుంది.ఈ వేడుకలు ధ్యానలింగంలో పంచభూత క్రియతో ప్రారంభం కానున్నాయి. భూమి, నీరు, అగ్ని, వాయువు, ఆకాశం అనే ఐదు మూలకాలను గౌరవించే శక్తివంతమైన శుద్ధీకరణ ఆచారం ఇది. ఆ తర్వాత లింగ భైరవి మహా యాత్ర, దివ్య స్త్రీ శక్తిని జరుపుకునే గొప్ప ఊరేగింపు జరుగుతుంది. అంతేకాదు ఆరోజు రాత్రంతా వివిధ సంగీత ప్రదర్శనలు జరుగుతాయి.మహాశివరాత్రికి ముందు ఈషా యొక్క ఉత్సాహవంతమైన భారతీయ శాస్త్రీయ సంగీతం, నృత్య ఉత్సవం ఘనంగా జరుగు జరుగుతుంది. ఇందులో భాగంగా ఫిబ్రవరి 12 సిక్కిల్ గురుచరణ్, 13న రాహుల్ దేశ్‌పాండే సంగీతం, 14న మీనాక్షి శ్రీనివాసన్ భరతనాట్యం ప్రోగ్రామ్స్ జరగనున్నాయి.ఈ సంవత్సరం మొదటిసారిగా సద్గురు స్వయంగా యోగేశ్వర లింగ మహా అభిషేకం నిర్వహించనున్నారు. ఈ పవిత్ర జీవ శక్తి రూపంతో అనుసంధానం కావడానికి ప్రపంచవ్యాప్త భక్తులకు ఉంచితంగా అవకాశం కల్పించనున్నారు. అలాగే ఈషా యోగా సెంటర్‌లో ఉన్న 112 అడుగుల అదియోగి దివ్య దర్శనం భక్తులకు లభించనుంది. ఈ సందర్భంగా సద్గురు యోగా ఆరంభ కథను వివరించనున్నారు.ప్రపంచవ్యాప్త ఉన్న శివయ్య భక్తులు ఈషా యోగా సెంటర్‌లో లేదా ఆన్‌లైన్ లైవ్‌స్ట్రీమ్ ద్వారా రాత్రంతా జాగరణ చేయవచ్చు. సాయంత్రం 6 గంటల నుండి 12 గంటల పాటు సద్గురు యూట్యూబ్ ఛానెల్, ప్రధాన మీడియా నెట్‌వర్క్‌లలో 23 భాషల్లో ఈ లైవ్ స్ట్రీమింగ్ అందుబాటులో ఉండనుంది.

# వివేక్ కి షాక్...

హైదరాబాద్ ఫిబ్రవరి 13 తెలంగాణ మున్సిపల్ ఎన్నికల ఫలితాలు మంత్రి వివేక్ వెంకటస్వామికి ఊహించని షాక్ ఇచ్చాయి. ఆయన సొంత నియోజకవర్గ పరిధిలోని క్యాతనపల్లి మున్సిపాలిటీలో కాంగ్రెస్ పార్టీ ఓడిపోయింది. ఆ స్థానాన్ని ప్రతిపక్ష బీఆర్ఎస్ పార్టీ కైవసం చేసుకుంది. హోరాహోరీగా సాగిన ఈ ఎన్నికల ఫలితాల్లో అధికార కాంగ్రెస్ పార్టీకి గట్టి ఎదురుదెబ్బ తగిలింది. బీఆర్ఎస్, సీపీఐ పార్టీలు ముందస్తు పొత్తుతో ఎన్నికలకు వెళ్లటం కలిసి వచ్చింది. క్యాతనపల్లిలో మె?త్తం 22 వార్డులు ఉండగా.. ఈ రెండు పార్టీలు 14 వార్డులు కైవసం చేసుకున్నాయి. దీంతో వారికి మున్సిపల్ పీఠం దక్కించుకోవడం ఈజీ అయింది. బీఆర్ఎస్ 10 వార్డులు, కాంగ్రెస్ 7 వార్డులు, సీపీఐ 4 వార్డులు, ఇండిపెండెంట్ ఒక వార్డులో విజయం సాధించారుఇక మరో మంత్రి అడ్లూరి లక్ష్మణ్ సత్తా చాటారు. జగిత్యాల జిల్లా ధర్మపురి మున్సిపాలిటీలో కాంగ్రెస్ క్లీన్‌స్వీప్ చేసింది. ధర్మపురి మున్సిపాలిటీలో మొత్తం 15 వార్డులు ఉండగా.. 15కు 15 కాంగ్రెస్ అభ్యర్థులు గెలుపొందారు. పెద్దపల్లి జిల్లాలోని మొత్తం 3 మున్సిపాలిటీలు కాంగ్రెస్ కైవసం చేసుకుంది. పెద్దపల్లి, సుల్తానాబాద్, మంథని మున్సిపాలిటీలు కాంగ్రెస్ ఖాతాలో చేరాయి. మంత్రి శ్రీధర్ బాబు ప్రాతినిధ్యం వహిస్తున్న మంథనిలోని 13 వార్డుల్లో కాంగ్రెస్ 11, బీఆర్ఎస్ 1, ఇతరులు 1 స్థానాల్లో గెలుపొందారు. పెద్దపల్లిలో 36 వార్డులు ఉండగా.. కాంగ్రెస్ 27, బీఆర్ఎస్ 1, బీజేపీ 1, ఇతరులు 7 స్థానాల్లో గెలిచారు.ఇక జగిత్యాల జిల్లా రాయికల్ మున్సిపాలిటీలో ఏ పార్టీకి మ్యాజిక్ ఫిగర్ దక్కలేదు. రాయికల్‌లో మొత్తం 12 వార్డుల్లో 5 వార్డులను బీజేపీ గెలుచుకుంది. చెరో మూడు వార్డులు కాంగ్రెస్, బీఆర్ఎస్ అభ్యర్థులు గెలుచుకున్నారు. ఇదిలా ఉండగా.. బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ ప్రాతినిధ్యం వహిస్తోన్న నియోజకవర్గంలోని.. సిరిసిల్ల మున్సిపాలిటీలో బీఆర్ఎస్ భారీ విజయం సాధించింది. అధికార కాంగ్రెస్ పార్టీకి షాకిస్తూ.. బీఆర్ఎస్ అభ్యర్థులు ఘన విజయం సాధించారు. అత్యధిక స్థానాల్లో బీఆర్ఎస్ అభ్యర్థులు గెలుపొందారు. సిరిసిల్లలో మొత్తం 39 వార్డులకు జరిగిన ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ 27 స్థానాలను కైవసం చేసుకుంది. మ్యాజిక్ ఫిగర్ 20 కాగా.. భారీ మెజారిటీతో మున్సిపల్ పీఠాన్ని దక్కించుకుంది. ప్రత్యర్థి పార్టీలైన కాంగ్రెస్ 6 స్థానాలకు పరిమితం కాగా.. బీజేపీ 5 స్థానాలు, ఒక చోట స్వతంత్ర అభ్యర్థి విజయం సాధించారు.

# భవన్స్ న్యూ సైన్స్ కాలేజ్ లో విజయవంతంగా క్యాంపస్ ప్లేస్మెంట్ డ్రైవ్



హైదరాబాద్,ఫిబ్రవరి 13: నారాయణగూడ భవన్స్ న్యూ సైన్స్ కాలేజ్, కాగ్నిజెంట్ టెక్నాలజీ సొల్యూషన్స్ సహకారంతో, TASK (తెలంగాణ అకాడమీ ఫర్ స్కిల్ అండ్ నాలెడ్జ్) మద్దతుతో తన క్యాంపస్ ప్లేస్మెంట్ డ్రైవ్ విజయవంతంగా నిర్వహించింది.భవన్స్ న్యూ సైన్స్ కాలేజ్ మరియు వివిధ ఇతర కళాశాలల విద్యార్థులతో సహా మొత్తం 120 మంది పాసైన విద్యార్థులు నియామక ప్రక్రియలో పాల్గొన్నారు. రాత పరీక్షలు మరియు వ్యక్తిగత ఇంటర్వ్యూల తర్వాత, లి48 మంది అభ్యర్థులను షార్టిస్ట్ చేశారు.భవన్స్ న్యూ సైన్స్ కాలేజ్ ప్రిన్సిపాల్ డా. పేరాల కృష్ణారావు మాట్లాడుతూ, ప్లేస్మెంట్ సెల్ విద్యార్థుల ఉపాధి నైపుణ్యాలను పెంపొందించడానికి క్రమబద్ధమైన శిక్షణ మరియు సమగ్ర కెరీర్ మార్గదర్శకత్వాన్ని అందిస్తూనే ఉందని పేర్కొన్నారు. క్యాంపస్-పరిశ్రమ సహకారాన్ని బలోపేతం చేయడంలో మరియు విద్యార్థులకు కెరీర్ అవకాశాలను విస్తరించడంలో ప్లేస్మెంట్ డ్రైవ్ విజయవంతంగా నిర్వహించడం మరో ముఖ్యమైన మైలురాయి అని ఆయన నొక్కి చెప్పారు.ప్లేస్మెంట్ సెల్ ఆధ్వర్యంలో, భవన్స్ న్యూ సైన్స్ కాలేజ్ విద్యార్థులకు ఉపాధి అవకాశాలను సృష్టించడానికి ప్రసిద్ధ సంస్థలతో క్రమం తప్పకుండా సమన్వయం చేసుకుంటుంది. ప్రతి సంవత్సరం ఇటువంటి ప్లేస్మెంట్ డ్రైవ్లను స్థిరంగా సులభతరం చేయడం ద్వారా, కళాశాల కెరీర్ అభివృద్ధిని పెంపొందించడం మరియు దాని విద్యార్థులకు ఉజ్వలమైన వృత్తిపరమైన భవిష్యత్తును నిర్ధారించడం అనే లక్ష్యం వైపు క్రమంగా ముందుకు సాగుతోంది.

# పేద కార్మికుని అంత్యక్రియలకు వెస్సో సహాయం




కాకినాడ ఫిబ్రవరి 13 కాకినాడజగన్నాధపురం లో నివాసం ఉండే చందులూరి గిరీష్ కుమార్(55) రిక్షా మరియు ఆటో రిపేర్లు చేసుకుంటూ జీవనం సాగించేవారు. వారికి సంతానం లేదు. గత రెండు సంవత్సరములు గా ఆరోగ్యం సరిలేక గిరీష్ కుమార్ పనికి వెళ్లడం లేదు. కొద్ది రోజుల క్రితం గిరీష్ కుమార్ అనారోగ్యంతో శివైక్యం చెందారు. ఆర్థిక పరిస్థితుల వలన భర్త అంత్యక్రియలు పూర్తి చేయలేని పరిస్థితుల్లో స్థానిక సంక్షేమ సంఘం ద్వారా వెస్సో గురించి తెలుసుకుని, అతని భార్య సత్య గౌరీ(55) ఆర్థిక సహాయం కొరకు వెస్సో ట్రస్టును ఆశ్రయించారు.

వెస్సో ట్రస్టీలు గౌరవ దాతల సహకారంతో సత్య గౌరీ కి పది వేల రూపాయిల సహాయం అందజేశారు.

# తిలక్ న్యాయవాది పై పోలీసుల ధమనకాండ ను నిరసిస్తూ రెండవరోజు న్యాయవాదులు విధులు బహిష్కరణ



గోదావరిఖని ఫిబ్రవరి13 అనోసియేషన్మార్కాపురం తిలక్ న్యాయవాది గారి పై పోలీసుల ధమనకాండ మరియు దాడిని నిరసిస్తూ రెండవరోజు కూడా గోదావరిఖని బార్ అసోసియేషన్ న్యాయవాదులు విధులు బహిష్కరించారు.

నిన్నటి రోజు బార్ అసోసియేషన్ జనరల్ బాడీ సమావేశం తీర్మానం ప్రకారం న్యాయవాది మార్కాపురం తిలక్ గారి పై దాడి చేసిన వన్ టౌన్ సిఐ గన్ మెన్ మరియు న్యాయవాదుల పట్ల అనుచితంగా ప్రవర్తించిన గోదావరిఖని వన్ టౌన్ సిఐ పై చర్య తీసుకోవాల్సిందిగా అధిక సంఖ్యలో న్యాయవాదులు తరలి వెళ్లి ఈరోజు రామగుండం పోలీస్ కమిషనర్ ని కలిసి వినతి పత్రం ఇవ్వడం జరిగింది అందుకు వారు సానుకూలంగా స్పందించారు.

తదనంతరం బార్ అసోసియేషన్ హాలులో నిర్వహించిన న్యాయవాదుల విస్తృతస్థాయి సమావేశంలో మార్కాపురం తిలక్ న్యాయవాది గారి పై దాడి చేసిన వన్ టౌన్ గన్ మెన్ మరియు న్యాయవాదుల పట్ల అనుచితంగా ప్రవర్తించిన వన్ టౌన్ సిఐ ఇంద్రసేనారెడ్డి పై కఠిన చర్యలు చేపట్టాలని వారిపై చర్యలు తీసుకునే వరకు విధులకు బహిష్కరణకు పిలుపునివ్వడం జరిగింది.

సోమవారం లోగా రామగుండం పోలీస్ కమిషనర్ గారి నుండి సరియైన స్పందన రాకపోతే సోమవారం విధులకు దూరంగా ఉండి తదుపరి కార్యాచరణ కార్యక్రమాలు నిర్వహించాలని సమావేశంలో తీర్మానించారు.

ఈ కార్యక్రమంలో అధ్యక్ష కార్యదర్శులు తౌటం సతీష్ సిరిగ సంజయ్ కుమార్ ఉపాధ్యక్షులు దేశెట్టి అంజయ్యా కోశాధికారి ఎండి ఉమర్ జాయింట్ సెక్రెటరీ ముచ్చకుర్తి కుమారస్వామి సీనియర్ కార్యవర్గ సభ్యుడు పంగ శంకర్ కార్యవర్గ సభ్యులు శోభ సభ శ్రీలత సీనియర్ న్యాయవాదులు జాగిరి రాజయ్య పాత అశోక్ చందల శైలజ పూర్మ శ్రీనివాస్ శాంతన్ కుమార్ సీతాకారి చంద్రశేఖర్ గుళ్ళ రమేష్ రామటెంకీ శ్రీనివాస్ వేల్పుల అరుణ్ పులిపాక ప్రవీణ్ వెంకటేష్ పోయిల సాగర్ విక్రమ్ సింగ్ తదితర సీనియర్ మరియు జూనియర్ న్యాయవాదులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# వైభవంగా ఉత్సవమూర్తుల చల ప్రతిష్ట

రాయచోటి, అన్నమయ్య జిల్లా రాయచోటి నియోజకవర్గం లోని సంబేపల్లి మండలంలోని మోటకట్ల లోని శ్రీ వెంకట శివ సాయి ఆలయంలో శుక్రవారం ఉత్సవమూర్తుల చల ప్రతిష్ట మహోత్సవ కార్యక్రమాలు వైభవంగా నిర్వహించారు.. వేద పండితులు ప్రణవ కుమార శర్మ ఆధ్వర్యంలో బృంద సభ్యులు శివపార్వతులు, సీతారామ లక్ష్మణ ఆంజనేయ స్వామి, రాజరాజేశ్వరి దేవి, వెంకటేశ్వర స్వామి, శ్రీదేవి, భూదేవి, గంగమ్మ ఉత్సవమూర్తుల విగ్రహాలకు చలప్రతిష్ట చేశారు. సకల దేవతల సమూహంగా విరాజిల్లుతున్న మోటకట్ల శివ సాయి ఆలయంలో గతంలోనే మూలవిరాట్యులను ప్రతిష్ట చేశారు . ప్రతి రోజూ భక్తులు ఆలయానికి తరలివచ్చి భక్తి శ్రద్ధలతో నిత్య పూజలు, అర్చనలు, అభిషేకాలు జరుపుకుంటూ ఉంటారు. ఈ మూల విరాట్యులకు ప్రతిరూపంగా సుందరమైన ఉత్సవమూర్తులకు ఆగమ శాస్త్ర ప్రకారం పూజలు జరిపించారు. మూడు రోజులపాటు హోమాలు, అభిషేకాలు, అర్చనలు ఘనంగా నిర్వహించారు. శుక్రవారం మహాకుంభాభిషేకం భక్తిశ్రద్ధలతో జరిపించారు. ఈ మహోన్నతమైన కార్యక్రమానికి చుట్టుపక్కల గ్రామాల నుంచి వందలాది మంది భక్తులు తరలివచ్చి కుంబాభిషేకం కార్యక్రమంలో పాల్గొని పూజలు చేసి తరించారు .తీర్థ ప్రసాదాలను పంపిణీ చేశారు. అనంతరం ఆలయ నిర్మాణ కర్త స్వర్గీయ పివి సుబ్బారెడ్డి వాసుదేవమ్మల కుమారులు వెంకటనాథరెడ్డి, రామచంద్రారెడ్డి, అమర్నాథరెడ్డి, జగన్నాథ రెడ్డి లు అన్నదాన కార్యక్రమం పెద్ద ఎత్తున ఏర్పాటు చేశారు.

# విశాఖలో జీరో వేస్ట్ లిట్టర్ గవర్నెన్స్ కార్యక్రమం

విశాఖపట్నం చెత్త రహిత పాలనకు ప్రజలు అందరూ సహకారం అందించాలి అని స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ డైరె క్టర్ నాగలక్ష్మి అన్నారు.విశాఖ మద్దిలపాలెం లో శ్రీ భావన విద్యా నికేతన్ కరస్పాండెంట్ శ్యామ్ కుమార్ అధ్యక్షతన గ్రీన్ క్లైమేట్ టీం, స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్, ఎస్ ఆర్ యు - జి విఎంసి లో నేతృ త్వంలో స్వచ్ఛాంధ్ర -స్వర్ణాంధ్ర కార్పొరేషన్ లో చెత్త రహిత పరి పాలన జీరో వేస్ట్ లిట్టర్ గవర్నెన్స్ కార్యక్రమం నిర్వహించడం జరి గింది. ఈ కార్యక్రమంలో ఆమె మాట్లాడుతూ మన దేశానికి ఆదర్శంగా ఆంధ్రప్రదేశ్ ను తీర్చి దిద్దాలని కోరారు. విద్యార్థులు అందరూ పర్యావరణ హితంగా జీవించాలని కోరుతూ అవగాహన కల్పించారు. మేధావులు సహకారం అందించాలన్నారు.

ఈ కార్యక్రమంలో స్వచ్ఛాంద కార్పొరేషన్ విశాఖపట్నం జిల్లా ఐసిసి కోఆర్డినేటర్ శృతి శ్రీ మాట్లా డుతూ విద్యార్థులు, మహి ళలు, నగరవాసులు అందరూ చెత్త రహిత నగరంగా విశాఖ మహా నగరాన్ని తీర్చి దిద్దడానికి కంక ణబద్ధులై జీవించా లని కోరారు. మన అందమైన నగరాన్ని ఒక సుంద రమైన విధంగా తీర్చి దిద్దాలని కోరారు. వంటింటి వ్యర్థాలతో ఎరువు తయారు చేసి ఎవరి ఇంటి వద్ద వారె కూరగా యలు, ఆకుకూరలు, పండ్లు పండించడం అవసరం అని వివరించారు.

# రోడ్డు ప్రమాదంలో యువకుడు మృతి...



కొలిమిగుండ్ల మండలంలోని తిమ్మనాయనపేట నాగిశెట్టిపల్లె గ్రామాల మధ్య ఉన్న వీర హౌస్ గోడౌన్ వద్ద కారు బైక్ ను ఢీకొనడంతో బైకులో ప్రయాణిస్తున్న నాగాంజనేయులు అనే యువకుడు అక్కడికక్కడే రోడ్డు ప్రమాదంలో మృతి చెందాడు. మృతుని స్వగ్రామం కొలిమిగుండ్ల మండలం అంకిరెడ్డి పల్లె గ్రామ వాసిగా పోలీసులు గుర్తించారు. విషయం తెలుసుకున్న మృతుని కుటుంబ సభ్యులు సంఘటన స్థలానికి చేరుకొని మృతదేహం పై పడి బోరుమని విలపించారు. మృతుని కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టారు.

# జర్నలిస్టుల సేవా కార్యక్రమాలపై ప్రశంసల జల్లులు కురిపించిన ఎంఈఓ



ఆళ్లగడ్డ ప్రజలకు, ప్రభుత్వానికి మధ్య వారధిగా ఉంటూ సమాజంలో నిత్యం ఎంతో బిజీగా ఉండే జర్నలిస్టులు కూడా సామాజిక స్పృహతో ఇలాంటి సేవా కార్యక్రమాలకు ముందుకు రావడం ఎంతో ఆనందంగా ఉందని దొర్నిపాడు మండల విద్యాశాఖ అధికారి (1) మనోహర్ రెడ్డి కొనియాడారు. మండల కేంద్రమైన దొర్నిపాడు లోని ఎస్సీ కాలనీకి చెందిన ప్రాథమిక పాఠశాలలో శుక్రవారం ఏపీ జర్నలిస్ట్ యూనియన్ (ంఖఏఙ) ఆధ్వర్యంలో విద్యార్థులకు భోజనం ప్లేట్లు , నిత్యావసర సరుకుల పంపిణీ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఎంఈఓ లు మనోహర్ రెడ్డి, రామచంద్రయ్య లు జర్నలిస్టులపై ప్రశంసల జల్లులు కురిపించారు. పేద విద్యార్థులు భోజనం ప్లేట్లు లేక ఇబ్బంది పడుతున్న విషయాన్ని జర్నలిస్టులు గమనించి వారికి భోజనం ప్లేట్లను పంపిణీ చేయడము ఎంతో గర్వకారణం అన్నారు.ఈ కార్యక్రమానికి సహకరించిన ప్రజ్ఞా కాలేజీ విద్యార్థులకు కూడా ఆయన ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. భవిష్యత్తులో విద్యార్థులకు మరిన్ని ఉత్తమ కార్యక్రమాలను యూనియన్ నాయకుల ఆధ్వర్యంలో నిర్వహించాలని ఎంఈఓ మనోహర్ రెడ్డి పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు పద్మావతమ్మ, పాఠశాల విద్యా కమిటీ చైర్మన్ గురువయ్య, సర్పంచ్ దేవమని రాంబాబు, ఉపాధ్యాయుల కిషోర్ బాబు వాణి స్రవంతి, ఏపీ జర్నలిస్ట్ యూనియన్ జిల్లా కార్యదర్శి ప్యాపిలి ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# శ్రీశైలంలో మహా శివరాత్రి బ్రహ్మోత్సవాలకు పటిష్ట భద్రత ఏర్పాట్లు.....

**శివరాత్రి బందోబస్తుకు వచ్చిన అధికారులతో సమావేశం ఏర్పాటు...**

**భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలుగకుండా ప్రశాంతంగా దర్శనం చేసుకునేలా చర్యలు....**

**మ్యాప్ ఆధారంగా బందోబస్తులో చేయవలసిన విధులపై సవివరంగా తెలియజేసిన జిల్లా ఎస్పీ....**




జిల్లా ఎస్పీ సునీల్ షొరాణ్ నంద్యాల జిల్లాలోని మహా పుణ్యక్షేత్రం మరియు పన్నెండు జ్యోతిర్లింగాలలో ఒకటైన శ్రీశైలం నందు మహా శివరాత్రి బ్రహ్మోత్సవాలు జరుగుచున్న నేపథ్యంలో ప్రజల (భక్తుల)భద్రత, రక్షణను దృష్టిలో ఉంచుకుని సుమారు 1782 మంది అధికారులు సిబ్బందిచే ప్రతిష్ట బందోబస్తు ఏర్పాట్లు చేయడం జరిగింది.

ఈ సందర్భంగా వివిధ జిల్లాల నుండి బందోబస్తుకు వచ్చిన అడిషనల్ ఎస్పీ మరియు డిఎస్పీలతో నేడు శ్రీశైలం పోలీస్ స్టేషన్ ఆవరణలో సమావేశం ఏర్పాటు చేసి దిశా నిర్దేశం జరిగింది.ఈ సందర్భంగా ఎస్పీ బందోబస్తును 10 సెక్టార్లుగా విభజించడం జరిగిందని ప్రతి సెక్టార్ గురించిన వివరాలను మ్యాప్ లో చూపిస్తూ చేయవలసిన విధులపై సవివరంగా తెలియజేయడం జరిగింది. అధికారులుసిబ్బంది వివరాలు ??కర్నూలు, అనంతపురం, అన్నమయ్య,



కడప జిల్లాల నుండి సుమారు 1614 మంది సివిల్ పోలీస్ అధికారులు సిబ్బంది.ఆంధ్రప్రదేశ్ స్పెషల్ పోలీస్ మరియు ఆర్ముడు రిజర్వు సిబ్బంది (ంఫ్) 34 మంది సిబ్బందితోపాటు 3 ఖీూఎ లు ఉన్నారు.??స్పెషల్ పార్టీలు 03 అనగా సిబ్బంది 24 మంది సిబ్బందితో పాటు ఖీూఎ లు 03 మంది నియమించడం జరిగింది.??బ్రహ్మోత్సవాల ప్రారంభం నుండి ముగింపు వరకు నిరంతరం కమాండ్ కంట్రోల్ ద్వారా పర్యవేక్షణ జరుగుతుంది.??సిబ్బంది మరియు అధికారులు భక్తులతో మర్యాదపూర్వకంగా మాట్లాడి వారికి మార్గ నిర్దేశం చేయాలి. ??లడ్డు కౌంటర్ల వద్ద క్యూలైన్లో భక్తులు స్వామివారి ప్రసాదం స్వీకరించేలా నిరంతరం అప్రమత్తంగా ఉండాలి. ??వాహనాల రద్దీ పెరుగుతూ ఉండడం వలన ట్రాఫిక్ అధికారులు వారి సిబ్బందికి దిశా నిర్దేశం చేస్తూ వాహనాలను రోడ్డుకు ఇరువైపులా ఉంచకుండా పార్కింగ్ ప్రదేశంలో మాత్రమే నిలుపుకునేలా చర్యలు తీసుకోవాలని జిల్లా ఎస్పీ ఆదేశించడం జరిగింది.

# మంచిర్యాల కార్పొరేషన్ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ పీఠం దక్కించుకుంది.



ప్రజాబలం మంచిర్యాల జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 13 : మంచిర్యాల కార్పొరేషన్ ఎన్నికలలో విజయం సాధించిన వారు...

1వ వార్డు శ్రీపతి కవిత 360 మెజారిటీ కాంగ్రెస్
2వ వార్డు పుట్ట యశోద కాంగ్రెస్ 137 ఓట్ల మెజారిటీ
3వ వార్డు పత్తి ప్రకృతి 62 మెజారిటీ కాంగ్రెస్,
4వ వార్డు గుమ్మడి శ్రీను బిఆర్ ఎస్,
5వ వార్డు కొత్తపల్లి రాజేశ్వరి బీజే పీ,
6వ వార్డు వనపర్తి కేతా బీజేపీ.
7వ వార్డు వేల్పుల రవీందర్ కాంగ్రెస్,
8వ వార్డు మేకలరమేష్ సింహం ఏ ఐ ఎఫ్ బి,
9 సురిమిల్ల వేణు సౌమ్య కాంగ్రెస్ 19 ఓట్లు,
10వ వార్డు రాచకొండ గోపల్ కాంగ్రెస్ 913 ఓట్ల మెజారిటీ,
11వ వార్డు సుద్దమళ్ళ హరికృష్ణ కాంగ్రెస్ 789 మెజారిటీ,
12వ వార్డు కస్తూరి రాజు బీజేపీ,
13వ వార్డు వారణాసి సమ్మయ్య బిఆర్ఎస్,
14వ వార్డు తూముల నరేష్ కాంగ్రెస్ 1674
15వ వార్డు చింతపండు శ్రీను కాంగ్రెస్ 268 మెజార్టీ,
16వ వార్డు బియ్యల త్రివేణి కాంగ్రెస్ 409 మెజార్టీ,
17వ వార్డు లగిశెట్టి రాజన్న కాంగ్రెస్,
18వ వార్డు రచమళ్ళ కమలగౌడ్ కాంగ్రెస్ 433 మెజారిటీ,
19వ వార్డు కాకుల వరలక్ష్మి కాంగ్రెస్ 266 మెజారిటీ,
20వ వార్డు గంగవరపు వెంకటేశ్వర్లు కాంగ్రెస్ 653 మెజారిటీ,
21వ వార్డు జోగులా సధనందం కాంగ్రెస్ మెజారిటీ 114,
22వ వార్డు కంకణాల రోజా కాంగ్రెస్
23వ వార్డు కర్రు శంకర్ బిఆర్ఎస్ మెజారిటీ 294,
24వ వార్డు బొడ్డు స్వప్న కాంగ్రెస్ 452 మెజారిటీ,
25వ వార్డు తోట రజిత శ్రీనివాస్ కాంగ్రెస్ 38 ఓట్ల మెజారిటీ,
26వ వార్డు ఇండిపెండెంట్ ఇర్రారెండ్ల రవి 60 ఓట్ల మెజారోటీ,
27వ వార్డు కొండ్రా రాజేశ్వరి కాంగ్రెస్
28వ వార్డు అమృత రాజ్ కుమార్ బిఆర్ఎస్.
29వ వార్డు బండారి సుధాకర్ కాంగ్రెస్ మెజారిటీ 120
30వ వార్డు కర్రే శ్రీనివాస్ కాంగ్రెస్ 700 మెజారిటీ,
31వ వార్డు తాళ్ళ సంపత్ రెడ్డి కాంగ్రెస్ మెజారిటీ,
32వ వార్డు ధరణి మధు కాంగ్రెస్ 742 మెజారిటీ,
33వ వార్డు ఎంబడి కుమార స్వామి కాంగ్రెస్ 943 మెజారీటి,
34వ వార్డు అగ్గు సాగర్ జనసేన 20 ఓట్ల మెజారిటీ,
35వ వార్డు మద్రి పుష్పలత కాంగ్రెస్ 319 మెజారిటీ,
36వ వార్డు అగల్ డ్యూటీ రాణి 193 మెజారిటీ కాంగ్రెస్,
37వ వార్డు ఖాలి ద్ కాంగ్రెస్ మెజారిటీ 707,
38వ వార్డు పుదారి విజయరాని కాంగ్రెస్ 939 మెజారిటీ,
39వ వార్డు పూదరి ప్రభాకర్ సునీత 203 మెజారిటి,
40వ వార్డు,ఆది శేషి కల 562 మెజారిటీ,
41వ వార్డు శేరి పవన్ 200 మెజారిటీ కాంగ్రెస్,
42వ వార్డు చిందం సత్యవతి కాంగ్రెస్
43వ వార్డు జ్యోతి చిలువేరు కాంగ్రెస్ మెజారిటీ 38
44వ వార్డు కోమాకుల కిషన్ 120 మెజారిటీ కాంగ్రెస్
45వ వార్డు దోమల లక్ష్మణ్ సునీత బి ఆర్ ఎస్ 106 మెజారిటీ,
46వ వార్డు పెంట రజిత కాంగ్రెస్ 600 మెజారిటీ,
47వ వార్డు వెంకట సాయి కృష్ణ 60 ఓట్లు మెజారిటీ బిఆర్ఎస్,
48వ వార్డు వేములపల్లి లక్ష్మి దుర్గ కాంగ్రెస్ 106 మెజారిటీ,
49వ వార్డు అబ్దుల్ సత్తార్ బిఆర్ఎస్ 205,
50వ వార్డు పెట్టం లక్ష్మణ్ స్వరూప 55 మెజారిటీ బిఆర్ఎస్
51వాహ వార్డు నీలి శ్రీనివాస్ స్వప్న 326 కాంగ్రెస్ మెజారిటీ,
52వ వార్డు వీరమనేని ప్రవంతి కాంగ్రెస్ 126 మెజారిటీ,
53వ వార్డు నూర్జా బేగం కాంగ్రెస్
54వ వార్డు సళ్ళ రమ్య కాంగ్రెస్
55వ వార్డు గాండ్ల సత్తమ్మ కాంగ్రెస్ 608 మెజారిటీ,
56వ వార్డు నల్ల శంకర్ కాంగ్రెస్ 62 ఓట్ల మెజారిటీ,
57వ వార్డుముకేశ్ గౌడ్ బీజేపీ 9 ఓట్లు
58వ వార్డు బోట్ల అనిత బీజేపీ 60 మెజారిటీ,
59వ వార్డు మాధంశెట్టి సత్యనారాయణ కాంగ్రెస్ 181 మెజారిటీ,
60వ వార్డు గౌస్ కాంగ్రెస్ 922 మెజారిటీ,

# చెన్నూరు మున్సిపాలిటీ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల ఘనవిజయం



ప్రజాబలం మంచిర్యాల జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 13 : 18 వార్డుల్లో కాంగ్రెస్ ఘన విజయం సాధించింది.వివిధ వార్డులలో విజయం సాధించిన అభ్యర్థుల వివరాలు.మంచిర్యాల జిల్లా చెన్నూరు మున్సిపాలిటీ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ జెండా ఎగరవేసింది మొత్తం 18 వార్డులకు గాను కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులు 11 స్థానాలలో విజయం సాధించగా టిఆర్ఎస్ పార్టీ అభ్యర్థులు 4,బిజెపి అభ్యర్థులు2,స్వతంత్ర అభ్యర్థి 1 విజయం సాధించినారు.మంత్రి వివేక్ వెంకట స్వామి,ఎమ్మెల్సీ పురాణం సతీష్,బీఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్ ఎంతో ప్రతిష్టాత్మకంగా తీసుకున్న చెన్నూరు మున్సిపాలిటీ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ విజయం సాధించి తమ సత్తా చాటుకున్నారు.వివిధ వార్డులలో విజయం సాధించిన అభ్యర్థుల వివరాలు..

1వ వార్డు పోగుల ప్రవంతి సతీష్ ఇండిపెండెంట్,
2వ వార్డు పెద్దింటి పద్మ శ్రీనివాస్ కాంగ్రెస్,
3వ వార్డు అంబటి శంకర్ కాంగ్రెస్,
4వ వార్డు పెద్యాల సాగర్ కాంగ్రెస్,
5వ వార్డు చెన్నూరి స్వప్న కాంగ్రెస్,
6వ వార్డు నాయకపు విజయ్ కాంగ్రెస్,
7వ వార్డు కోప్పుల ప్రభాకర్ బిఆర్ఎస్,
8వ వార్డు సుంకరి శిరీష కాంగ్రెస్,
9వ వార్డు సుద్దపెల్లి సుశీల్ కాంగ్రెస్,
10వ వార్డు ఎర్రబెల్లి శాంతరాణీ బీజేపీ,
11వ వార్డు ఎండీ ఇమ్రాన్ బిఆర్ఎస్,
12వ వార్డు ఎండీ పద్మా కాంగ్రెస్,
13వ వార్డు మంత్రి లక్ష్మణ్ కాంగ్రెస్,
14వ వార్డు మెడ ప్రవంతి బీ ఆర్ ఎస్,
15వ వార్డు కొమ్మేరా జయ లక్ష్మి కాంగ్రెస్,
16 వ వార్డు ముత్యాల రాజేశ్వరి బీఆర్ఎస్,
17వ వార్డు ఎండీ అజీమ్ కాంగ్రెస్,
18వ వార్డు ఏతం శివక్రిష్ణ బీజేపీ,
మున్సిపల్ ఎలక్షన్ లలో గెలుపొందారు.

## లక్షెట్టిపేట మున్సిపాలిటీ పీఠం కాంగ్రెస్ పార్టీ కైవసం.

## మొత్తం 15 వార్డ్ లలో కాంగ్రెస్ పార్టీ 11,బిఆర్ఎస్ 03, బీజేపీ 01,




ప్రజాబలం మంచిర్యాల జిల్లాలోని లక్షెట్టిపేట మున్సిపాలిటీ లో విజయం సాధించిన అభ్యర్థుల వివరాలు..

1 ) బుద్దె సిద్దార్థ ( బీజేపీ )
2)దొంత అంజలి ( కాంగ్రెస్ )
3) పెట్టం తిరుపతి( బి.ఆర్.ఎస్ )
4) మోత్కూరి రాజేశ్వరి (కాంగ్రెస్)
5) శనిగారపు చిన్నయ్య (కాంగ్రెస్)
6) తోట సువర్ణ (కాంగ్రెస్)
7) బోడరాజు (కాంగ్రెస్)
8) రాందేని జమున (బిఆర్ఎస్)
9) వద్దేపల్లి రాజలింగం (కాంగ్రెస్)
10) పెండెం పద్మ (కాంగ్రెస్)
11) సూరం చంద్రమౌళి(కాంగ్రెస్)
12) పర్వీన్ సుల్తాన్ (కాంగ్రెస్)
13) బిరుదుల సత్యనారాయణ (కాంగ్రెస్),
14) మైలారం సుధాకర్ (బి.ఆర్.ఎస్)
15) గోపే సుజాత (కాంగ్రెస్)

## జిల్లాలో ప్రశాంతంగా మున్సిపల్ ఎన్నికల ఓట్ల లెక్కింపు ప్రక్రియ

## జిల్లా ఎన్నికల అధికారి,కలెక్టర్ కుమార్ దీపక్



ప్రజాబలం మంచిర్యాల జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 13 : 2వ సాధారణ మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో ఓట్ల లెక్కింపు ప్రక్రియ జిల్లాలో ప్రశాంతంగా జరిగిందని జిల్లా ఎన్నికల అధికారి,కలెక్టర్ కుమార్ దీపక్ ఒక ప్రకటనలో తెలిపారు.శుక్రవారం జిల్లాలోని క్యాతనపల్లి మున్సిపల్ పరిధిలోని సూపర్ బజార్ ఏరియాలో గల ఆర్.కె.సి.ఓ.ఎ.క్లబ్ లో ఏర్పాటు చేసిన ఓట్ల లెక్కింపు కేంద్రాన్ని ప్రత్యేక అధికారి,మంచిర్యాల రాజస్వ మండల అధికారి శ్రీనివాస్ రావు,మున్సిపల్ కమిషనర్ మారుతి ప్రసాద్, బెల్లంపల్లి మున్సిపల్ పరిధిలోని బజార్ ఏరియాలో గల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఏర్పాటుచేసిన ఓట్ల లెక్కింపు కేంద్రాన్ని బెల్లంపల్లి ఎ.సి.పి. రవికుమార్, మున్సిపల్ కమిషనర్ సంపత్, చెన్నూర్ మున్సిపల్ పరిధిలోని చెన్నూర్ పట్టణంలో గల అటవీశాఖ కార్యాలయం వెనుక ఉన్న ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఏర్పాటుచేసిన ఓట్ల లెక్కింపు కేంద్రాన్ని జైపూర్ ఎ.సి.పి. వెంకటేశ్వర్లు, ప్రత్యేక అధికారి, జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి కిషన్, మున్సిపల్ కమిషనర్ మురళీకృష్ణ లతో కలిసి సందర్శించి ఓట్ల లెక్కింపు ప్రక్రియను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ మాట్లాడుతూ మున్సిపల్ ఎన్నికల ఓట్ల లెక్కింపు ప్రక్రియను ప్రశాంత వాతావరణంలో ఒక ఇబ్బందిగా



నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఓట్ల లెక్కింపు కొరకు మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల కౌంటింగ్ కొరకు అదనపు సిబ్బందితో కలిపి 66 మంది కౌంటింగ్ సూపర్వైజర్లు, 132 మంది కౌంటింగ్ సహాయకులు, బెల్లంపల్లి మున్సిపాలిటీకి అదనపు సిబ్బందితో కలిపి 19 మంది కౌంటింగ్ సూపర్వైజర్లు 37మంది కౌంటింగ్ సహాయకులు,చెన్నూరు మున్సిపాలిటీకి అదనపు సిబ్బందితో కలిపి 10 మంది కౌంటింగ్ సూపర్వైజర్లు,20 మంది కౌంటింగ్ సహాయకులు, క్యాతనపల్లి మున్సిపాలిటీకి అదనపు సిబ్బందితో కలిపి 24 మంది కౌంటింగ్ సూపర్వైజర్లు, 48 మంది కౌంటింగ్ సహాయకులు, లక్షెట్టిపేట మున్సిపాలిటీకి అదనపు సిబ్బందితో కలిపి 9 మంది కౌంటింగ్ సూపర్వైజర్లు, 18 మంది కౌంటింగ్ సహాయకులను రాండమైజేషన్ ప్రక్రియ ద్వారా కేటాయించడం జరిగిందని తెలిపారు. ఓట్ల లెక్కింపు ప్రక్రియ ప్రశాంత వాతావరణంలో సజావుగా సాగేలా అధికారుల సమన్వయంతో చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## నారాయణపేట మునిసిపాలిటీలో ఎవరికి దక్కని మ్యాజిక్ ఫిగర్

నారాయణ పేటమున్సిపాలిటీలో మ్యాజిక్ ఫిగర్ ఎవరికి రాలేదు. బీజేపీ 11, కాంగ్రెస్ 7, ఎంఐఎం 2, బీఆర్ఎస్ 2, స్వతంత్ర అభ్యర్థులు 2 గెలిచారు. దాంతో బీజేపీ మరో రెండు స్థానాలను గెలిచేందుకు కసరత్తు చేస్తుంది. ఎంపీ డీ కే అరుణ ఎక్స్ అఫిషియో ఒక ఓటు తో పాటు , మరో గెలిచిన అభ్యర్థిని తన వైపుకు తిప్పుకోనుంది.

# కట్టుదిట్టంగా కౌంటింగ్ ప్రక్రియ




మేడ్చల్ -- మల్కాజ్గిరి జిల్లా ప్రతినిధి ప్రజాబలం ఫిబ్రవరి 13:మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా మున్సిపల్ ఎన్నికల కౌంటింగ్ ప్రక్రియను జిల్లాలోని మూడు మున్సిపాలిటీలలో కట్టుదిట్టంగా నిర్వహించినట్లు జిల్లా కలెక్టర్ మను చౌదరి తెలిపారు.
మున్సిపాలిటిలు, మున్సిపల్ కార్పొరేషన్ ల సాధారణ ఎన్నికల 2026లో భాగంగా మేడ్చల్ మల్కాజిగిరి జిల్లాలోని మూడుచింతలపల్లి, ఆలియాబాదు, ఎల్లంపేట్ మున్సిపాలిటీ లలో ఓట్ల లెక్కింపు కోసం అలియాబాద్ మున్సిపాలిటీకి సంబంధించిన మజీద్పూర్ లోని శ్రీ టి చైతన్య హై స్కూల్ లో, మూడు చింతలపల్లి మున్సిపాలిటీకి సంబంధించిన జగ్గం గూడాలోని తెలంగాణ మైనారిటీ రెసిడెన్షియల్ స్కూల్ లో, ఎల్లంపేట్ మున్సిపాలిటికి సంబంధించి బైబిల్ కాలేజీ లలో ఓట్ల లెక్కింపు ప్రక్రియను జనరల్ అబ్జర్వర్ నిర్మల కాంతి వెస్లీ తో కలిసి జిల్లా కలెక్టర్ పర్యవేక్షించారు.
రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో స్ట్రాంగ్ రూమును తెరచి బ్యాలెట్ బాక్సను నిర్దేశిత కౌంటింగ్ హాల్స్కు తరలించారు. కౌంటింగ్ సూపర్వైజర్లు, అసిస్టెంట్లు తమకు కేటాయించిన వార్డుల వారీగా ఆయా వార్డులకు పోటీ చేయు అభ్యర్థుల, ఏజెంట్ల సమక్షంలో మొదట పోస్టల్ బ్యాలెట్స్ లెక్కించారు. అనంతరం సాధారణ బ్యాలెట్ పేపర్స్ కౌంటింగ్ ప్రక్రియ ప్రారంభించారు. లెక్కింపు ప్రక్రియ మొత్తం సిసి కెమెరాల పర్యవేక్షణలో గట్టి బందోబస్తు మధ్య ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరుగకుండా బ్యాలెట్ లెక్కింపు నిర్వహించడం జరిగిందన్నారు.
ఆలియాబాదు మున్సిపాలిటిలో కాంగ్రెస్ ( 8), బిఆర్ ఎస్ ( 7 ), బిజెపి (3 ), బిఎస్పి ( 1 ), స్వతంత్ర అభ్యర్థి ఒకరు, మూడుచింతల పల్లి మున్సిపాలిటిలో కాంగ్రెస్ ( 9 ), బిఆర్ ఎస్ ( 14 ), బిజెపి (1 ), ఎల్లంపేట మున్సిపాలిటిలో కాంగ్రెస్ (8 ), బిఆర్ ఎస్ (12 ), బిజెపి ( 4 ), అభ్యర్థులుగా గెలుపొందారు. వారందరికి సంబంధిత రిటర్నింగ్ అధికారులు ఎన్నికైనట్లు ధ్రువీకరణ పత్రాలు అందజేశారు.

## భగవంతుని సేవలో భక్తులు...

## భక్తుల సేవలు రెడ్ క్రాస్ సభ్యులు.

ఆత్మకూరు కొత్తపల్లి మండలం గ్రామీణ వైద్యుల సహకారంతో నంద్యాల రెడ్ క్రాస్ వారి సహకారంతో మహాశివరాత్రి శ్రీశైలం వెళ్లే పాదయాత్రలకు వివిధ రకాల రోగాలకు ఉచితంగా నాలుగు రోజులుగా మందుల పంపిణీ చేయడం జరిగింది ఇలాగే ప్రతి సంవత్సరం మహాశివరాత్రి మరియు ఉగాదికి కూడా మా జిల్లా నుంచి శ్రీశైలం కి వెళ్లే భక్తులకు రెడ్ క్రాస్ నాయకుల సహకారంతో సామాజిక సేవ కార్యక్రమాలు నిర్వహిస్తామని రెడ్ క్రాస్ సభ్యులందరూ మరియు ఆర్ఎంపి పి ఎం పి సభ్యులు అందరూ తెలపడం జరిగింది ఈ కార్యక్రమంలో గ్రామీణ వైద్యుల ప్రసిడెంట్ చింతలయ్య ఆత్మకూర్. ఆత్మకూర్ రెడ్ క్రాస్ సబ్ బ్రాంచ్ చైర్మన్ వెంకటేశ్వర్లు, కొత్తపల్లి రెడ్ క్రాస్ చైర్మన్ రాము, వైస్ చైర్మన్ మగ్బుల్ బాషా,తీఎజూ సెక్రెటరీ హిదియాతుల,సెక్రటరీ గోపాలకృష్ణ.జాయింట్ సెక్రెటరీ శ్రీనివాసులు. ట్రెజరీ నాగేశ్వరరావు. మరియు చిరంజీవి,చిన్న శివయ్య, శ్రీకాంత్, రమణ,,లింగస్వామి, శీను, వెంకటేశ్వర్లు, వెంకటేశ్వర్లు, విక్రమ్, దౌలత్ సింహ, ఒంకర ఆచారి, ఖాయిమ్, శివ శంకర్ రెడ్డి, కిరణ్, మల్లికార్జున,నాగేష్, అలీబాషా, వరప్రసాద్,మూర్తుజవలి,అశోక్, జనార్దన్, ఫరూక్ బాషా,విజయ్, ఉస్మాన్ బాషా, సేవా సంకల్పంతో మెడిసిన్ ఇచ్చిన వారు. ఆత్మకూరు, కొత్తపల్లి, మండలం, తీఎజూ,జూఎజూ, తితీఇబ, ఢ మెడికల్స్ వారికీ ఆత్మకూరు సబ్ బ్రాంచ్ చైర్మన్ నేను. వెంకటేశ్వర్లు ప్రతి ఒక్కరికి పేరు.. పేరునా....నా మనస్ఫూర్తిగా ధన్యవాదాలు తెలియచేయడం జరిగింది.

## ప్రైవేట్ ఆసుపత్రులపై విస్తృత తనిఖీలు

### నిబంధనల ఉల్లంఘనలపై కఠిన చర్యలు

### జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారి డా. ఉమాగౌరి



**మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా ప్రతినిధి ప్రజాబలం ఫిబ్రవరి** ఈ రోజు మేడ్చల్--మల్కాజ్గిరి జిల్లా లో జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారి డా:ఉమాగౌరి ఆధ్వర్యంలో, ఐతీ. పవన్ ప్రోగ్రాం అధికారి, వసంత, ఐఎ. డెమో మరియు సెక్షన్ సిబ్బంది కలిసి ప్రసాద్ హాస్పిటల్, ప్రగతి నగర్ మరియు ఆ యూనిట్ అఫ్ ప్రసాద్ హాస్పిటల్స్, రోడ్ నంబర్ 4 ఆసుపత్రులను తనిఖీ చేయడం జరిగింది.

ఈ పర్యవేక్షణలో భాగంగా ఆసుపత్రిలోని అన్ని విభాగాల్లో అందిస్తున్న సేవలు, సంబంధిత రికార్డులు, లైసెన్సులు మరియు సర్టిఫికేట్లు, పరిశుభ్రత, ప్రసూతి సేవలు, స్కానింగ్ సేవలు, ఆపరేషన్ థియేటర్ సేవలు తదితర అంశాలను విపులంగా పరిశీలించడం జరిగింది.

అదేవిధంగా రోగులకు అందిస్తున్న వైద్య సేవల నాణ్యత, భద్రతా ప్రమాణాలు మరియు ప్రభుత్వ నిబంధనల అమలు స్థితిని కూడా సమీక్షించడం జరిగింది. నిబంధనలకు విరుద్ధంగా ఉన్న అంశాలపై నోటీసులు జారీ చేయబడతాయని, లోపాలను సరిదిద్దని యెడల సంబంధిత చట్టాల ప్రకారం చర్యలు తీసుకోబడతాయని తెలియజేయడం జరిగింది.మరియు మరియొక టీం ఐతీ. గీతా ప్రోగ్రాం అధికారి అధ్వర్యం లో శ్రీకర హాస్పిటల్, విజయ హాస్పిటల్, రామరాజ్ హాస్పిటల్స్ విస్తృతం గా తనిఖీ చేయడం జరిగినది.

## మర్పల్లి కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు తుమ్మల సురేష్ ఆధ్వర్యంలో భారీ ఎత్తున సంబరాలు



**వికారాబాద్ నియోజకవర్గం ప్రతినిధి ఫిబ్రవరి 13(ప్రజాబలం) వికారాబాద్ జిల్లా:**వికారాబాద్ మునిసిపాలిటీలోకాంగ్రెస్,సునామీ

అనన్య విజయం తో ప్రత్యర్థుల గుండెల్లో గుబులుప్రజల ఆశలు నెరవేర్చే దిశగా కొత్త చైర్మన్ అనన్య కృషి చేస్తారు

వికారాబాద్ మునిసిపాలిటీలో కాంగ్రెస్ పార్టీ ఘన విజయంతో జెండా రెపరెపలాడింద నీ చైర్మన్ పదవిని కాంగ్రెస్ అభ్యర్థి అనన్య కైవసం చేసుకోవడంతో ప్రత్యర్థి పార్టీల్లో తీవ్ర నిరాశ నెలకొందనీ పట్టణ రాజకీయాల్లో కాంగ్రెస్ సునామీ స్పష్టంగా కనిపించిందని స్థానిక కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు తుమ్మల సురేష్ యాదవ్, స్పష్టం చేశారు. చైర్మన్ పదవి కాంగ్రెస్ దక్కించుకోవడంతో మర్పల్లి శు క్రవారం మండల కేంద్రంలోని పార్టీ కార్యాలయం వద్ద భారీ సంబరాలు నిర్వహించారు. టపాకాయలు కాల్చి, మిఠాయిలు పంచిపెట్టి, జై కాంగ్రెస్ నినాదాలతో ప్రాంతం మార్మోగిపోయింది. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు తుమ్మల సురేష్ యాదవ్, సర్పంచ్ రామేశ్వర్ లు మాట్లాడుతూ, “ప్రజలు అభివృద్ధికి, నమ్మకానికి ఓటు వేశార నీ ఇది సాధారణ విజయం కాదు ప్రజా తీర్పు అని కాంగ్రెస్ పార్టీపై ప్రజలకు ఉన్న విశ్వాసానికి ఇది ఘన సాక్ష్యంఅని స్పష్టం చేశారు,గడ్డం ప్రసాద్ కుమార్ నాయకత్వంలో రాష్ట్రంలో సాగుతున్న ప్రజా ప్రాధాన్యత పాలనకే ప్రజలు మద్దతు తెలిపారని పేర్కొన్నారు



కార్యకర్తలు ఆనందోత్సాహాలతో నృత్యాలు చేస్తూ విజయాన్ని జరుపుకున్నారు,ప్రమాణ స్వీకారం మాత్రమే మిగిలి ఉండగా, ఇప్పటికే కాంగ్రెస్ శ్రేణుల్లో సంబరాలుఆకాశాన్నంటుతున్నాయి తెలిపారు ప్రజల ఆశలు నెరవేర్చే దిశగా కొత్త చైర్మన్ అనన్య కృషి చేస్తారువికారాబాద్ అభివృద్ధిలో కొత్త అధ్యాయం ప్రారంభమవుతుంది అని ఆయన ధీమా వ్యక్తం చేశారు,వికారాబాద్ మునిసిపాలిటీలో కాంగ్రెస్ పార్టీ సాధించిన ఈ విజయం జిల్లా రాజకీయ సమీకరణాలను పూర్తిగా మార్చేసిందని రాజకీయ వర్గాలు విశ్లేషిస్తున్నాయి. కాంగ్రెస్ శ్రేణుల్లో ఉత్సాహం రెట్టింపై, ప్రత్యర్థి పార్టీల్లో ఆత్మపరిశీలన ప్రారంభమైంద నీ వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పట్లూర్ సర్పంచ్ పరు శురాం, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ సురేష్ యాదవ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు దివాకర్,అబ్రహం, జాఫర్, రాకేష్, నాపరి రాజు, పాండురంగారెడ్డి, అనంత్ రెడ్డి, అనంతయ్య, నందు ప్రకాష్, కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పెద్ద ఎత్తున సంబరాల్లోపాల్గొన్నారు.

## ఆందోల్ -జోగిపేట మున్సిపాలిటీ ఎన్నికల్లో కాంగ్రెస్ ఘన విజయం

### మంత్రి దామోదర్ రాజనర్సింహ నేతృత్వంలో

### 20 వార్డులకు గాను16, వార్డులలో భారీ మెజార్టీ

### కార్యకర్తల సమిష్టి కృషి తో హస్తం అవా కొనసాగింది







**ఆనందోల్ నియోజకవర్గం ప్రతినిధి ఫిబ్రవరి 13 (ప్రజాబలం )సంగారెడ్డి జిల్లా :** ఆందోల్ -జోగిపేట, మునిసిపాలిటీ ఎన్నికల్లో 20,వార్డులకు గాను, 16 వార్డులలో భారీ మెజార్టీ, 3వ,వార్డులో బిఆర్ఎస్ 1వ వార్డులో ఇండిపెండెంట్ అభ్యర్థి( కాంగ్రెస్ రెబల్ ) ఆందోల్ లో, ప్రభావం చూపని బిఆర్ఎస్ ఖాతా తెరవని బిజెపి, మొత్తం 20 వార్డులలో,16 వార్డులు కాంగ్రెస్,3,వార్డులు బిఆర్ఎస్,, 1 వ,వార్డు ఇండిపెండెంట్ అభ్యర్థి (కాంగ్రెస్ రెబల్) అభ్యర్థులు గెలుపొందారు, మంత్రి దామోదర్ రాజనర్సింహ, సమర్థ నాయకత్వంలో, కార్యకర్తల సమిష్టి కృషితో, మున్సిపాలిటీ హస్తగతం చేసుకున్న కాంగ్రెస్ పార్టీ, మంత్రి దామోదర్ రాజనర్సింహ నేతృత్వంలో, ఆందోల్- జోగిపేటలో, చేసిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలే, గెలుపునకు నాంది పలికాయి, మున్సిపాలిటీ ఎన్నికల్లో, విజయం సాధించిన కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్ అభ్యర్థులకు, మంత్రి దామోదర్ రాజనర్సింహ, అభినందన తెలిపారు, ఎన్నికలు ఏవైనా కాంగ్రెస్ పార్టీ దే గెలుపని, చాటిన ఆందోల్- జోగిపేట ప్రజలు....

## వేములవాడ మహాశివరాత్రి జాతరకు 1200 మంది పోలీసులతో భారీ బందోబస్తు.

### ఆధ్యాత్మిక వాతావరణంలో భక్తులు స్వామివారిని దర్శించుకునేలా చర్యలు.

### పార్కింగ్, ట్రాఫిక్ నియంత్రణకు ప్రత్యేక చర్యలు.

### జాతరలో మహిళ రక్షణార్థం షీ టీం బృందలతో పహారా.



**వేములవాడ టౌన్, (ప్రజాబలం),** వేములవాడ శ్రీ భీమేశ్వరాలయంలో ఈనెల 14,15,16 తేదీలలో జరుగు మహాశివరాత్రి జాతర సందర్భంగా జాతరకు వివిధ జిల్లాల నుంచి బందోబస్తుకు వచ్చిన పోలీస్ అధికారులకు, సిబ్బందికి వేములవాడ పట్టణ పరిధిలోని మహారాజా ఫంక్షన్ హాలులో విధుల నిర్వహణపై దిశ నిర్దేశం చేసిన రాజన్న సిరిసిల్ల జిల్లా ఎస్పీ మహేష్ బి గీతే.

ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ ఎన్నో ప్రయాసలకు ఓర్చి సుదూర ప్రాంతాల నుంచి స్వామి వారి దర్శనానికి వచ్చే భక్తులకు ఆధ్యాత్మిక వాతావరణంలో స్వామి వారిని దర్శించుకునేలా, ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా 1200 మంది పోలీస్ సిబ్బందితో పటిష్టమైన భద్రత ఏర్పాట్లు చేయడం జరిగిందని ఆయన పేర్కొన్నారు.

దేవస్థానం వద్ద విధులలో ఉన్న సిబ్బంది అప్రమత్తంగా ఉండి భక్తులు క్యూ లైన్ పాటించేలా చూడాలని, భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా నిరంతరం నిఘ పోలీస్ నిఘ ఉంచాలని, ఏదైనా ఇబ్బందులు తలెత్తితే కంట్రోల్ రూమ్ కు తెలియజేయాలి అన్నారు.



పోలీస్ అధికారులు, సిబ్బంది ఓపికతో సలహాలు, సూచనలు ఇస్తూ జాతరకు వచ్చే భక్తుల మన్నలు పొందేలా విధులు నిర్వర్తించాలని, ఎక్కడ కూడా భక్తులకు అసౌకర్యం కలగకుండా అందరూ సమన్వయంతో విధులు నిర్వహిస్తూ జాతరను విజయవంతం చేయాలని అన్నారు.

భక్తజన సందోహం ఉన్నచోట దొంగతనాలు, చైన్ స్నాచింగ్ ఇతర నేరాలు జరగకుండా అరికట్టేందుకు క్రైమ్ పార్టీలు నిరంతరం నిఘా ఉంచాలన్నారు. జాతరలో మహిళా రక్షణార్థం షీ టీం బృందాలు కూడా సివిల్ డ్రెస్ లలో విధుల్లో ఉంటారని పేర్కొన్నారు. ఎవరైనా అనుమానిత వ్యక్తులు కనబడితే అధికారులకు తెలియజేయాలి అన్నారు.

పార్కింగ్ ట్రాఫిక్ నియంత్రణకు ప్రత్యేక చర్యలు. భక్తుల సంఖ్య పెరిగే అవకాశం ఉన్నందున జాతరకు భారీ సంఖ్యలు వచ్చే వాహనాలను క్రమ పద్ధతిలో పార్కింగ్ చేసేలా చూడాలని, ట్రాఫిక్, పార్కింగ్ ప్రదేశాలలో విధులలో ఉన్న సిబ్బంది ట్రాఫిక్ జాం అవ్వకుండా నియంత్రణ చేయాలన్నారు. జాతరకు వచ్చే వాహనాల ద్వారా ట్రాఫిక్ సమస్య తలెత్తకుండా పట్టణంలో రూట్ మ్యాప్ లు అన్నీ చోట్ల ఏర్పాటు చేయడం జరిగిందని, రాత్రి వేళలో ప్రమాదాలు జరగకుండా స్టాపర్స్, కోన్స్, స్టిక్కర్లు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఎస్పీ రిత్విక్ సాయి, అదనపు ఎస్పీ చంద్రయ్య, డీఎస్పీ నాగేంద్ర చారి, సర్కిల్ ఇన్స్పెక్టర్లు, ఎస్సైలు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## వేములవాడలో శరవేగంగా మారుతున్న రాజకీయ సమీకరణలు.







**వేములవాడ టౌన్, (ప్రజాబలం),** వేములవాడ మున్సిపల్ ఎన్నికలలో ఏ పార్టీకి సంపూర్ణ మెజార్టీ రానందున, అధికార పార్టీ అయినా కాంగ్రెస్ పార్టీ త్వరత్వరగా పావులు కదుపుతూ చైర్మన్ పీఠాన్ని దక్కించుకోవడానికి విశ్వ ప్రయత్నం చేస్తుంది. అందులో భాగంగానే ఇండిపెండెంట్ అభ్యర్థులుగా గెలిచిన 19 వ వార్డు అభ్యర్థి కుమ్మరి శిరీష బిశ్రీనివాస్ దంపతులను,21 వ వార్డు నుండి బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థిగా గెలిచిన నరాల శేఖర్ , ఏడవ వార్డు ఇండిపెండెంట్ అభ్యర్థిగా గెలిచిన ఏలే (టైలర్) శ్రీనివాస్, వేములవాడ ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ సమక్షంలో కాంగ్రెస్ పార్టీ కండువా కప్పుకున్నారు. ఈ ముగ్గురు కాంగ్రెస్ పార్టీలో చేరడంతో ప్రస్తుతం కాంగ్రెస్ పార్టీ బలం 16కు చేరింది. దీనితో ఈనెల 16వ తేదీన జరిగే మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్ ఎన్నిక లాంఛనం కానుంది.

## నిఘా నీడలో మహాశివరాత్రి జాతర.



**వేములవాడ టౌన్, (ప్రజాబలం),** శుక్రవారం రోజున వేములవాడలోని భీమేశ్వర ఆలయం లోని భీమేశ్వర సదన్ లో ఏర్పాటు చేసిన కమాండ్ కంట్రోల్ సెంటర్ ను రాజన్న సిరిసిల్ల జిల్లా ఎస్పీ మహేష్ బి గీతే పరిశీలించారు. భక్తుల భద్రత, ట్రాఫిక్ నియంత్రణ, సీసీ కెమెరాల పర్యవేక్షణ పై అధికారులకు దిశా నిర్దేశం చేశారు.

# వేములవాడ మున్సిపల్ చైర్మన్ పీఠం పుల్కం రాజుకు దక్కే అవకాశం.



**వేములవాడ టౌన్, (ప్రజాబలం),** వేములవాడ మున్సిపల్ ఎన్నికలలో 28 స్థానాలకు గాను 13 స్థానాలు గెలుచుకున్న కాంగ్రెస్ మున్సిపల్ చైర్మన్ పీఠాన్ని దక్కించుకోవడానికి ఇండిపెండెంట్ అభ్యర్థులుగా గెలిచిన ఇద్దరు అభ్యర్థులను కాంగ్రెస్ వైపు మరల్చుకున్నట్లు విశ్వాసనీయ సమాచారం మేరకు తెలుస్తుంది. చైర్మన్ పీఠానికి కావలసిన మ్యాజిక్ ఫిగర్ ను కాంగ్రెస్ పార్టీ సొంతం చేసుకున్న నేపథ్యంలో ఆ పార్టీ సీనియర్ నాయకుడు మున్నూరు కాపు సామాజిక వర్గానికి చెందిన అభ్యర్థి పుల్కం రాజు పేరు ప్రముఖంగా వినిపిస్తున్నది. ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ కు అత్యంత సన్నిహితునిగా పేరు గాంచిన పుల్కం రాజుకి చైర్మన్ పీఠం అప్పగించే అవకాశం ఉన్నట్లు కాంగ్రెస్ పార్టీ వర్గాలలో ప్రముఖంగా వినిపిస్తున్నది. ఇద్దరు ఇండిపెండెంట్ అభ్యర్థులతో పాటు, మరో ప్రముఖ పార్టీకి చెందిన కౌన్సిలర్ కూడా కాంగ్రెస్ పార్టీ లో చేర్చుకొని వైస్ చైర్మన్ గా పదవి ఇవ్వనున్నట్లు వేములవాడలో విస్తృతంగా ప్రచారం జరుగుతున్నది. వేములవాడ మున్సిపల్ ఎన్నికలలో సామాజిక సమీకరణాలు కూడా పుల్కం రాజుకు అనుకూలంగా ఉన్నట్లు తెలుస్తున్నది. వేములవాడ పట్టణంలో మున్నూరు కాపు సామాజిక వర్గానికి చెందిన వారు అధికంగా ఉండడంతో పుల్కం రాజుకు అవకాశం ఉన్నట్లు వినికిడి.

వేములవాడ ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ కూడా అదే సామాజిక వర్గానికి చెందిన వ్యక్తి కావడం పుల్కం రాజుకు కలిసి వచ్చే అంశం.

పుల్కం రాజు గత బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో వేములవాడ పట్టణ అధ్యక్షుడిగా, అతని సతీమణి ఒక మారు వేములవాడ మున్సిపల్ కౌన్సిలర్ గా, ఆయన కో ఆప్షన్ సభ్యుడిగా పనిచేసిన అనుభవం ఉంది. శాసనసభ ఎన్నికలకు ముందే పుల్కం రాజు బిఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేసి కాంగ్రెస్ పార్టీలో ఆది శ్రీనివాస్ సమక్షంలో చేరడం జరిగింది. శాసనసభ ఎన్నికలలో ఆది శ్రీనివాస్ గెలుపు కోసం ఆయన తీవ్రంగా కృషి చేశారు. స్థానిక శాసనసభ్యునికి అత్యంత సన్నిహితునిగా వేములవాడ మున్సిపల్ పీఠం అప్పగిస్తే పరిపాలన సులభం అవుతుందని కాంగ్రెస్ పార్టీ భావిస్తున్నట్లు, కాంగ్రెస్ పార్టీ క్యాడర్ మద్దతు కూడా ఆయనకే ఎక్కువగా ఉన్నట్టు పార్టీ వర్గాలలో విస్తృతంగా చర్చ జరుగుతుంది. వేములవాడ మున్సిపల్ పై ఎవరు చైర్మన్ అవుతారని 16వ తేదీ వరకు నిరీక్షించవలసిన పరిస్థితి ఏర్పడింది.

## వేములవాడ మున్సిపల్ 11వ వార్డులో దుమ్మురేపిన కారు.

## తెలంగాణ ఉద్యమ నాయకునికి పట్టం కట్టిన వార్డు ప్రజలు.



**వేములవాడ టౌన్, (ప్రజాబలం),** ఫిబ్రవరి 11వ తేదీన జరిగిన వేములవాడ మున్సిపల్ ఎన్నికల ఫలితాలు ఎగ్జిట్ పోల్ అంచనాలను తారుమారు చేస్తూ ఫలితాలు రావడం జరిగింది. ఎగ్జిట్ పోల్స్ అంచనాల ప్రకారం మూడవ స్థానంలో ఉంటుంది అనుకున్న అధికార కాంగ్రెస్ పార్టీ ఊహించని విధంగా 28 మున్సిపల్ స్థానాలలో 13 స్థానాలను కైవసం చేసుకుని మొదటి స్థానంలో నిలిచింది. వేములవాడ మున్సిపల్ పీఠంపై కాంగ్రెస్ జెండా ఎగురవేసే అవకాశం చేజిక్కించుకుంది. అలాగే వేములవాడ పట్టణంలో మున్సిపల్ ఎన్నికలలో బిజెపి పార్టీ బాగా పుంజుకొని ఏకంగా ఎనిమిది స్థానాలను కైవసం చేసుకుని అతిపెద్ద ప్రతిపక్ష పార్టీగా అవతరించింది. గతంలో అధికారంలో ఉన్న బిఆర్ఎస్ పార్టీ కేవలం ఐదు స్థానాలు దక్కించుకొని మూడవ స్థానానికి పరిమితమైంది. వేములవాడ మున్సిపల్ పరిధిలో 11వ వార్డులో జరిగిన ఎన్నికలకు ఒక ప్రత్యేక స్థానం ఉంది. వేములవాడ స్థానిక శాసనసభ్యుడు ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ సొంత వార్డులో బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి 121 ఓట్ల భారీ మెజార్టీతో వెంగళ అనితబిశ్రీకాంత్ గౌడ్ గెలుపొందడం జరిగింది. కారు జోరుకు కమలం పార్టీ, కాంగ్రెస్ పార్టీ వెనుకబడిపోయినాయి.

వెంగళ శ్రీకాంత్ గౌడ్ తెలంగాణ ఉద్యమంలో ఉస్మానియా యూనివర్సిటీ విశ్వవిద్యాలయంలో చదువుకుంటూ తెలంగాణ ఉద్యమంలో చురుగ్గా పాల్గొని వేములవాడలో అతనిపై అనేక పోలీస్ కేసులు నమోదు కావడం జరిగింది. 14 రోజులు తెలంగాణ ఉద్యమంలో జైలు జీవితం గడపడం కూడా జరిగింది. అయినా ఏ రోజు కూడా బి.ఆర్ఎస్ పార్టీని విడవక ఒకే పార్టీలో పదవులు ఉన్న, లేకున్నా క్రమశిక్షణ కలిగిన కార్యకర్తగా పార్టీ ఇచ్చిన పిలుపుమేరకు అన్ని కార్యక్రమాలలో చురుగ్గా పాల్గొనేవాడు. అతనికి స్వంత గృహం లేకున్నా, ఆర్థికంగా బలహీనంగా ఉన్న 11వ వార్డు ఓటర్లు అతని పట్టుదలను, క్రమశిక్షణను గుర్తించి గెలిపించడం జరిగింది. 11వ వార్డు బీసీ మహిళకు కేటాయించడంతో వెంగళ శ్రీకాంత్ గౌడ్ తన సతీమణి వెంగళ అనితను బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థిగా పోటీలో నిలపగా అతని ఉద్యమ స్ఫూర్తిని గుర్తించి 11వ వార్డు ప్రజలు భారీ మెజార్టీతో గెలిపించడం జరిగింది. ఫిబ్రవరి 13వ తేదీ మున్సిపల్ ఎన్నికల ఫలితాలు వెలువడిన వెంటనే 11వ వార్డు నుండి గెలిచిన వెంగళ శ్రీకాంత్ గౌడ్ తన అనుచరులతో వార్డు ప్రజలను కలుసుకొని ఓట్లు వేసి గెలిపించినందుకు ఓటరు మహాశయులకు ధన్యవాదాలు తెలియజేశారు.

# బాల్య వివాహాలు జరిపితే చట్ట పరమైన చర్యలు తప్పవు

శ్రీకాళహస్తి మునిసిపల్ మీటింగ్ నందు మహిళాభి వృద్ధి మరియు శిశు సంక్షేమ శాఖ మహాశివ రాత్రి ఉత్సవాలలో భాగం గా బాల్యవివాహాల నిర్మూలనపై అవగాహన సదస్సు నిర్వహించడమైనది. ఈ సందర్భంగా శ్రీకాళహస్తి సిడిపిఓ బి.శాంతిదుర్గ మాట్లాడుతూ బాల్యవివాహాలను ప్రోత్సహించే వారిపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని, బాల్య వివాహాలు అరికట్టడంలో ప్రతి ఒక్కరు భాగస్వామ్యం కావాలని తెలియజేశారు. బాల్య వివాహాల వల్ల కలిగే అనర్థాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. డిస్ట్రిక్ట్ మిషన్ కోఆర్డినేటర్ కృష్ణ మంజరి మాట్లాడుతూ బాల్య వివాహాల నిర్మూలనకు టోల్ ఫ్రీ నెంబర్ 1098 కు ఫోన్ చేసి బాల్య వివాహాలు నిర్మూలించాలని తెలిపారు. మన దేశానికి స్వాతంత్రం వచ్చి 75 ఏళ్లు పూర్తయినప్పటికీ ఇంకా బాలవివాహాలు జరగడం చాలా బాధాకరమని బాల్యవివాహాల వల్ల అమ్మాయి, అబ్బాయి జీవితాలు నాశనం అవుతున్నాయని, సచివాలయాల పరిధిలోని మహిళా పోలీసులు, పంచాయతీ సెక్రటరీలు, ఏఎన్ఎంలు, ఐసిడిఎస్ సిబ్బంది బాల్య వివాహాల వల్ల జరిగే అనర్థాల గురించి తల్లిదండ్రులకు పూర్తి అవగాహన కల్పించాలని తెలిపారు. మెడికల్ ఆఫీసర్స్ మాట్లాడుతూ 18 సంవత్సరాల లోపు బాలికలకు, 21 సంవత్సరాల లోపు అబ్బాయిలకి వివాహం చేస్తే పెళ్లి కుమారునికి వారి తల్లిదండ్రులకు పెళ్లిలో పాల్గొన్న వారిపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలియజేసింది.

మైనర్ బాలికను వివాహం చేసుకొని తనతో సంసారం చేసిన భర్తకు ఫోక్స్ చట్టం కింద పది సంవత్సరాలు జైలు శిక్ష కూడా విధించడం జరుగుతుందని తెలిపారు. సాఎ గారు మాట్లాడుతూ చాలామంది తల్లిదండ్రులు తమ పిల్లలు చదువుకునే వయసులోనే వివాహం చేసి చిన్నారుల జీవితాలతో ఆడుకుంటున్నారన్నారు. రాష్ట్ర ప్రభుత్వం బాల్యవివాహాలను అడ్డుకట్ట వేసేందుకు అనేక కార్యక్రమాలను చేపడుతుందని ఎక్కడైనా బాల్యవివాహాలు జరుగుతున్నట్లు ఎవరి దృష్టికి వచ్చిన హెల్ప్ లైన్ నెంబర్ 1098 ల ద్వారా వెంటనే సమాచారాన్ని సంబంధిత అధికారులకు తెలియజేయాలని తెలిపారు. బాల్య వివాహం నేరం ? చట్టం ప్రకారం శిక్షార్హులు, బాల్య వివాహం చేసిన.. చేసుకున్న.. ప్రోత్సహించిన రెండేళ్ల జైలు లక్ష రూపాయల జరిమానా అనే నినాదాలతో తల్లిదండ్రుల్లో విద్యార్థుల్లో అవగాహన కల్పించాలని తెలియజేశారు. ఐసిడిఎస్ విభాగం. తమ తమ అంగన్వాడి కార్యకర్తలతో కలిసి ఇప్పటికే పలు గ్రామాలు పర్యటించి గ్రామస్తులకు బాల్య వివాహాలనిర్మూలనపై అవగాహన కార్యక్రమాలు చేపట్టామని తెలియజేశారు.రానున్న మహాశివరాత్రి స్వామిఅమ్మవారి కళ్యాణోత్సవం నాడు ఎక్కడ బాలివివాహాలు జరగకుండా కార్యాచరణ చేపట్టనున్నామన్నారు, పట్టణంలో పలు ప్రాంతాల్లో తమ అంగన్వాడీ సిబ్బందితో ప్రత్యేక కేంద్రాలను ఏర్పాటు చేసి బాల్య వివాహాలు జరగకుండా నిఘా దృష్టి ఏర్పాటు చేశామని, ఈ మహాశివరాత్రి కళ్యాణోత్సవం సందర్భంగా వివాహాలు చేసుకోదల్చిన నూతన వధూవరులు వారికి సంబంధించిన ధ్రువీకరణ పత్రాలను తమ వద్దకు తీసుకునివచ్చి నమోదు చేసుకుని అనుమతి పొందవలసిందిగా ఈ సందర్భంగా వారు నూతన వధూవరులను కోరారు.. ఈ అవగాహన సదస్సు నందు ఓఖీా అనిల్, ఎంపీడీఓ పెంచల శ్యాం, డిస్ట్రిక్ట్ మిషన్ కోఆర్డినేటర్ కృష్ణ మంజరి,శ్రీకాళహస్తి 2 టౌన్ సాఎ గౌతమీ, సిఐ , మెడికల్ ఆఫీసర్లు శివారెడ్డి, రూపేష్, మెప్మా కోఆర్డినేటర్, ప్రగతి సంస్థ కోటయ్య తదితరులు పాల్గొన్నారు


## ప్రజల కనీస అవసరాలు తీర్చడంలో హోటళ్ల దే ప్రధాన పాత్ర

## నూతన దాబా హోటల్ ప్రారంభోత్సవంలో మల్లి బాబు యాదవ్



**ఇల్లందు ప్రతినిధి ఫిబ్రవరి13 (ప్రజాబలం)** సమాజం లో యాంత్రిక జీవనమైన ఈ రోజుల్లో, ప్రజల జీవనశైలి మారడం వలన వారి కనీస అవసరాలు తీర్చడంలో హోటళ్లు ప్రధాన పాత్ర పోషిస్తున్నాయని మాజీ జెడ్పిటిసి డిసిసిబి డైరెక్టర్ మేకల మల్లిబాబు యాదవ్ అన్నారు కామేపల్లి మండలం పండితాపురం గ్రామంలో పశువుల సంత ఎదురుగా గ్రామ ఉపసర్పంచ్ మేకల మల్లికార్జునరావు ఆధ్వర్యంలో శు క్రవారం నాడు నూతనంగా డాబా హోటల్ ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న మల్లి బాబు యాదవ్, మరియు జిల్లా కాంగ్రెస్ నాయకులు షేక్ ఫతే మహమ్మద్, పిఎసిఎస్ చైర్మన్ ధనియాకుల హనుమంతరావు, గ్రామ సర్పంచ్ ధరావత్ అనురాధ లు పాల్గొని ప్రారంభోత్సవం చేశారు. ఈ సందర్భంగా మల్లిబాబు యాదవ్ మాట్లాడుతూ మానవ జీవనం నానాటికి రకరకాలుగా దశలుగా మారిపోతుందని, గతంలో ట్రాక్టర్లు యంత్రాలు లేనప్పుడు గ్రామాలలో పాడి అభివృద్ధి చెందిందని, దీనివల్ల స్వచ్ఛమైన పాలు దొరికేవని, ఉదయం ఇంటిదగ్గర టీ తాగి వెళితే మళ్లీ టీ ధ్యాస లేకుండా ఉండేది. కానీ నేడు మానవులు రకరకాల ఆలోచనలతో, వ్యాపార అభివృద్ధి లో మునిగిపోవడం వలన జీవితంలో అనేకమార్లు టీ త్రాగటం అని అలవాటయింది. అంతేకాక ఆహార పదార్థాలు చేయడానికి తినడానికి ఇంటి వద్ద సరిగా సమయం లేకపోవడం వలన, వెళ్ళినప్పుడు బయట తినాల్సిన పరిస్థితి ఏర్పడింది. ఇలాంటి అవసరాలు తీర్చడానికి హోటల్ అవసరం ఏర్పడిందని, నాణ్యమైన పదార్థాలు అందిస్తే హోటల్ త్వరగా అభివృద్ధి చెందుతుందని, హోటల్ ప్రొప్రైటర్ మేకల లక్ష్మీనారాయణ కు సూచించి, అభివృద్ధి చెందాలని ఆశిస్తున్నట్లు మల్లి బాబు యాదవ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో తోటకూరి శివయ్య, షేక్ రబ్బానీ పాషా ధరావతులాలు భూక్య నాగేంద్రబాబు, నల్లమోతు లక్ష్మయ్య జన్నారపు లింగయ్య జక్కంపూడి వెంకటేశ్వర్లు బండి ఉపేందర్, తోటకూరి భద్రయ్య చాకలి రాములు, దేరంగుల తిరపయ్య రాయల నాగ శంకర్, పాటిబండ్ల ప్రసాదు బాదావత్ నాగరాజు బండి ఎల్లయ్య, బత్తుల సంగయ్య మేకల మహేష్ బాబు, గుగులోతు రవి, అంబడిపూడి వెంకటయ్య, ఉన్నం ప్రభాకర్, చింతల వెంకయ్య పల్లె వెంకట రాములు మరియు తదితరులు పాల్గొన్నారు






Edited ,Printed Published & Owned by A.SRAVANTHI ,Printed at: SRAVANTHI ENTER PRISES 1-9-18/A,Ramnagar,Hyderabad - 500020, T.S
and Published at 5-2-518,Osmangunj ,Risala Abdulla,Hyderabad -95 Editor; A.SRAVANTHI, RNI NO ; TELTEL/2005/16755 Cell ; 92921 04449
Email;prajaabalamnews@gmail.com